Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక : 354 పేజీలు 8 వెల : 5 శుక్రవారం 06 జూన్ 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక




వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజి |
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

# వచ్చే నాలుగేళ్లలో ఐదు కోట్ల మొక్కలు నాటడం లక్ష్యం

పర్యావరణ పరిరక్షణలో ఏపిని అగ్రగామిగా నిలబెడతాం

వచ్చే ఏడాదికల్లా ప్లాస్టిక్ వినియోగం లేకుండా చేస్తాం

వృక్షాలతో విద్యుత్ ఉత్పత్తికి ప్రాధాన్యం ఇస్తాం

రాఖీ రోజున అన్నల నక్షాత్రానికి అనుగుణంగా విత్తనాల పంపిణీ

వనజీవి రామయ్య స్ఫూర్తిని మువలేము

పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో చంద్రబాబు

పవన్ కళ్యాణ్‌తో కలసి మొక్కలు నాటిని బాబు





అమరావతి: వచ్చే నాలుగేళ్లలో ఐదు కోట్ల మొక్కలు నాటడం లక్ష్యంగా పెట్టుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. రాజధాని అమరావతి పరిధిలో అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అనంతవరం గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. మొన్నటి వరకు వనజీవి రామయ్యను చూశామని.. ఆయన లేకపోయినా ఇప్పుడు నల్లమల పరిరక్షణ కోసం అంకారావు కృషి చేస్తున్నారని అన్నారు. ఈరోజు ఒక్కరోజే రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటుతున్నామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలవాలన్నారు. రాయలసీమ ప్రాంతంలో హార్టికల్చర్ బాగా అభివృద్ధి చెందుతోందని.. దీని పర్యావసానంగా ఇతర ప్రాంతాల్లో కూడా గ్రీన్ కవర్ పెరుగుతోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వానికి చెట్ల వల్ల ఉపయోగం తెలియదని.. వారికి చెట్లు నరకడం తప్ప చెట్లు పెట్టడం తెలియదని విమర్శించారు. ముఖ్యమంత్రి హెలికాప్టర్‌లో వెళితే కింద రోడ్డుపై చెట్లు నరికేవారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి వస్తుంటే ఎక్కడైనా ఒక్క చెట్టు తాము నరుకుతున్నామా అని ప్రశ్నించారు. కొన్ని దేశాల్లో చెట్లు నరికితే శాశ్వతంగా జైల్లో పెడతారన్నారు. చెట్లు నరికితే మనిషిని చంపినట్టే అని కొన్ని దేశాల్లో చట్టాలు కూడా ఉన్నాయన్నారు. నాలుగు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 37 శాతం గ్రీన్ కవర్ రావాల్సి ఉందన్నారు. జీవితంలో 10 చెట్లు కంటే ఎక్కువ పెట్టి పెంచుతున్నవారు ఉన్నారని.. అసలు చెట్లు పెంచని వారికి గాలి పీల్చే హక్కు ఎక్కడిది అని సీఎం చంద్రబాబు నిలదీశారు.

# ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీయడమే లక్ష్యం

పెట్టుడులు రాకూడదన్నది జగన్ ఆలోచన

పనిలేకనే వెన్నుపోటు దినమంటూ ఆందోళనలు

ఇలాగే చేస్తే 11లో 10 పోతాయని రామ్మోహన్ ఎద్దేవా




# వైకాపా నేత అంబటి రాంబాబుపై కేసు



గుంటూరు: పోలీసులను బెదిరించిన ఘటనలో వైకాపా నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుపై కేసు నమోదైంది. బుధవారం గుంటూరులో ఆ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'వెన్నుపోటు దినం' కార్యక్రమంలో పోలీసులను రాంబాబు బెదిరించారు. ఈక్రమంలో విధులకు ఆటంకం కలిగించారని పేర్కొంటూ పట్టాభిపురం పోలీసు స్టేషన్‌లో అంబటి రాంబాబు సహా మరికొందరు వైకాపా నేతలపై సెక్షన్ 353 కింద కేసు నమోదు చేశారు. బుధవారం గుంటూరులోని సిద్ధార్థనగర్‌లోని నివాసం నుంచి అంబటి అనుచరులతో ద్విచక్ర వాహనాలపై ర్యాలీగా కలెక్టరేట్‌కు బయలుదేరారు. అక్కడ పోలీసులు అడ్డుచెప్పడంతో.. కుందులు రోడ్డు జంక్షన్‌లోని వివేకానంద విగ్రహం నుంచి మళ్లీ ప్రదర్శనగా కంకరగుంట ఓవర్ బ్రిడ్జి వద్దకు చేరుకున్నారు. అక్కడా పోలీసులు అడ్డుకున్నారు. పట్టాభిపురం సీఐ గంగా వెంకటేశ్వర్లు ర్యాలీకి అనుమతి లేదని, ఓవర్ బ్రిడ్జి మీదకు ఒకేసారి ఇంతమందిని వెళ్లనిచ్చేది లేదని స్పష్టం చేశారు. దీంతో రెచ్చిపోయిన అంబటి రాంబాబు.. ఎలా పోనివ్వరో చూస్తానని వాగ్వాదానికి దిగారు. ర్యాలీకి అనుమతించేది లేదని సీఐ తేల్చిచెప్పారు.

# తొక్కిసలాట ఘటనపై ఆర్సీబి విచారం

బెంగళూరు: బెంగళూరు తొక్కిసలాట ఘటనలో మృతుల కుటుంబాలకు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు పరిహారం ప్రకటించింది. ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన ఆర్సీబి.. రూ.10 లక్షల చొప్పున పరిహారం అందజేయనున్నట్లు వెల్లడించింది. కాగా, 18ఏళ్ల తర్వాత తొలిసారి ఆర్సీబి జట్టు- కప్ గెలిచిన సందర్భంగా బెంగళూరులో నిన్న విక్టరీ పరేడ్ నిర్వహించారు. అయితే, అభిమానులు భారీగా తరలిరావడంతో చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోగా.. మరో 50 మందికి పైగా గాయపడ్డారు. మరణించినవారిలో ఓ పాపతోపాటు మహిళ కూడా ఉంది. దీంతో ఆర్సీబి విజయోత్సవం తీవ్ర విషాదాన్ని నింపింది.




# మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ

ఎన్‌కౌంటర్‌లో మరో అగ్రనేత సింహాచలం మృతి

నెలలోపే నంబాల తరవాత మరో అగ్రనేత హతం

సింఆచలంపై కోటి రివార్డు ఉన్నట్లు పోలీసుల ప్రకటన







## మంత్రి కొండా సురేఖకు స్వల్ప అస్వస్థత

కేబినేట్ భేటీకి వెళుతుండగా ఘటన

# ప్రకృతిని కాపాడుకుంటేనే మనుగడ


అదే మనలను కాపాడుతుంది

పర్యావరణ పరిరక్షణకు ప్రజలంతా ముందుకు రావాలి

సిఎం రేవంత్ రెడ్డి పిలుపు

హైదరాబాద్: ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకురావాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన సీఎం కార్యాలయం తరఫున ఒక ప్రత్యేక సందేశాన్ని విడుదల చేశారు. ప్రకృతిని మనం కాపాడితే, అదే మనల్ని కాపాడుతుందని సీఎం స్పష్టంగా తెలిపారు. ఈ ఏడాది ప్రపంచ పర్యావరణ దినోత్సవం థీమ్ ప్లాస్టిక్ కాలుష్య నియంత్రణగా ఉన్న నేపథ్యంలో, ప్రజలందరూ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించే దిశగా కృషి చేయాలని, దానికి సంబంధించి ప్రతిజ్ఞ చేయాలని సీఎం కోరారు. సహజ వనరుల సంరక్షణకు ప్రతిసారీ ప్రభుత్వం కట్టు-బడి ఉంటుందని, రాబోయే తరాల కోసం ఈ వనరులను నిలుపుదల చేయాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు.

ఈ సందర్భంగా అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కూడా ఓ ప్రకటనను విడుదల చేశారు. చెట్లను పెంచాలి, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి. మన ఆరోగ్యం కోసం కాదు, మన భవిష్యత్ తరాల భద్రత కోసమూ పర్యావరణాన్ని కాపాడాలని అంటూ ఆమె పిలుపునిచ్చారు. వర్షాకాలం ప్రారంభమవుతున్న వేళ, రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా వన మహోత్సవం నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. గత ఏడాది అనుభవాల నేపథ్యంలో, ఈసారి మరింత విస్తృతంగా చెట్ల నాటే కార్యక్రమాలను చేపట్టేందుకు మంత్రి సురేఖ అధికారులకు స్పష్టమైన మార్గనిర్దేశం



# 25 కోట్లమందిని పేదరికం నుంచి బయటపడేశాం



న్యూఢిల్లీ: పేద ప్రజల సంక్షేమానికి ఎన్‌డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని నరేంద్ర మోదీ గురువారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో వెల్లడించారు. ప్రజలను పేదరికం నుంచి బయట పడేయటానికి, వారు స్వయంసమృద్ధి సాధించేందుకు ఎన్‌డీఏ దశాబ్ద కాలంగా సాగిన పాలనలో పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకొన్నట్లు తెలియచేశారు. 25 కోట్ల మందికి పైగా పేదరికం నుంచి బయట పడ్డారని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ గౌరవంగా జీవించడానికి వీలుగా.. సమ్మిళిత, స్వయంసమృద్ధి భారత్‌ను తయారుచేసేందుకు ఎన్‌డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తాము ప్రవేశపెట్టిన అన్ని పథకాలు పేదల జీవితాలను మార్చాయన్నారు. పీఎం ఆవాస్ యోజన, పీఎం ఉజ్వల యోజన, జన్‌ధన్, ఆయుష్మాన్ భారత్ వంటివి ప్రజలకు ఇళ్లు, స్వచ్ఛమైన ఇంధనం, బ్యాంకింగ్, హెల్త్‌కేర్, గ్రామాల్లో మౌలిక వసతులను కల్పించాయి. మోదీ సర్కార్ 3.0 ఏర్పడి జూన్ 9 నాటికి ఏడాది పూర్తి కానుంది. దీంతో ఆయన 11 ఏళ్లపాటు నిరంతరాయంగా ప్రధాని పదవిలో కొనసాగినట్లవుతుంది. ఈసందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన మంత్రివర్గ సమావేశంలో మోదీ మాట్లాడుతూ.. ఉన్నతమైన లక్ష్యాలు నిర్దేశిరచుకొని.. వాటిని సాధించేందుకు ఉత్సాహంగా పనిచేయాలని సహచరులకు సూచించారు. ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.

## చెత్త, ముళ్ల పొదల్లో పసికందులను పడేయడం దారుణం




వారికోసం అక్కడక్కడా ఊయలలుఏర్పాటు చేసే యోచన

మహిళా స్వచ్ఛంద సంస్థలతో త్వరలో సమావేశం

మేధోమధన సదస్సులో మంత్రి సీతక్క వెల్లడి

## చెత్త, ముళ్ల పొదల్లో పసికందులను పడేయడం దారుణం

హైదరాబాద్: త్వరలో మహిళల హక్కుల మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలతో సమావేశం నిర్వహించి మహిళ భద్రత కోసం పటిష్ట విధానాలను రూపొందిస్తామని మంత్రి సీతక్క తెలిపారు. చాలా చోట్ల ముళ్ళ పొదల్లో, చెత్తకుప్పల్లో అప్పుడే పుట్టిన బిడ్డలను వదిలేసి వెళుతున్నారని.. చీమలు, కుక్కలు, చెత్త, ముండ్ల మధ్య శిశువుల ప్రాణాలు పోతున్నాయన్నారు. దీన్ని నివారించేందుకు వీలున్న చోట ఊయలలను ఏర్పాటు చేస్తామన్నారు. బిడ్డలను పారేయకుండా.. ఆ ఊయలలో వదిలేస్తే వారి బాధ్యతను తామే స్వీకరిస్తామని అన్నారు. మహిళా శిశు సంక్షేమం కోసం ఎన్నో కొత్త ఆలోచనలకు మేథో మథన సదస్సు ప్రాణం పోసిందని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. రెండు రోజుల పాటు- జరిగిన మేథో మథన సదస్సు ముగింపు సభలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. మేథో మథన సదస్సు విజయవంతం అయ్యిందని.. ప్రతీ మూడు నెలలకు ఒకసారి ఇలాంటి సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాల్లో ఇలాంటి సదస్సులు నిర్వహించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చన్నారు. ఈ సదస్సులో మహిళా శిశు సంక్షేమంపై పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలు, మేధావులు తమ విలువైన సలహాలు ఇచ్చారని అన్నారు. -తెలంగాణ ఏర్పాటై 10 సంవత్సరాలైనా ఇప్పటికీ బాల్య వివాహ నిరోధక చట్ట రూల్స్‌ను అడాప్ట్ చేసుకోకపోవడం బాధాకరమన్నారు. త్వరలో రూల్స్‌ను అడాప్ట్ చేసుకుంటామని ప్రకటించారు. మహిళా శిశు సంక్షేమం కోసం నిపుణులతో ఒక అడ్వైజరీ కమిటీ నియమిస్తామని చెప్పారు. వారి సలహాలు సూచనలతో శాఖ ద్వారా అందుతున్న సేవలను మరింత పటిష్టపరుస్తామని తెలిపారు. బాలికల రక్షణ కోసం బాలికలతో స్నేహ కమిటీలను ఏర్పాటు చేస్తామనన్నారు. స్వీయ రక్షణ టీంలుగా స్నేహ కమిటీలు పనిచేస్తాయని చెప్పుకొచ్చారు. అంగన్వాడీ టీచర్ల ద్వారా అమ్మాయిలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అవగాహన కల్పిస్తామన్నారు. మహిళ, బాలికల భద్రత మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలను గుర్తించి అంగన్వాడీలను వారితో అనుసంధానం చేస్తామని అన్నారు. బాల్య వివాహాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామ సభల్లో, ఇతర ప్రభుత్వ కార్యక్రమాల్లో బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని మంత్రి తెలిపారు. ఐసీడీఎస్ పథకాలకు తెలంగాణ ప్రాంతంలోనే బీజం పడిందన్నారు. 1972లో మహబూబ్‌నగర్‌లో ఫ్రీడమ్ ఫైటర్ దుర్గాబాయి దేశ్‌ముఖ్ ఐసీడీఎస్ ప్రారంభించారని అన్నారు. ఆ అనుభవాల ఆధారంగానే దేశవ్యాప్తంగా ఇందిరా గాంధీ ఐసీడీఎస్ స్కీంను విస్తరింపజేశారని తెలిపారు. అంగన్వాడీ సేవలకు ఆరాధ్యులుగా దుర్గాబాయి దేశ్‌ముఖ్, ఇందిరా గాంధీ నిలిచారని చెప్పుకొచ్చారు. వారి ఆదర్శంగా అంగన్వాడీ సేవలను ప్రతి ఇంటికి చేర్చాలన్నారు. ఈ ఏడాది వేయి అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలను నిర్మించి ఇస్తామని వెల్లడించారు. జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసి స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. అంగన్వాడీ గుడుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని.. కాబట్టి దేశ భవిష్యత్తును లిఖించేది అంగన్వాడీ సిబ్బంది అని తెలిపారు. కరీంనగర్‌లో ప్రతీ శుక్రవారం అంగన్వాడీ సిబ్బంది గ్రామస్థులతో సమావేశాలు నిర్వహిస్తున్నారన్నారు. అదే విధంగా అన్ని జిల్లాల్లో అమలు చేయాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల అడ్మిషన్లను , హాజరును పెంచాలని మంత్రి ఆదేశించారు. ఆకాశాన్ని చీల్చుకొని అమ్మాయిలు అంతరిక్షానికి వెళ్లినా భూమి మీద కొన్నిసార్లు రక్షణ కరువవుతుందన్నారు. అందుకే అమ్మాయిల స్వీయ రక్షణ కోసం బాలికా రక్షక టీంలను ఏర్పాటు చేస్తామన్నారు. అమ్మాయిలను వేధిస్తే సంఘ బహిష్కరణకు గురవుతారని హెచ్చరించారు. అమ్మాయిలను ముట్టుకుంటే కఠిన శిక్షలు తప్పవన్నారు. అమ్మాయిల పట్ల చెడుగా ప్రవర్తిస్తే ఇలాంటి శిక్షలు అనుభవించాల్సి వస్తుందో అబ్బాయిలకు అవగాహన కల్పించాలని మంత్రి సీతక్క వెల్లడించారు.

## మంత్రి కొండా సురేఖకు స్వల్ప అస్వస్థత

హైదరాబాద్: తెలంగాణ దేవాదాయశ్శాఖ మంత్రి కొండా సురేఖ గురువారం స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. సచివాలయంలో మంత్రి కళ్లు తిరిగి పడిపోయారు. ఉదయం నుంచి ఆహారం తీసుకోకపోవడంతో ఆమె పడిపోయారు. ఏమి తినకపోవడంతోనే మంత్రికి షుగర్ లెవెల్స్ పెరిగాయి. వెంటనే మంత్రి సురేఖ వ్యక్తిగత సిబ్బంది అప్రమత్తమయ్యారు. మంత్రి సురేఖకు వ్యక్తిగత సిబ్బంది ఆహారం తెచ్చిఇచ్చారు. ఆహారం తీసుకోవడంతో మళ్లీ తేరుకున్నారు కొండా సురేఖ. కేబినేట్ మావేశానికి
వెళుతుండగా ఈ ఘటన జరిగింది. గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరుగనుంది. ఈ సమావేశంలో పాల్గొనడానికి మంత్రులు వచ్చారు. ఈ క్రమంలోనే కొండా సురేఖ
అస్వస్థతకు గురయ్యారు. సచివాలయంలో అస్వస్థతకు గురైన మంత్రి కొండా సురేఖను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు పరామర్శించారు. ఆమె ఆరోగ్యపరిస్థితిపై సీఎం, మంత్రులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సచివాలయంలో కేబినెట్ సమావేశం ప్రారంభమైంది.

## ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీయడమే లక్ష్యం

**శ్రీకాకుళం:** వైకాపా అధినేత జగన్.. ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీయడమే పనిగా పెట్టుకున్నారని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు విమర్శించారు. వైకాపా ప్రభుత్వం చెయ్యలేని ఎన్నో పనులను కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేసి చూపించిందని అన్నారు. శ్రీకాకుళంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఏడాదిలో దురుద్దేశ ఆందోళనలు తప్ప నిర్మాణాత్మక సూచనలు చేశారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించాలి. పెట్టుడులు రాకూడదన్నది జగన్ ఆలోచనగా ఉందన్నారు. రాష్ట్రానికి జగన్ తీరని ద్రోహం చేశారు. అందుకే ప్రజలు ఆ పార్టీని 11కే పరిమితం చేశారు. జగన్ తీరు మార్చుకోకపోతే 11లో ఈసారి మిగిలేది ఒకటే అని రామ్మోహన్ నాయుడు ఎద్దేవా చేశారు. వెన్నుపోటు- దినోత్సవం కేవలం పనిలేక చేసినట్టుగా ఉందని.. కూటమి ప్రభుత్వంలో ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. ప్రజల కోసం ప్రభుత్వం చాలా కార్యక్రమాలు చేసిందన్నారు. ఏడాది కాలంలో పెన్షన్, అన్నక్యాటీన్, ఉచిత గ్యాస్ సిలిండర్, యువతకి డీఎస్సీ వంటి కార్యక్రమాలు చేసిందన్నారు. కేంద్రప్రభుత్వం సహకారంతో అమరావతి, పోలవరం, రైల్వే జోన్, స్టీల్ ప్లాంట్ వంటి అసలు జరగవు అనుకున్న కార్యక్రమాలు చేసి చూపించామని తెలిపారు. ప్రతిపక్షానికి ఆనాడే ప్రజలు వెన్ను విరిచారని.. అందుకే 11 సీట్లకు రాష్ట్ర ప్రజలు పరిమతం చేశారని విమర్శించారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, మోడీ కలిసి ఒక బ్రాండ్ క్రియేట్ చేశారని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కొనియాడారు. జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రానికి ఉపయోగపడే పని ఒక్కటి కూడా చెయ్యడం లేదని.. ఆ బ్రాండ్ వాల్యూ తియ్యడానికి వైసీపీ చూస్తోందన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్య ఉద్దేశం రాష్ట్రానికి పెట్టు-బడులు రాకుండా చేయడమే అని ఆరోపించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు భంగం కలిగిస్తూ.. రాష్ట్రంలో ఏదో జరిగిపోతుందని ప్రజలు అనేకునేలా చేస్తున్నారన్నారు. ఇలానే కొనసాగిస్తే వైఎస్ఆర్సీసీకి రానున్న రోజుల్లో 11లో 10 తీసి ఒక్క సీటుకే పరిమితం చేస్తారని విమర్శించారు. ఇక్కడ జరిగిన ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో మంత్రిపాల్గొన్నారు. అలాగే మొక్కులు నాటారు.

## బీచ్ టూరిజం అభివృద్ధికి కృషి

మచిలీపట్నం: ఏపీలో బీచ్ టూరిజం అభివృద్ధికి కృషి చేస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. మసూల బీచ్ ఫెస్టివల్ ద్వారా తొలి అడుగు వేశామని తెలిపారు. మచిలీపట్నం మంగినపూడి బీచ్‌లో ఇంత పెద్ద బీచ్ ఫెస్ట్ నిర్వహించడం గర్వంగా ఉందని తెలిపారు. దక్షిణ భారత దేశంలోనే మసూల బీచ్ ఫెస్ట్ అతి పెద్దదని అన్నారు. మసూల బీచ్ ఫెస్టివల్‌ని మంత్రి కొల్లు రవీంద్ర రాష్ట్ర పర్యాటకశాఖమంత్రి కందుల దుర్గేశ్ ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. బీచ్ ఫెస్ట్... పర్యాటకులు, జిల్లావాసులకు వినోదం, ఆహ్లాదం, అన్ని రాష్ట్రాల రుచులను అందించనుంది. విద్యా, సాంస్కృతిక కేంద్రంగా.. స్వాతంత్య్ర, రాజకీయ చైతన్యానికి కేంద్ర బిందువుగా నిలిచిన మచిలీపట్నం చరిత్రను గుర్తు చేసేలా మంగినపూడిలో నాలుగు రోజులు ఉత్సవాలు జరగనున్నాయి. ఈ నెల 5 నుంచి 8 వరకు సాంస్కృతిక, వినోద కార్యక్రమాలు, జాతీయ స్థాయిలో సి-కయాకింగ్, కనోయింగ్ బీచ్ కబడ్డీ, వాలీబాల్ పోటీ-లు నిర్వహిస్తున్నారు. 80 అడుగుల అమరావతి ఐకానిక్ టవర్, 100 అడుగుల ఎత్తులో జాతీయ పతాకం శాశ్వత నిర్మాణాలుగా ఏర్పాటు- చేశారు. కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడారు. టూరిజం అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా అడుగులు వేస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర ఉద్ఘాటించారు. 2018లో మసూల బీచ్ ఫెస్టివల్ అత్యంత ఘనంగా నిర్వహించామని.. కానీ గత వైసీపీ పాలకులు నాశనం చేశారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీచ్‌లోకి రావడానికి కూడా లేకుండా అడ్డుకున్నారని మండిపడ్డారు. గేట్ వే ఆఫ్ అమరావతిగా బందరును మార్చేందుకు ఈ ఫెస్ట్ ద్వారా అడుగులు వేశామని చెప్పారు. అమరావతిలోని అసెంబ్లీ నమూనాను
ఫెస్టివల్‌కి వచ్చేవారికి కనువిందు చేసేలా ఏర్పాటు- చేశామని వెల్లడించారు. పింగళి వెంకయ్యని స్మరించుకుంటూ.. అతి పెద్ద జాతీయ జెండా ఏర్పాటు- చేసుకున్నామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. నాలుగు రోజుల పాటు- జరిగే పండుగలో అడ్వెంచర్ స్పోర్ట్స్, పారా ÷-లగైడింగ్, బీచ్ కబడ్డీ, బీచ్ వాలీబాల్‌తో సహా చాలా ఏర్పాట్లు- చేశామని అన్నారు. దేశంలోని అన్ని రుచులు ఒకే చోట అందించబోతున్నామని చెప్పుకొచ్చారు. స్వదేశీ దర్శన్ కింద నిధులు తీసుకొచ్చి టూరిజం అభివృద్ధికి అధికారులు సహకారం అందించాలని కోరారు. హోటల్స్, రిసార్ట్ ఏర్పాటు- చేసేందుకు ముందుకొచ్చే వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. బందరు పోర్టుని పూర్తి చేసి బందరు భవిష్యత్తుని మారుద్దామని పిలుపునిచ్చారు. ఈ వేడుకలకు విచ్చేసిన వారికి మన ఆతిథ్యం ఎలా ఉంటు-ందో చూపిద్దామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మంగినిపూడి బీచ్‌లో గురువారం నుంచి నాలుగురోలపాటు- మసూల బీచ్ ఫెస్టివల్ జరుగనుంది. జాతీయ జెండా ఆవిష్కరణ, క్రీడాకారులతో మంత్రులు కొల్లు రవీంద్ర, కందుల దుర్గేశ్ భారీ ర్యాలీ నిర్వహించారు. బీచ్ ఫెస్టివల్‌లో బీచ్ కబడ్డీ, బీచ్ వాలీబాల్, కయాకింగ్ వంటి పోటీలు నిర్వహించనున్నారు. బీచ్ ఫెస్టివల్ సందర్భంగా 80 అడుగుల అమరావతి ముఖద్వారం, పర్యాటకులని ఆకర్షిస్తూ పలు రకాల స్టాల్స్ ఏర్పాటు- చేశారు. బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లను మచిలీపట్నం వాసులు, టూరిస్టులు ఆసక్తిగా తిలకిస్తున్నారు. బీచ్ ఫెస్టివల్‌లో ప్రత్యేక ఆకర్షణగా హెలీరైడ్, పారాగ్లేడింగ్, స్పీడ్ బోటింగ్ ఏర్పాటు- చేశారు. బీచ్ ఫెస్టివల్‌లో 22 రాష్ట్రాల నుంచి 4000 మంది క్రీడాకారులు పాల్గొనున్నారు. బీచ్ ఫెస్టివల్‌తో మచిలీపట్నం, చిలకలపూడి బీచ్‌లో సందడి వాతావరణం నెలకొంది.

# మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ



రాయ్‌పూర్: మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. అయితే ఈ ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టులు మృతి చెందారు. వారిలో కేంద్ర కమిటీ సభ్యుడు టెంటు లక్ష్మీ నరసింహాచలం అలియాస్ గౌతమ్ ఉన్నారు. ఆయన తలపై రూ. కోటి రివార్డు ఉంది. ఈ ఎన్‌కౌంటర్‌లో పలువురు కీలక మావోయిస్టులు మృతి చెందినట్లు తెలుస్తోంది. జిల్లాలో విస్తరించిన నేషనల్ పార్క్‌లో కాల్పులు కొనసాగుతున్నాయి. నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో భారీగా మావోయిస్టులు ఉన్నట్లు- భద్రతా బలగాలకు నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. దీంతో భద్రతా బలగాలు ఆ ప్రాంతానికి చేరుకుని కూంబింగ్ చేపట్టాయి.
ఈ విషయాన్ని గమనించి భద్రతా బలగాలపైకి మావోయిస్టులు కాల్పులు జరిపారు. దీంతో భద్రతా బలగాలు ఎదురుకాల్పులకు దిగాయి. పశ్చిమ గోదావరి జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం ఆయన స్వగ్రామం. కాగా, ఈ ఘటనలో పలు ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.
మావోయిస్టు అగ్రనాయకుడు నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్ జరిగిన నెలరోజుల్లోపే ఆ పార్టీకి మరో భారీ ఎదురు దెబ్బ తగిలింది. బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తెంటు- లక్ష్మీ నరసింహాచలం మృతిచెందాడు. అతడు సుధాకర్‌గా పార్టీలో ప్రసిద్ధి చెందాడు. అతడికి గౌతమ్, ఆనంద్, చంటి బాలకృష్ణ రామరాజు, సోమన్న అనే మారు పేర్లు ఉన్నాయి. ఆయన స్వస్థలం ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం. గత 40 ఏళ్లుగా మావోయిస్టు ఉద్యమంలో ఉన్న సుధాకర్‌పై రూ. కోటి రివార్డు ఉంది. 2004లో ప్రభుత్వంతో జరిగిన శాంతి చర్చల్లో ఆయన పాల్గొన్నారు. ఇంద్రావతి -టైగర్ రిజర్వ్‌లో మావోయిస్టు సీనియర్ నేతలు ఉన్నట్లు భద్రతా దళాలకు పక్కా సమాచారం అందడంతో.. డీఆర్జీ, ఎస్టీ-ఎఫ్ దళాలు ఆ ప్రాంతాన్ని దిగ్బంధించి తనిఖీలు మొదలుపెట్టాయి. ఈ క్రమంలో తెల్లవారుజామున దళాలు-మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు మొదలయ్యాయి. ఈ ఆపరేషన్‌లో కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్ నేలకొరిగినట్టు సమాచారం. బీజాపూర్ ఎస్పీ డాక్టర్ జితేంద్ర యాదవ్ ఈ ఎన్‌కౌంటర్‌ను ధ్రువీకరించారు. అయితే సుధాకర్ మృతికి సంబంధించి ఎటువంటి ప్రకటను ఆయన జారీ
చేయలేదు. బీజాపూర్ అడవుల్లో సెర్చ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఎన్‌కౌంటర్ జరిగిన స్థలం నుంచి పెద్దమొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకొన్నారు. ఆరునెలల వ్యవధిలో మావోయిస్టు కేంద్ర కమిటీ-కి చెందిన ముగ్గురు నాయకులను దళాలు ఎన్‌కౌంటర్ చేయడం గమనార్హం. ఇక తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు, మావోయిస్ట్ పార్టీ మాజీ ప్రెస్ ఇన్‌ఛార్జి బండి ప్రకాశ్, స్పెషల్ జోన్ కమిటీ- సీనియర్ లీడర్ పాపారావు కూడా అక్కడే ఉన్నట్లు తమకు సమాచారం అందినట్లు- బస్తర్ ఐజీ పి.సుందర్ రాజు ప్రకటన జారీ చేశారు. ప్రకాశ్ మావోయిస్టుల నియామకాలు, ప్రచారం, దక్షిణ బస్తర్‌లో కార్యకలాపాలను పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. ఇతడిపై రూ.25 లక్షల రివార్డు ఉంది. ఇక పాపారావు గెరిల్లా యుద్ధతంత్ర నిపుణుడు. ఉచ్చులు పన్నడంలో దిట్టగా పేరుంది. చాలా ఐఈడీ ఇతర దాడుల్లో అతడు మోస్ట్‌వాంటెడ్‌గా ఉన్నాడు. అతడిపై రూ.20లక్షల రివార్డు ఉంది. వీరిద్దరికి సంబంధించిన సమాచారం వెల్లడి కాలేదు. కేవలం మూడు వారాల వ్యవధిలో అగ్రనేతలను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా చత్తీస్‌గఢ్‌లో జరిగిన పలు ఎన్‌కౌంటర్‌లలో ఇప్పటికే వందలాది మంది మావోయిస్టులు మృతిచెందారు. అలాగే ప్రభుత్వం ఎదుట మరికొంతమంది మావోలు లొంగిపోయారు. మరోవైపు ఇంకొంతమంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేశారు.

# పర్యావరణ విధ్వంసం ఆగేదెప్పుడు?

ఏటా జూన్ 5న పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్నా....ప్రయోజనాలు, విధ్వంసాల గురించి చర్చించుకుంటున్నా మార్పు మాత్రం కానరావడం లేదు. ఈ భూమి ఏమైతే మనకేంటి అన్న ధోరణిలో పాలకులు, ప్రజలు ఉన్నారు. ప్రకృతికి మనిషే ప్రథమ శత్రువుగా మారాడు. అదే మనలను విధ్వంసం చేస్తోంది. రకరకాల జబ్బులకు కారణమవుతోంది. అయినా మనలను మనం సంస్కరించుకోలేక పోతున్నాం. దుష్పరిణామాలపై మేల్కోవడం లేదు. సంస్కరించుకుని పయనించలేక పోతున్నాం. ఏటా జూన్5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఉపన్యాసాలు ఇవ్వడం,మొక్కలు నాటడంతో పని పూర్తి చేస్తున్నారు. కానీ కార్యాచరణ కానరావడం లేదు. ప్రధానంగా ప్లాస్టిక్ భూతం కలిగిస్తున్న దుష్ఫలితాలపై చర్చించడం లేదు. ప్లాస్టిక్ మన జీవితంలో భగంగా మారింది. దానిని బయటపడేయంతో చేతులు దులుపుకుంటున్నాం. చెట్లను పూర్తిగా నరికేశాం. అసలు అడవులను పూర్తిగా నిర్మూలించాం. కొండలను పిండి చేసి వాటి మనుగడ లేకుండా చేస్తున్నాం. పశువులను కూడా బతకనీయ కుండా మనం ఆహారంగా తీసుకుంటున్నాం. అడవుల నరికివేత వల్ల జంతువులు పూర్తిగా తగ్గిపోయాయి. కొతులు గ్రామాలపై పడి ప్రజలను రక్కుతున్నాయి. పంటలను నాశనం చేస్తున్నాయి. పంటల కోసం విపరీతంగా రసాయన ఎరువులు వాడేస్తున్నాం. ఇవన్నీ మనకు క్యాన్సర్ లాంటి జబ్బులకు కారణం అవుతున్నాయి. ఇవన్నీ తెలిసీ జరుగుతున్న అతిపెద్ద పొరపాట్లు. అయినా మనకు జ్ఞానోదయం కలగడం లేదు. యూరోప్ దేశాల్లో ప్రకృతి పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తుంటే మనం మాత్రం విధ్వంసం సృష్టిస్తున్నాం. నదులను, చెరువులును మింగేస్తున్నాం. భారీ వర్షాలుకురిసినప్పుడు ఊళ్లకు ఊళ్లు కొట్టుకు పోయాక కానీ మనకు తెలిసి రావడం లేదు.



గతేడాది బుడమేరు, ఖమ్మం ఘటనలు ఇంకా మన కళ్లముందే కదలాడుతున్నాయి. ఏటా భారీ వర్షాలు కురిసినా లక్షల క్యూసెక్కుల నీరు సముద్రం పాలు కాక తప్పడంలేదు. ఉత్తరాదిలో ముఖ్యంగా అసోం తదితరరాష్ట్రాల్లో అప్పుడే వరదలు మొదలయ్యాయి. ఇప్పటికే పదుల సంఖ్యలో ప్రజలు మృత్యువాత పడ్డారు. వరదనీరు సముద్రం పాలు కాకుండా నీటిని ఒడిసి పట్టి తరవాతి కాలంలో ఉపయోగించే ప్రణాళికలు ఇంకా రూపుదిద్దుకోవడం లేదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ తరహా ఆలోచనలు చేయక పోవడంతో ఏటా వరదల్లో ప్రజలు మునిగిపోతున్నారు. నదులు ఉప్పొంగిన ప్పుడు వేలాదిగ్రామాలు వరదల్లో చిక్కుకుం టున్నాయి. ఏటా కృష్ణా,గోదావరి జలాలు సముద్రం పాలు కాక తప్పడంలేదు. వరదల్లో ప్రజల కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నా పట్టించుకోలేదు. ఎపి, తెలంగాణలో పలుప్రాంతాలతో పాటు ఉత్తరాదిలో వరదలు ముంచెత్తడం ఆనవాయితీగా మారింది. బీహార్,గుజరాత్,అసోం ,కేరళ తదితర రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాలు, పట్టణాలు వరదనీటిలో మునిగి పోతున్నా మేల్కోవడం లేదు. వరదలు వస్తే తక్షణ చర్యలు తీసుకునే అవకాశం లేకుండా పోయింది. నగరాలతో పాటు, సమీప ప్రాంతాల్లో ఉన్నచెరువులను కుంటలను ఆక్రమించుకున్న కారణంగా కుండపోత వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయమవుతున్నాయి. ప్రకృతి విధ్వంసం కానవస్తున్నాయి. వరదలు పంటలను, ప్రజలను నష్టాలపాల్జేస్తున్నా పట్టించుకోవడం లేదు. ప్రత్యామ్నాయ ప్రణాళికలు లేవు. దేశంలో ఒక ప్రాంతంలో కరువు, మరో ప్రాంతంలో సాధారణ స్థాయి కంటే కొన్ని రెట్ల అధిక వర్షాలు పడటం పర్యావరణ సమస్య తీవ్రతకు సంకేతం. భారీ వర్షాలు, వరదల వలన కలిగే నష్టాలు విషాదకరం. నదీ ప్రవాహాలను సమర్ధవంతంగా నియంత్రించి నీటిని ఒడిసిపట్టే బదులు పర్యావరణ నిబంధనలను ప్రభుత్వమే ఉల్లంఘించి వరదనీటి ప్రవాహాలు అదుపు తప్పేందుకు కారణభూతమవుతోంది. దీర్ఘకాలంలో పర్యావరణానికి చేటు కలిగిస్తున్న మానవ తప్పిదాలు ఊహించని ఉత్పాతాలకు కారణం కావడం మిక్కిలి ఆందోళనకరం. పర్యావరణ, సంస్కృతి, జీవ వైవిధ్యాల పరంగా ప్రాశస్త్యం కలిగిన పశ్చిమ కనుమలు రానురాను ప్రమాద భరితంగా తయారవడానికి దోపిడీతో కూడిన మానవ తప్పిదాలే కారణమని పర్యావరణవేత్తలు నెత్తీనోరూ మొత్తుకుంటున్నారు. గనుల,క్వారీల తవ్వకాలు,అడవుల విధ్వంసం, పట్టణీకరణ, అటవీ భూములను అటవేతర పనులకు మార్పు చేయడం, నదులు, నదీ ప్రవాహ ప్రాంతాలకు అడ్డంగా పక్కా నిర్మాణాల వంటివి పశ్చిమ కనుమలను విధ్వంసం చేస్తున్నాయి. కేరళ, తమిళనాడు, గోవా, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్ పశ్చిమ కనుమల్లో భాగం. గతేడాది నాటి కేరళ మహోగ్ర వరదలతో సహా ప్రస్తుత జలవిపత్తుల వరకు అన్నీ పడమటి కనుమల్లోనే సంభవిస్తుండటాన్ని బట్టి చూస్తే పర్యావరణవేత్తల ఆందోళనలు వాస్తవిక రూపం దాల్చుతున్నాయని భావించాల్సి ఉంటుంది. 2013లో ఉత్తరాఖండ్‌ను అకస్మిక వరదలు ముంచెత్తినప్పుడు నదులపై ఇబ్బడిముబ్బడిగా నెలకొల్పిన జల విద్యుత్ ప్రాజెక్టులు నదుల ప్రవాహాన్ని ఆటంకపర్చి చుట్టుపక్కనున్న ప్రాంతాలను ముంచెత్తాయని కనుగొన్నారు. కానీ నేటికీ ఎలాంటి ప్రత్యామ్నాయ చర్యలూ చేపట్టలేదు. మళ్లీ ఎప్పుడైనా వరదలొచ్చినప్పుడు మాత్రమే అలాంటి అక్రమాలు చర్చకొస్తాయి. ప్రభుత్వాలకు ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం అబ్బినందున ప్రజలకు కష్టనష్టాలు తప్పట్లేదు. మొత్తంగా వరదలకు దేశంలోని దక్షిణ, పశ్చిమ ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. భారీ వర్షాలు, వరదల ఉధృతికి కేరళ, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్,బీహార్‌లు జలదిగ్బంధంలో చిక్కుకుంటున్నాయి. అత్యధిక వర్షపాతం నమోదయినా నీటి సంరక్షణపై పాలకుల్లో చిత్తశుద్ధి లోపించడంతో పాటు, అమలు చేయాలన్న లక్ష్యం కానరావడం లేదు. ఇటీవల ఆర్థిక నగరం ముంబయి ముంపునకు గురైంది. ఇవన్నీ పర్యావరణ విధ్వంసానికి కారణంగా చూడాలి. వీటిని నిరోధించేలా మన కార్యాచరణ ఉంటే తప్ప భవిష్యత్ ఉత్పాతాలను తట్టుకోలేమని పర్యావరణవేత్తలు ఆందోళన చెందుతున్నారు.

# మొక్కలు నాటుదాం..పర్యావరణం కాపాడుదాం

**రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలను నాటే కార్యక్రమం**

**పర్యావరణ సమతౌల్యతతోనే జీవన ప్రమాణాలు**

**ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్**

విజయవాడ:మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడుతూ, ప్రజల జీవన ప్రమాణాలు పెంచే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషిచేస్తున్నాయని వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం, వనమహోత్సవం -2025 కార్యక్రమాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో విజయవాడ రూరల్ కొత్తూరు తాడేపల్లి వద్ద నగరవనం వద్ద మంత్రి సత్యకుమార్ యాదవ్, స్థానిక శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ డా.జి లక్ష్మీశ మొక్కలను నాటారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ మొక్కలు నాటుదాం.... పర్యావరణాన్ని కాపాడుదాం... అనే వినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలను నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. మొక్కలను నాటి సంరక్షించడం ద్వారా పర్యావరణ సమతౌల్యత పాటు జీవన ప్రమాణాలు పెరుగుతాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో మొక్కలు నాటడం మాని చెట్లను నరికివేసేవారన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మొక్కలు నాటడాన్ని ప్రోత్సహిస్తున్నారన్నారు. కోవిడ్ సమయంలో ఆక్సిజన్ విలువను ప్రతి ఒక్కరు గుర్తించారని అన్నారు. ఒక చెట్టు- తన జీవిత కాలంలో 50 నుండి వంద సంవత్సరాల కాలంలో రూ. 10 లక్షలు విలువైన ఆక్సిజన్ ప్రకృతికి అందిస్తుందన్నారు. వాతావరణంలో కార్బన్ డై ఆక్సైడ్ శాతాన్ని ఉష్ణోగ్రతను తగ్గిస్తాయన్నారు. పర్యావరణ సమతుల్యత లోపించడం వల్ల ప్రపంచవ్యాప్తంగా ప్రకృతి వైపరీత్యాలు సంభవించి వరదలు తుఫానులతో అపార నష్టాన్ని కలిగిస్తున్నాయన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చెట్టు-ను అమ్మతో పోలుస్తూ ఏక్ పేడ్ మా కే నామ్ (అమ్మ పేరుతో ఒక చెట్టు- నాటండి) అని పిలుపునిచ్చారని గుర్తు చేశారు. చెట్లను పెంచడం వల్ల కలిగే లాభాలను మన పిల్లలకు నేర్పి వారిలో అవగాహన పెంచాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం ఉన్న 29 శాతం గ్రీనరీని స్వర్ణాంధ్ర విజన్ 2047 నాటికి 50 శాతం పెంచేలా పక్కా ప్రణాళికతో ముందుకు వెళు తున్నామన్నారు. మొక్కలు నాటు-దాం వాటిని సంరక్షిద్దాం అనే వినాదంతో హరిత విస్తీర్ణాన్ని పెంచి ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వాములు అవుదామని మంత్రి సత్య కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. స్థానిక శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ నేడు పర్యావరణ సమతౌల్యత దెబ్బ తినడం ద్వారా ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నాయన్నారు. బుడమేరుకు ఆకస్మిక వరదలు సంభవించి నష్టాన్ని కలిగించా యని ఉదహరించారు. పకృతిని దూరం చేయకుండా దగ్గరకు తీసుకుందాం అన్నారు. చెట్లను పెంచడం సామాజిక స్పృహగా భావించి ప్రకృతిని కాపాడుకుందాం అన్నారు. తాను
ప్రకృతి ప్రేమికుడునని వసంత గ్రీన్ ప్రాజెక్ట్ పేరుతో పెద్దఎత్తున మొక్కలనునాటి సంరక్షిస్తున్నానని శాసనసభ్యులు అన్నారు. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ మానసిక వికాసానికి యోగాంధ్ర దోహదపడుతున్నట్లే పర్యావరణాన్ని కాపాడుకోవడానికి మొక్కలను నాటి పచ్చదనం పెంచుదామన్నారు. జిల్లాలో ప్రస్తుతం 11 శాతం ఉన్న గ్రీనరీని 33 శాతం పెంచేలా చర్యలు తీసుకుంటు-న్నామన్నారు. దీనిలో భాగంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పరిసరాలు, రహదారులకు ఇరుపక్కల, గ్రామపంచాయతీలు, అంగన్వాడీలు, దేవాలయాల ఆవరణలో అటవీ, పంచాయతీరాజ్, ఉపాధి హామీ శాఖల సమన్వయంతో ఈ ఏడాది 2 లక్షల 60 వేల మొక్కలను నాటేలా ప్రణాళిక రూపొందించుకుని అమలు చేస్తున్నామని కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్డిఓ కావూరి చైతన్య, జిల్లా అటవీ శాఖ అధికారి జి. సతీష్, డిపిఓ పి.లావణ్య కుమారి, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, డ్వామా పీడీ ఎ.రాము, జిల్లా అటవీ శాఖ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కె.శ్రీనివాసుల రెడ్డి, డిప్యూటీ- రేంజ్ ఆఫీసర్ పి.రాజు తదితరులు ఉన్నారు.

# పర్యావరణ పరిరక్షణతోనే మానవమనుగడ సాధ్యం - ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

## ప్లాస్టిక్ భూతం నుండి పంచ భూతాలను కాపాడుకుందాం - చైర్మన్ సుగుణమ్మ

## మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం - కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, జూన్05.**

పర్యావరణ పరిరక్షణ తోనే భవిష్యత్తులో మానవ మనుగడ సాధ్యమవుతుందని, ఇందుకోసం మొక్కలు పెంచాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సీతమ్మ రోడ్డు నందు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, కమిషనర్ ఎన్.మౌర్య, అర్బన్ డెవలప్మెంట్ బోర్డు డైరెక్టర్ విజయకుమార్, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సదా శివం, డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్ దూదికుమారిలు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధ్యాత్మిక క్షేత్రం అయిన తిరుపతిలో పర్యావరణ పరిరక్షణ కొరకు అన్ని చర్యలు చేపడుతున్నామని అన్నారు. 5090 మొక్కలు నాటేందుకు శ్రీకారం చుట్టామని అన్నారు. నాటిన మొక్కలను యువకులు, మహిళలు దగ్గరుండి కాపాడుకోవాలనీ అన్నారు. బీట్ ప్లాస్టిక్ పొల్యూషన్ థీమ్ తో ప్రపంచ పర్యావరణ దినోత్సవాణ్ని నిర్వహించుకుంటున్నామని, ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ కు ప్రజలు దూరంగా ఉండాలని ఆయన కోరారు. ప్లాస్టిక్ పొల్యూషన్ తగ్గింపులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వినియోగంపై నిషేధం విధించారని ఆయన తెలిపారు. ప్లాస్టిక్ వినయోగంతో ప్రజల ఆరోగ్యంతో పాటు జంతువుల ఆరోగ్యం దెబ్బతింటోందని ఆయన చెప్పారు. కాబట్టి ప్రజలు ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండాలని ఆయన కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు హరితాంధ్రప్రదేశ్ సాధనకు కృషి చేస్తున్నారని మనందరం వారికి సహకరించాలని పిలుపునిచ్చారు. గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తోందని అన్నారు. ప్లాస్టిక్ రహిత నగరాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ సంవత్సరం థీమ్ ను అందరూ ప్లాస్టిక్ నిషేధించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని అన్నారు. పంచ భూతాలను కలుషితం చేస్తున్న ప్లాస్టిక్ నివారణకు అందరూ కంకనబద్ధులు కావాలని పిలుపునిచ్చారు. నగరపాలక సంస్థ కమిషనర్, తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కొరకై నగరపాలక సంస్థ పరిధిలో 5090 మొక్కలు, తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ పరిధిలో 15 వేలు మొక్కలు నాటుతున్నామని అన్నారు. ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిని ప్లాస్టిక్ ఫ్రీ సిటీ గా మార్చేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మొక్కలు నాటిన తరువాత వాటిని సంరక్షించాలని అన్నారు. ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా వినియోగించే వాటి పట్ల కూడా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. అందరి సహకారంతో ప్లాస్టిక్ ను పూర్తి స్థాయిలో నిషేదించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు, ప్లాస్టిక్ నిషేధానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, ఏసిపి బాలాజి, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో పచ్చదనాన్ని 80 శాతానికి పెంచేందుకు చర్యలుః టీటీడీ అదనపు ఈవో

**తిరుమలలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం**



తిరుమల,ఉత్తేజిత ప్రతినిధి, జూన్05. పర్యావరణ పరిరక్షణలో భాగంగా తిరుమలలో పచ్చదనాన్ని 80 శాతం పెంచేందుకు చర్యలు చేపట్టామని టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి తెలియజేశారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుమలలోని గోగర్భం డ్యామ్ కు సమీపంలోని ఆక్టోపస్ భవనం వద్ద గురువారం ఉదయం ఆయన మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తిరుమలలోని వివిధ ప్రాంతాల్లో రెండు వేల మొక్కలు నాటుతున్నామని చెప్పారు. తిరుమలలో ఇప్పటికే ప్లాస్టిక్ నిషేధం అమలు చేస్తున్నప్పటికీ పూర్తిగా ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు పగడ్భందీగా ప్రణాళికలు అమలు చేస్తున్నామన్నారు. భక్తులు వాహనాల ద్వారా తీసుకొస్తున్న ప్లాస్టిక్ ను కారు విండోల ద్వారా ఘాట్ రోడ్లలో విసురుతున్నారని, దీని ద్వారా ప్లాస్టిక్ అధికంగా పేరుకుపోతుండటంతో అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద ప్లాస్టిక్ ను నియంత్రిస్తున్నామన్నారు. భక్తులకు కూడా వాహనాల్లో నుండి రోడ్డుపై ప్లాస్టిక్ విసరకూడదని అవగాహన కల్పిస్తున్నామన్నారు.తిరుమలలో ప్రతి చెట్టుకు ప్రాధన్యత ఉందని, విదేశీ మొక్కలు నాటడం ద్వారా స్వదేశీ చెట్లకు హాని కలుగుతుందని చెప్పారు. అందులో భాగంగా పూర్తిస్థాయిలో పరిశోధన చేసి 40 స్థానిక మొక్క జాతులు ను గుర్తించి తిరుమలలో నాటుతున్నామని చెప్పారు. త్వరలో అటవీశాఖ సహకారంతో రెండు లక్షల మొక్కలను నాటుతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు శ్రీ శ్రీనివాసులు డిప్యూటీ ఈవో శ్రీ సోమన్నారాయణ, ఈ ఈ శ్రీ సుధాకర్, ఎవ్వార్వో శ్రీ దొరస్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రకృతిని కాపాడుకోవడం మన బాధ్యత: ఎంపీడీఓ రాణెమ్మ

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ జూన్ 5**



ప్రకృతి అంటే ఏ ఒక్కరి సొత్తు కాదని, పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని సి.బెళగల్ ఎంపీడీఓ రాణెమ్మ అన్నారు. గురువారం సి.బెళగల్ మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఆవరణంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అమ్మ కొరకు ఒక మొక్క కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్యదర్శి సునీల్ రాణి తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సి.బెళగల్ మండల వ్యాప్తంగా గురువారం అమ్మ కొరకు మొక్క కార్యక్రమంలో భాగంగా సి.బెళగల్ మండలంలోని 18 గ్రామపంచాయతీలో 4500 మొక్కలను నాటామని, ఈ మొక్కలన్నీ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో నాటడం జరిగిందని, నాటిన ప్రతి మొక్కను కచ్చితంగా సంరక్షిస్తామని, మండలంలోని ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటడం, పెంచడం ఒక బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్కని నాటడం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చుని, మంచి పరిసరాలు ఉంటే మంచి ఆరోగ్యం ఉంటుందని తద్వారా ఆరోగ్యాలని కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రామన్న, ఎంపిటిసి ఈరన్న తెలుగుదేశం నాయకులు మాజీ ఎంపిటిసి ధనుంజయ గౌడ్, భీమన్న, స్కూల్ చైర్మన్ గోవిందు, ఉపాధి హామీ శ్రామికులు తదితరులు పాల్గొన్నారు



## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగ

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిది**

. ఎమ్మిగనూరు జూన్ 5 గురువారం నియోజకవర్గ అధ్యక్షులు శ్రీ సోమలగూడూరు వెంకటేశ్వర్ రెడ్డి గారి నూతన గృహ ప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా పలువురు పార్టీ ముఖ్య నాయకులు హాజరై ఆయన కుటుంబానికి శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వీరశైవ లింగాయత్ విభాగ అధ్యక్షులు శ్రీ వై. రుద్ర గౌడ్ హాజరై వెంకటేశ్వర్ రెడ్డి గారికి సదా ఆనందం, ఆయురారోగ్యాలతో కూడిన విజయవంతమైన గృహ జీవితం కలగాలని ఆకాంక్షించారు. అలాగే పార్టీ రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి శ్రీ వీరూపాక్షి రెడ్డి , జిల్లాకి చెందిన ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ యు.కె. రాజశేఖర్ , నందవరం మండల కన్వీనర్ శ్రీ జే. శివారెడ్డి మండల నాయకులు శ్రీ సోమలగూడూరు ప్రకాష్ రెడ్డి , శ్రీ ఇబ్రహీంపురం ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.పార్టీ పట్ల విశ్వాసం, సంఘ బలంపై నమ్మకంతో ముందుకు సాగుతున్న శ్రీ వెంకటేశ్వర్ రెడ్డి గ్రామీణ ప్రాంతాల్లో రైతుల సమస్యల పరిష్కారానికి శ్రద్ధగా కృషి చేస్తున్నారని, ఆయన సేవలు పార్టీకి ఎంతో ఉపయోగపడతాయని ఈ సందర్భంగా నాయకులు అభిప్రాయపడ్డారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి: అమర్నాథ్

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ జూన్ 5**



పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని తెలుగుదేశం సీనియర్ నాయకులు అమర్నాథ్ అన్నారు. గురువారం సి.బెళగల్ మండలం పోలకల్ గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ మల్లెపోగు మాదక్క ఆధ్వర్యంలో అమ్మ కొరకు ఒక మొక్క కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం సీనియర్ నాయకులు అమర్నాథ్ ఉపాధి హామీ సిబ్బందితో కలిసి పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు తమ ఇంటి ఆవరణంలో లేదా పొలాలలో మొక్కలు నాటుకోవాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు నాటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు అనేక ప్రాంతాల్లో హెలిక్యాప్టర్ ద్వారా విత్తనాలు చెల్లి చెట్లను వనాలకు అభివృద్ధి చేశారని అదేవిధంగా ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం హరితాంధ్ర విజన్ తో రాష్ట్రవ్యాప్తంగా కోట్లాది మొక్కలు నాటించారని తెలిపారు. అలాగే పర్యావరణంలో కాలుష్యం తగ్గాలన్న, మనిషి ఆరోగ్యంగా జీవించాలన్న చెట్లు నాటడం ఒక్కటే మార్గమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఈసీ రంగస్వామి, టెక్నికల్ అసిస్టెంట్ ఉమామహేశ్వరి, ఎంపిటిసి బాబురావు, తెలుగుదేశం నాయకులు మాణిక్యం, ఏసన్న, సతీష్, ఫీల్డ్ అసిస్టెంట్ వరదరాజు పాల్గొన్నారు.

## జూన్ 9 నుంచి 11వ తేదీ వరకు జ్యేష్టాభిషేకం

**తిరుమల, ఉత్తేజిత ప్రతినిధి, జూన్05.**



ఈ నెల 9 నుంచి 11వ తేదీ వరకు తిరుమలలోని శ్రీవారి ఆలయంలో సాలకట్ల జ్యేష్టాభిషేకం జరుగనుంది. ప్రతి సంవత్సరం జ్యేష్టమాసంలో జ్యేష్టా నక్షత్రానికి ముగిసేట్లుగా మూడురోజుల పాటు తిరుమల శ్రీవారికి జ్యేష్టాభిషేకం నిర్వహిస్తారు. సంపంగి ప్రదక్షిణ ప్రాకారం లోని కల్యాణ మండపంలో నిర్వహించే ఈ క్రతువును "అభిద్యేయక అభిషేకం" అని కూడా అంటారు. తరతరాలుగా అభిషేకాలతో అత్యంత ప్రాచీనములైన స్వామివారి ఉత్సవమూర్తులు అరిగిపోకుండా పరిరక్షించేందుకు ఈ ఉత్సవాన్ని ఏర్పాటు చేశారు.మొదటిరోజు శ్రీ మలయప్పస్వామివారికి ఉన్న బంగారు కవచాన్ని తీసివేసి, హోమాలు, అభిషేకాలు పంచామృత స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఆ తర్వాత శ్రీ స్వామివారికి వజ్రకవచం అలంకరిస్తారు. రెండవరోజు ముత్యాల కవచం సమర్పిస్తారు. మూడవరోజు తిరుమంజనాదులు పూర్తిచేసి, బంగారు కవచాన్ని పునః సమర్పిస్తారు. ఈ బంగారు కవచాన్ని మళ్లీ వచ్చే ఏడాది జ్యేష్టాభిషేకం సమయంలోనే తీస్తారు. అంతవరకు సంవత్సరం పొడవునా శ్రీవారు బంగారు కవచంతోనే వివిధ ఉత్సవాల్లో పాల్గొంటారు.

## టీటీడీ సీవీఎస్వోగా శ్రీ కే.వీ.మురళీకృష్ణ బాధ్యతలు స్వీకరణ

**తిరుమల ,ఉత్తేజిత ప్రతినిధి, జూన్05**



టీటీడీ ముఖ్య నిఘా మరియు భద్రతాధికారిగా శ్రీ కే.వీ.మురళీకృష్ణ గురువారం తిరుమల శ్రీవారి ఆలయంలో బాధ్యతలు స్వీకరించారు.ముందుగా శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న సీవీఎస్వో రంగనాయకులు మండపంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు సీవీఎస్వోకు తీర్థ ప్రసాదాలను అందించారు.ఈ కార్యక్రమంలో టీటీడీ అదనపు సీవీఎస్వో శ్రీ వెంకట శివకుమార్ రెడ్డి, వీజీవోలు శ్రీ రామ్ కుమార్, శ్రీ సురేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ కార్తికేయ జువెలరీ వర్క్ షాప్ ప్రారంభించారు



**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

– ఎమ్మిగనూరులోని కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయం పక్కన రవికుమార్ ఆచారి (మైక్ రవి) గారి శ్రీ కార్తికేయ జువెలరీ వర్క్ షాప్ ను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ప్రారంభించారు కర్నూలు. ఈ సందర్భంగా మైక్ రవి గారికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరు, శిల్పా ఎస్టేట్: వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షునిగా నియమితులైన శ్రీ బుట్టా ప్రతుల్

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు జూన్ 5 గురువారం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు మహబూబ్ బేగ్, షైక్ చాంద్, 15వ వార్డు ఇంచార్జ్ సయ్యద్ ఫయాజ్, నాసీర్, సోషల్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు ఎన్.యండి. షరీఫ్, పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు ఎమ్మిగనూరు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు పూలమాలలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు.పార్టీలో శ్రమించి, నాయకత్వ లక్షణాలతో ముందడుగు వేస్తున్న ప్రతుల్ గారికి రాష్ట్ర స్థాయిలో బాధ్యతలు రావడం సంతృప్తికరమని నాయకులు అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో పార్టీ మరింత బలోపేతానికి ఆయన సేవలు అత్యంత ఉపయోగకరంగా నిలుస్తాయని వారు ఆకాంక్షించారు.

## కళలు,కళాకారులను ప్రోత్సహిద్దాం

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ప్రస్తుత సమాజంలో కళలు, కళాకారులను ప్రోత్సహిస్తూ, ఆదరించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి. రంగన్న తెలిపారు.అనంతరం ఎమ్మిగనూరు మండలంలోని గార్లదిన్నె గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ఈనెల 5 నుండి 10వ తేదీ వరకు యువకులకు డప్పు శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందినీ ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా కార్యవర్గ సభ్యులు జి రంగన్న, ఏపీ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు, ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి కే తిమ్మ గురుడు మాట్లాడుతూ కళ,కళ కోసం కాదు,కళ ప్రజల కోసమని కళా రంగం ద్వారా ప్రజలను చైతన్యం చేసే అద్భుతమైన ఆయుధమని వారు తెలిపారు. గతంలో ఆట పాట మాట మాట ద్వారా ప్రజల్లో పోరాటపటిమను పదును పెట్టారని వారు తెలిపారు. ,గ్రామీణ ప్రాంతాలలో పూర్వపు కాలంలో చెక్కభజన, కోలంట్లు,వివిధ నాటకాల ఉండేవని నేటి సమాజంలో అవి అంతరించిపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత సమాజంలో ఈ కళలకు పూర్వ వైభవం తీసుకురావడానికి నిత్యం ఏపీ ప్రజానాట్యమండలి కృషి చేస్తుందని సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డప్పు మాస్టర్ మాణిక్యం,బద్రి, మరియు గ్రామ యువకులు పాల్గొన్నారు.

## ఆదర్శంగా తెలంగాణ అభివృద్ధి

కామారెడ్డి: ముఖ్యమంత్రి రేంవత్ రెడ్డి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని ప్రభుత్వం సలహాదారు, మాజీమంత్రి షబ్బీర్ అలీ అన్నారు. తెలంగాన అభివృద్ధి ఇప్పుడు దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పనితీరు దేశానికి ఆదర్శమని, ఇతర రాష్ట్రాల వారు తెలంగాణను ఆధ్యయనం చేస్తున్నారని తెలిపారు. తెలంగాణలో అందిస్తున్న పథకాలు, ప్రధాని మోదీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో ఎందుకు లేవో సమాధానం చెప్పాలన్నారు. గాలి మాటలు చెప్పే వారికి గట్టి సమాధానం ఇవ్వాలని అన్నారు.

## యువత పారిశ్రామికవేత్తలుగా ఎదగడం శుభపరిణామం

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు జూన్ 5 గురువారం ఈ సందర్భంగా నిర్వాహకులకు ఆయన శు భాకాంక్షలు తెలియజేశారు అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... నియోజకవర్గ యువత పారిశ్రామికవేత్తలుగా ఎదగడం శు భపరిణామం అన్నారు. మాతృశ్రీ పేరిట మెడికల్ ఏజెన్సీ నిర్వహించడం గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా ఏజెన్సీ యాజమాన్యాన్ని అభినందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎలాంటి సహకారం కావాలన్నా అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలోకి వలసలు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు జూన్ 5 గురువారం నియోజకవర్గ టిడిపి లో వెల్లువెత్తుతున్నాయి. తాజాగా గోనెగండ్ల మండలం పెద్దమరివీడు గ్రామానికి చెందిన 80 కుటుంబాలు మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ మల్లయ్య మరియు టీడీపీ నేతలు బీటీ లక్ష్మన్న, చిన్న నాగరాజు గార్ల అధ్యర్వంలో టీడీపీ గూటికి చేరాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి వారికి పసుపు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

ఉత్తేజిత దినపత్రిక



# ఈ ఫుడ్స్ పిల్లలకి పెడితే ఎదుగుదల బాగుంటుందట..

ఎదిగే పిల్లలకి పోషకాహారం చాలా మంచిది. అప్పుడే వారు ఎదుగుదల బాగుంటుంది. అయితే, ఏ వయసులో ఏ ఫుడ్ పెట్టాలి. దీని వల్ల కలిగే లాభాలు ఏంటో పూర్తి వివరాలు ఏంటో తెలుసుకోండి.

పిల్లలు పెరిగేకొద్దీ వారు ఘనమైన ఆహారాన్ని బాగా నమిలి తినాలి. ఐదు సంవత్సరాల తర్వాత, వారి ఆహారంలో పిండి పదార్థాలు, పండ్లు, కూరగాయలు, ప్రోటీన్స్, పాలు, పాల పదార్థాలు ఇవ్వాలి. పిల్లల బ్రెయిన్‌కి ఆరోగ్యకరమైన కొవ్వులు, ఎముకలకి కాల్షియం, కూరగాయలు, అన్ని విటమిన్లు, ఖనిజాలు అవసరం. అందుకే వీటిని అందించాలి.

గుడ్లు.. గుడ్డులో 6 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. ఇది విటమిన్ డి, విటమిన్ బి12, ఐరన్ కూడా అందిస్తుంది. గుడ్లు పిల్లల బ్రెయిన్ డెవలప్‌మెంట్‌కి సాయపడే ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ కలిగి ఉంటాయి. ఫ్యాట్ పెరుగుతుందని భయపడాల్సిన అవసరం లేదు. సంతృప్త, ట్రాన్స్ ఫ్యాట్స్ గుడ్ల కంటే చెడు కొలెస్ట్రాల్‌ని పెంచుతాయి.

ఇది పిల్లలకి బెస్ట్ బ్రేక్‌ఫాస్ట్ అని చెప్పొచ్చు. అయితే, ఏడాది లోపు ఉన్నవారికి గుడ్లు వద్దని డాక్టర్స్ చెబుతుంటారు. అయితే, 2020 అమెరికన్ అకాడమీ ఆఫ్ అలర్జీ ఆస్తమా ఇమ్యునాలజీ పిల్లలకి సాలిడ్ ఫుడ్ ఇచ్చే టైమ్‌లో గుడ్లు ఇవ్వొచ్చు. దీని వల్ల ఫుడ్ అలర్జీలు నివారిస్తాయి.

స్వీట్ పొటాటో.. శిశువుకి 6 నెలల వయస్సు ఉన్నప్పుడు స్వీట్ పొటాటో ఇవ్వొచ్చు. 16 నెలల వయసులో కూడా వారు తినడానికి ఇష్టపడతారు. %ఖూణూ% ప్రకారం, విటమిన్ ఎ, ఫైబర్, పొటాషియంని తయారు చేయడానికి బాడీకి ఉపయోగపడే బీటా కెరోటిన్, పొటాషియం తగినంతగా తీసుకోవడం వల్ల ఫ్యూచర్‌లో పిల్లలని ఆరోగ్యంగా ఉంచడానికి సాయపడుతుంది. దీనిని ఉడకబెట్టి తినిపించడం మంచిది. ఎముకల్లో బలాన్ని పెంచడంలో సాయపడుతుంది. ఇందులో కాల్షియం, విటమిన్ డి పుష్కలంగా ఉంటాయి. ప్రకారం, 8 ఔన్స్ మొత్తం ఆవు పాలలో విటమిన్ ఫాస్పరస్, పొటాషియం ఎక్కువగా ఉంటాయి. 8 గ్రాముల ప్రోటీన్ కూడా ఉంటుంది. సంవత్సరంలోపు పిల్లలకు ఆవుపాలు ఇవ్వొద్దు. 2 సంవత్సరాల వయస్సు వరకూ పాలు ఇవ్వడం మంచిది. కానీ, సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం, రోజుకి 16 ఔన్సుల కంటే తక్కువగా ఉంచండి.పాలు తక్కువ మొత్తంలో ప్రోటీన్స్, తక్కువ స్థాయిలో విటమిన్స్, కాల్షియం, విటమిన్ డి వంటి ఖనిజాలను కూడా అందిస్తుంది. సోయా పాలలో ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయి. ఇందులో కాల్షియం, విటమిన్ డి పుష్కలంగా ఉంటుంది. ఇలాంటి ఫుడ్స్ పిల్లలకి పెట్టడం వల్ల పిల్లల ఎదుగుదలకి హెల్ప్ చేస్తాయి. అదే విధంగా, ఇలాంటి ఫుడ్స్ పెట్టే ముందు డాక్టర్ సలహాతో ఇవ్వడం మంచిది. దీని వల్ల పిల్లలకి ఎలాంటి సమస్యలు రాకుండా ఉంటాయి.

# ఆయాసం ఎక్కువగా వస్తుందా..?



క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ భారతదేశంలో మరణాలకు రెండవ ప్రధాన కారణం. దేశంలో కనీసం 50 మిలియన్ల మంది ప్రజలను క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ ప్రభావితం చేస్తుంది. ఇది ఊపిరితిత్తుల వాయుమార్గాలను (ట్యూబ్స్), ఊపిరితిత్తుల పరేన్చైమా (కణజాలం) ప్రభావితం చేసే వ్యాధి. ఇందులో ఊపిరితిత్తులు మనకు అవసరమైనంత గాలిని లోనికి తీసుకోలేవు. రెండు రకాలు ఉంటుంది.. ఎంఫెసీమా. ఇందులో ఊపిరితిత్తుల లోపలి కణజాలం క్షీణిస్తుంది.

2. క్రానిక్ బ్రాంకైటిస్. ఇందులో శ్వాసమార్గాలు చికాకుకు గురవుతాయి. వాపు లక్షణాలూ కనిపిస్తాయి. సీవోపీడీ బారినపడ్డ చాలామందిలో ఇవి రెండూ కలిసే ఉంటాయి. క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ రావడానికి.. స్మోకింగ్ ప్రధాన కారణం. సీవోపీడీ బాధితుల్లో సుమారు 25% మంది పొగతాగనివారే. ఇతరులు వదిలిన పొగను పీల్చటం కూడా సీవోపీడీకి దారితీయొచ్చు. వయసు, లింగ భేదం, చేసే పని, నివసించే చోటు వంటివీ దీనికి కారణాలు కావొచ్చు. ఇది మహిళల్లో, 40 ఏళ్లు పైబడినవారిలో ఎక్కువగా కనిపిస్తుంటుంది. రసాయనాల పొగలు, దుమ్ము వంటి వాటికి ఎక్కువకాలం ప్రభావితం కావటంతోనూ ముప్పు పెరగొచ్చు. గాలి కాలుష్యం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో నివసించేవారి ఊపిరితిత్తుల్లో ఎంఫెసీమా మాదిరి లక్షణాలు కనిపిస్తున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి.

ఈ లక్షణాల కనిపిస్తాయ్.. వల్ల వ్యక్తులకు ఊపిరి ఆడకపోవడం, ఊపిరితిత్తుల నుంచి శ్లేష్మం ఎక్కువగా ఉత్పత్తి అవ్వడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. మొదట్లో కాస్త కష్టమైన పనులు (వేగంగా నడవటం వంటివి) చేసినప్పుడు ఆయాసం వస్తుంటుంది. ఆ తర్వాత అలవాటులేని పనులు (మెట్లు ఎక్కటం వంటివి) చేసినప్పుడు శ్వాస కష్టమైపోతుంటుంది. అనంతరం చిన్న చిన్న పనులు, రోజువారీ పనులు (స్నానం, తల దువ్వుకోవటం వంటివి) చేసుకోవాలన్నా ఆయాసం వేధిస్తుంది. చాలామంది వయస్సు మీద పడిన తర్వాత.. సమస్య ఎదురవుతుంది. ఈ లక్షణాలను ఆస్తమాగా అనుకుని నిర్లక్ష్యం చేస్తారు. సీవోపీడీలో ముఖ్యమైన లక్షణం దగ్గు. కళ్లె కూడా పడుతుంది. నిర్ధరణ.. సీవోపీడీ నిర్ధరణకు ప్రధాన పరీక్ష స్పైరోమెట్రీ. ఇందులో ఒక గొట్టంలోకి గాలిని ఊదాల్సి ఉంటుంది. దీంతో ఊపిరితిత్తుల సామర్థ్యం బయటపడుతుంది. కొందరికి ఎక్స్‌రే, స్కానింగ్, రక్త పరీక్షల వంటివీ అవసరమవ్వచ్చు. జబ్బు తీవ్రతను గుర్తించటానికివి ఉపయోగపడతాయి. చికిత్స.. సీవోపీడీని నయం చేసే చికిత్సలేవీ లేవు. కానీ జబ్బు త్వరగా ముదరకుండా చూసుకోవచ్చు. శ్వాస మార్గాలను విప్పార్చే, వాపు ప్రక్రియను తగ్గించే మందులతో శ్వాస తీసుకోవటం తేలికవుతుంది. పనులు హాయిగా చేసుకోవటానికి వీలవుతుంది. సమస్య తీవ్రమైనవారికి ఆక్సిజన్ చికిత్స అవసరం.

# శీతాకాలం దుంప కూరగాయల తింటే..















శీతాకాలం ఇమ్యూనిటీని బలంగా ఉంచుకోవడానికి.. కొన్ని దుంప కూరలు మన డైట్‌లో చేర్చుకోవాలని నిపుణులు చెబుతున్నారు. శీతాకాలం ఈ దుంప కూరగాయుల తింటే.. ఇమ్యూనిటీ పెరుగుతుంది, అనారోగ్యాలకు చెక్ పడుతుంది..! దుంప కూరలు అనగానే మనకు ముందుగా బంగాళదుంపే గుర్తొస్తుంది. ఆలానూ కాదు.. దుంప కూరల ఫ్యామిలీలో చాలానే కూరగాలు ఉన్నాయి. దుంప కూరలు అంటే మొక్క అడుగుభాగంలో భూగర్భంలో పెరిగేవి. ఉల్లిపాయలు, సెలెరీ రూట్, బీట్రూట్, క్యారెట్లు, పార్స్నీ, చిలగడదుంపలు, బంగాళదుంపలు ,అల్లం, పసుపు ఈ లిస్టోకి వస్తాయి. దుంపలు భూభాగంలో ఉండి.. మిగిలిన మొక్కకు ఆహారం ఇవ్వడానికి నీరు, పోషకాలు గ్రహిస్తాయి. ఈ దుంప కూరలు మనం తీసుకున్నప్పుడు.. ఆ పోషకాలు మన శరీరానికి అందుతాయి. దుంప కూరల్లో మన శరీరానికి అవసరమైన విటమిన్లు, మినరల్స్, డైటరీ ఫైబర్ అధికంగా ఉంటుంది. ఈ పోషకాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. శీతాకాలం అనారోగ్యాల నుంచి రక్షణ పొందడానికి ఈ కూరగాయలు సహాయపడతాయి. దుంప కూరగాయల్లోని యాంటీఆక్సిడెంట్లు.. రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. శీతాకాలం ఎక్కువగా ఎటాక్ చేసే ఇన్ఫెక్షన్లు, జలుబు, ఫ్లూ వంటి అనారోగ్యాల నుంచి మనల్ని కాపాడతాయి. శీతాకాలం మన డైట్ ఎలాంటి దుంప కూరలు చేర్చుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.

క్యారెట్.. క్యారెట్‌లో ఎ, సి, కె, బి విటమిన్లు, ఐరన్, క్యాల్షియం, పొటాషియం వంటి పోషకాలు ఉంటాయి. క్యారెట్‌లో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. క్యారెట్‌లోని బీటా కెరోటిన్ కంటి చూపును ప్రోత్సహిస్తుంది. విటమిన్ సి రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది, ఇన్ఫెక్షన్ల నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. ఫైబర్ జీర్ణక్రియకు మేలు చేస్తుంది. క్యారెట్‌లోని విటమిన్ సి, బీటాకెరోటిన్ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడమే కాకుండా మెరిసేలా చేస్తాయి.

చిలగడదుంప.. చిలగడ దుంపల్లో బీటా–కెరొటిన్, విటమిన్–ఈ, సి, బి–6, పొటాషియం, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. ఇందులో ఉండే కెరొటినాయిడ్స్, విటమిన్ ఏ వంటివి కంటిచూపుని మెరుగుపరుస్తాయి. వ్యాధినిరోధక శక్తి పెంపొందిస్తాయి. యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్‌తో పోరాడి వృద్ధాప్య ఛాయల్నీ తగ్గిస్తాయి. దీనిలోని పోషకాలు రోగ నిరోధక వ్యవస్థకు కీలకమైన తెల్లరక్తకణాల ఉత్పత్తికి సాయపడతాయి.

టర్నిప్స్.. టర్నిప్‌లలో కేలరీలు తక్కువగా ఉంటాయి, ఫైబర్, విటమిన్ సి, పొటాషియం వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి జీర్ణక్రియలో సహాయపడతాయి, రోగనిరోధక శక్తిని పెంచుతాయి, శరీరంలో మంటను తగ్గించడానికి సహాయపడతాయి. బరువు తగ్గాలనుకునేవారు.. వారి డైట్‌లో ఇవి కచ్చితంగా చేర్చుకోవాలి. పార్స్నిప్స్‌లో ఫైబర్, విటమిన్ సి, కె అధికంగా ఉంటాయి. ఫోలేట్ వంటి పోషకాలు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి, రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి, కంటి చూపును మెరుగుపరుస్తాయి. బీట్‌రూట్.. బీట్‌రూట్‌లో నైట్రేట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎక్కువ సమయం పాటు శక్తినిస్తాయి. ఈ దుంపలో ఐరన్ ఎక్కువ మోతాదులో ఉంటుంది. ఇది రక్త హీనత రాకుండా చూస్తుంది. బీట్‌రూట్ రసం చక్కటి డిటాక్స్‌లా పనిచేస్తుంది. కడుపు లోని ఆమ్లాలను క్రమబద్ధీకరించి జీర్ణక్రియ సాఫీగా సాగేలా చూస్తుంది.

# చలిలోనూ చర్మం మెరుస్తుంది

చలికాలంలో చర్మ సౌందర్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం. కానీ, ఈ టైమ్‌లోనే ఎక్కువ చర్మ సమస్యలు వస్తుంటాయి. అవి రాకుండా ఉండాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. వీటి వల్ల చర్మ సమస్యలు చాలా వరకూ దూరమవుతాయి. చలికాలంలో చర్మ సమస్యలు ఎక్కువగా ఉంటాయి. మన చర్మం ముందులా ఆరోగ్యంగా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. చలికాలంలో పగుళ్ళు ఏర్పడతాయి. సబ్బుతో క్లీన్ చేసిన వెంటనే తెల్లగా తేలుతుంది. ముఖ్యంగా పెదాలు, అరచేతులు, పాదాల పగుళ్ళు ఏర్పడతాయి. కాబట్టి, చలికాలం మొదలవ్వగానే చర్మ సంరక్షణపై ఎక్కువ కేర్ తీసుకుంటే చర్మ పగుళ్ళు ఉండవు. అందుకోసం చర్మాన్ని కాపాడేందుకు కొన్ని టిప్స్ ఉన్నాయి.



పగిలిన పెదాలు.. చలికాలంలో నీరు ఎక్కువగా తాగాలి. అప్పుడే పెదాల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ఎందుకంటే, మీ పెదాల చుట్టూ ఉన్న స్కిన్ డ్రైగా మారి పగిలిపోతుంది. ఇలాంటప్పుడు మీరు లిప్ స్క్రబ్‌లా వాడాలి. తర్వాత కావాలంటే లిప్‌స్టిక్ వేసుకోవచ్చు. స్క్రబ్ చేయకుండా లిప్‌స్టిక్ వేస్తే పెదాల దెబ్బతింటాయి. చలికాలంలో ముఖం డ్రైగా మారి మృతకణాలు పెరుగుతాయి. ఇలా కాకుండా ఉండాలంటే మాయిశ్చరైజర్‌ని రెగ్యులర్‌గా అప్లై చేయాలి. మీ చర్మ రకాన్ని బట్టి మాయిశ్చరైజింగ్ మాయిశ్చరైజర్‌ని వాడితే మీ చర్మం హైడ్రేటేడ్‌గా ఉండి పొడిగా మారదు. మిగతా సమయాల్లో కంటే ఈ టైమ్‌లో చాలా మంది వేడి నీటితో స్నానం చేస్తారు. కానీ, ఇలా ఎక్కువగా చలి నీటితో స్నానం చేస్తే చర్మం పొడిబారడమే కాకుండా చర్మ సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని. ఎందుకంటే, వేడి నీరు సహజ సిద్ధమైన నూనెని తగ్గిస్తుంది. దీని వల్ల చర్మంలో తేమ స్థాయి మునుపటిలా ఉండదు. ఇది మీ చర్మాన్ని కఠినంగా మారుస్తుందని చెప్పొచ్చు. చలికాలంలో మీ ముఖం, చేతులు మాత్రమే కాకుండా అరచేతులపై ఉన్న చర్మం కూడా ఊడిపోతుంది. ముఖ్యంగా కొంతమందికి అరచేతి చర్మం ముడతలు పడుతుంది. కాబట్టి, మీ చర్మాన్ని మృదువుగా ఉంచేందుకు హ్యాండ్ క్రీమ్ అప్లై చేయండి. ఇందుకోసం స్కిన్ స్పెషలిస్ట్‌ని కన్సల్ట్ చేయాలి. మాయిశ్చరైజర్.. చలికాలంలో చర్మ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, మీకు మాయిశ్చరైజర్ కూడా అవసరమే. కాబట్టి స్నానం చేసిన తర్వాత, ఫేస్ వాష్ వాడాక చర్మానికి మాయిశ్చరైజర్ అప్లై చేయడం మర్చిపోవద్దు. మీ చేతులని టవల్‌తో క్లీన్ చేయండి. తర్వాత ఫేస్ సీరమ్, మాయిశ్చరైజర్, బాడీ లోషన్ రాయాలి.



# మైక్రోవేవ్‌లో వేడి కూడా చేయెద్దు



ఈ రోజుల్లో మైక్రోవేవ్ అవెన్ దాదాపు అందరి ఇంట్లోనూ ఉంటుంది. ఫుడ్ వేడి చేయడానికి, బేకింగ్, గ్రిల్ చేయడానికి, కొన్ని ఫుడ్స్ వండటానికి దీన్ని వాడుతుంటారు. మైక్రోవేవ్ అవెన్ వంట చాలా ఈజీగా అయిపోతుంది, మన టైమ్ కూడా సేవ్ చేస్తుంది. దీంతో చాలా మంది దీన్ని వాడుతున్నారు. అయితే, కొన్ని రకాల ఫుడ్స్ మైక్రోవేవ్ అవెన్‌లో వండకూడదని నిపుణులు అంటున్నారు.

ఫ్రీజ్ చేసిన మాంసం.. మనలో చాలామంది మాంసాహారాన్ని ఫ్రీజర్‌లో స్టోర్ చేసుకుంటూ ఉంటారు. అయితే ఇలాంటి చల్లటి పదార్థాల్ని అవెన్‌లో పెట్టి వేడిచేసుకోవడం, వండుకోవడం.. వంటివి చేస్తే అవి పదార్థాన్ని సమానంగా వేడి చేయలేవు. అక్కడక్కడా చల్లదనం అలాగే ఉండిపోతుంది. ఆ ప్రదేశంలో బ్యాక్టీరియా వృద్ధి చెందు తుంది. ఇది అనారోగ్యాల ముప్పును పెంచుతుంది. అలాగని గది ఉష్ణోగ్రత వద్ద ఉన్న మాంసాహారాన్ని అవెన్ కంటే స్టౌ మీదే వండుకోవడం వల్ల అందులోని పోషకాలు అంతగా తగ్గవని నిపుణులు అంటున్నారు.




అన్నం వండొద్దు.. అవెన్‌లో అన్నాన్ని వండితే.. అందులోని అనే బ్యాక్టీరియా అన్నాన్ని విషపూరితం చేసే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. దీని కారణంగా.. అజీర్తి, ఇతర జీర్ణ సంబంధిత సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉంది. మిగిలిపోయిన అన్నాన్ని కూడా మైక్రోవేవ్‌లో వేడి చేయడం మంచిది కాదని నిపుణులు అంటున్నారు.






ప్రాసెస్ చేసిన మంసం. ప్రాసెస్ చేసిన మాంసం మైక్రోవేవ్ అవెన్ రేడియేషన్‌కి గురైనప్పుడు కొలెస్ట్రాల్ ఆక్సిడేషన్ ప్రొడక్ట్స్ గా రూపాంతరం చెందుతుంది. ఈ తరహా కొవ్వులు కరొనరీ ఆర్టరీ డిసీజ్ కు దారితీస్తాయి. దీంతో గుండె ఆరోగ్యం దెబ్బతింటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పుట్టగొడుగులు వద్దు.. పుట్టగొడుగలను మైక్రోవేవ్‌లో వండినా, ఉడికించినా, వేడి చేసినా దానిలో పోషకాలు నాశనం అవుతాయి. మైక్రోవేవ్‌లోని ఎలక్ట్రోమ్యాగ్నెటిక్ రేడియేషన్ కారణంగా పుట్టగొడుగుల్లోని పోషకాలు పోతాయి. కోడిగుడ్లను తక్కువ సమయంలో ఉడికించడానికి కొంతమంది అవెన్ వాడుతుంటారు. మైక్రోవేవ్‌లో గుడ్లను ఎక్కువ ఉష్ణోగ్రతలో ఉడికిస్తారు. ఇలా చేస్తే.. అందులోని కీలక పోషకాలు పోతాయి.







# గొడవలు రావడానికి ఇవే 4 ప్రధాన కారణాలు..

కపుల్స్ మధ్య చిన్నా, పెద్ద గొడవలు అవుతూనే ఉంటాయి. వీటిని ఎలా సాల్వ్ చేయాలో ముందు నుంచే ఆలోచించాలి. లేకపోతే ఈ గొడవలే చినికి చినికి గాలివానలా మారి విడాకుల వరకూ వెళ్తున్నాయి. అలా కాకుండా ఉండాలంటే వచ్చే సమస్యలు ఏంటి? వాటిని ఎలా పరిష్కరించాలో తెలుసుకుందాం. మాటలనడం.. గొడవలు అయినప్పుడు ఒకరినొకరు మాటలనుకోవడం చాలా కామన్. ఒకరు అంటుంటే మరొకరు ఆ మాటలు తీసుకోకుండా మరికొన్ని అంటారు. ఇవన్నీ అగ్గి రాజేసినట్టు గొడవ పెద్దదవ్వడానికి కారణమవుతుంది. అలా కాకుండా ఉండాలంటే ఒకరు మాటలన్నప్పుడు మౌనంగా ఉండడం, వాదన తగ్గించడం మంచిది. అర్థం చేసుకోకపోవడం.. చాలా గొడవలకి కారణం అర్థం చేసుకోకపోవడం. భార్య ఏం ఆలోచిస్తుందో భర్త ఆలోచించడు. భర్త ఏమనుకుంటున్నాడో భార్య ఆలోచించదు. దీంతో ఇద్దరి ఆలోచనలు వేరు. అది అర్థం కాకనే గొడవలు జరుగుతాయి. కాబట్టి, ఎదుటివారు ఏం చెబుతున్నారో అర్థం చేసుకవడం ముఖ్యం.

పోల్చడం.. ఇది కూడా గొడవలకి పెద్ద కారణమే. దంపతుల్లో ఎవరో ఒకరు తమ పార్టనర్‌ని పొరుగువారితో పోల్చడం మంచిది. ప్రతి ఒక్కరూ కూడా ప్రత్యేకమే. ప్రతి ఒక్కరిలో ఒక్కో రకమైన లక్షణాలు ఉంటాయని గ్రహించి ముందుగా ఒకరినొకరు పోల్చుకోవడం మానేయండి.

బ్లాక్ మెయిలింగ్.. బ్లాక్ మెయిలింగ్ కూడా సంబంధాల్లో చిచ్చుపెట్టడానికి ప్రధాన కారణం. అది ప్రేమైనా ఏ రకమైనా బంధమైనా బ్లాక్ మెయిల్ చేయడం వల్ల రిలేషన్ షిప్‌లో గొడవలకి ప్రధాన కారణం. కాబట్టి, ఎప్పుడు కూడా అలా కాకుండా ప్రేమగా ట్రీట్ చేయడం మంచిది.



# వృద్ధుడనే కనికరం లేకుండా ఏఎస్ఐ దాష్టీకం..



నిర్మల్: ఖానాపూర్ మండలంలోని పాత ఎల్లాపూర్ గ్రామపంచా యతీ పరిధిలో షాకింగ్ సంగటన ఒకటి వెలుగు చూసింది. భూభారతి సదస్సులో భాగంగా.. ఎమ్మార్వో ఆఫీసులో తన భూమి సమస్య విన్నవించుకోవడం కోసం వెళ్లిన ఓ వృద్ధ రైతుపై ఏఎస్ఐ జాలి దయ లేకుండా ప్రవర్తించాడు. వృద్ధుడనే కనికరం లేకుండా రైతు చేయి పట్టుకుని బయటకు లాక్కెళ్లాడు. రైతు అల్లేపు వెంకటి తన భూమి సమస్య గురించి ఎమ్మార్వోతో మాట్లాడుతుంటే అటుగా వచ్చిన ఏఎస్ఐ.. ఏమాత్రం కనికరం లేకుండా వృద్ధ రైతును ఈడ్చుకెళ్లి బయటకు నెట్టేశాడు. ఈ ఘటనపై పోలీస్ శాఖ సీరియస్ అయ్యింది. ఇప్పటికే ఏఎస్ఐ రాంచందర్‌ను సస్పెండ్ చేశారు. కాగా ఈ ఘటనపై రైతు స్పందించారు. తన భూమి సమస్యను పరిష్కరించుకోవడం కోసం ఎమ్మార్వో ఆఫీసుకి వెళ్లి.. అధికారులతో మాట్లాడుతున్న సమయంలో తనను పోలీస్ గుంజుకొని వెళ్లి బయట పడేశాడని చెప్పాడు. తన వయసు 90ఏళ్లు.. తన పట్ల ఇంత ఘోరంగా ప్రవర్తించడం అవసరమా అని ఆవేదన వ్యక్తం చేశాడు. అసలు తానేం చేయలేదని ఎమ్మార్వోతో మాట్లాడి వెనక్కి వస్తుంటే పోలీస్ తనను గట్టిగా పట్టుకుని లాగాడని చెప్పుకొచ్చాడు. సదరు పోలీసు అధికారి మీద తనకు విపరీతమైన కోపం వచ్చిందని.. కట్టెతో ఒక్కటి వేద్దామని అనుకున్నానని కానీ అక్కడ ఉన్నవాళ్లంతా వారించడంతో ఆగిపోయానని చెప్పుకొచ్చాడు. తన భూమిలో నుండి అర ఎకరం భూమిని అక్రమంగా పట్టా చేయించుకున్నారని చెప్పారు. ఎమ్మార్వో ఆఫీసులో అధికారులు ఏం అనలేదని.. కేవలం పోలీసులు మాత్రమే బయటకు పంపించేశారని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ వార్తలపై జిల్లా ఇంఛార్జ్ మంత్రి సీతక్క స్పందించారు. వృద్ధ రైతు పట్ల అనుచితంగా ప్రవర్తించిన ఏఎస్ఐని సస్పెండ్ చేయాల్సిందిగా ఆదేశించారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ చర్యలు తీసుకున్నారు.

# ఆ ఊరి బొడ్రాయి వద్ద.. గ్రామస్తులంతా అక్కడికే..

తెలంగాణ: కాకతీయుల చరిత్రకు సాక్ష్యంగా.. ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలోని అనాసాగరంలో కొత్త శాసనం బయటపడింది. ఇది కాకతీయ గణపతిదేవుని కాలం నాటి రేచర్ల రెడ్డిరాజుల దానశాసనం. కట్టా శ్రీనివాస్ గుర్తించి.. తెలుగు లిపిలో ఉన్న ఈ శాసనాన్ని చదివారు. దీనిపై శివలింగం, సూర్యచంద్ర చిహ్నాలు ఉన్నాయి. నాలుగు అడుగుల పొడవున్న ఈ రాతిబండ ఆనాటి పాలన, దానధర్మాలు, సామాజిక జీవనంపై విలువైన సమాచారం అందిస్తుందన్నారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.

తెలంగాణ చరిత్రలో కాకతీయుల ప్రాధాన్యత ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. వారి శాసనాలు కేవలం వరంగల్ జిల్లాలోనే కాకుండా.. ఖమ్మం వంటి ఇతర ప్రాంతాల్లోనూ లభ్యమయ్యాయి. ఈ ఆధారాలు కాకతీయ సామ్రాజ్యం తెలంగాణ అంతటా విస్తరించిందని స్పష్టం చేస్తున్నాయి. ముఖ్యంగా.. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి ప్రాంతం కాకతీయుల పాలనకు సంబంధించిన అనేక శాసనాలకు నిలయంగా ఉంది. ఈ ప్రాంతంలో ఇప్పటికే పలు పురావస్తు ఆధారాలు బయల్పడ్డాయి. తాజాగా.. నేలకొండపల్లి సమీపంలోని అనాసాగరంలో మరో కొత్త కాకతీయ శాసనం వెలుగులోకి వచ్చింది. ఇది ఈ ప్రాంత చారిత్రక ప్రాధాన్యతను మరింత పెంచింది.

**అనాసాగరంలో అద్భుత ఆవిష్కరణ..**

ఖమ్మం జిల్లా.. నేలకొండపల్లి మండలంలోని అనాసాగరంలో, పాతబొడ్రాయి ఏరియాలోని రావిచెట్టు సెంటర్‌లో కాకతీయ కాలం నాటి శాసనం కనుగొనబడింది. ఇది నేలకొండపల్లి చరిత్రకు ఒక అద్భుతమైన కలికితురాయిగా నిలుస్తోంది. నాలుగు అడుగుల పొడవు, అడుగు మందంతో ఉన్న నాలుగు ముఖాల నల్లరాతి బండపై ఈ శాసనం చెక్కబడింది. ఒకవైపున 19 పంక్తుల్లో, తెలుగు లిపిలో, తెలుగు భాషలో చెక్కబడిన ఈ అరుదైన శాసనాన్ని కొత్త తెలంగాణ చరిత్ర బృందం కో-కన్వీనర్ కట్టా శ్రీనివాస్ గుర్తించి చదివారు.

శాసనంపై శివలింగం.. దానికి ఇరువైపులా సూర్యచంద్రుల చిహ్నాలు చెక్కబడి ఉన్నాయి. ఇది ఆనాటి మతపరమైన ఆచారాలు, ఖగోళ విశ్వాసాలను తెలియజేస్తుంది. ఈ శాసనం కాకతీయ గణపతిదేవుని కాలం నాటి రేచర్ల రెడ్డిరాజుల దానశాసనంగా గుర్తించబడింది. దేవాలయాలు కాలగమనంలో కనుమరుగు అయినా.. ఈ దానశాసనం మాత్రం చెక్కుచెదరక మిగిలింది. ఇది అనాసాగరం గ్రామంతో పాటు, చుట్టుపక్కల ప్రాంతాల్లో కాకతీయుల పరిపాలన, వారి దానధర్మాలు, ఆనాటి సామాజిక-ఆర్థిక పరిస్థితులపై మరింత లోతైన అవగాహనను అందిస్తుంది.

నేలకొండపల్లి చరిత్ర పూర్వం నుండి ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంది. ఇక్కడ బౌద్ధ మత అవశేషాలు, శాతవాహనుల కాలం నాటి నిర్మాణాలు, పలు దేవాలయాల శిథిలాలు లభ్యం అయ్యాయి. కాకతీయుల కాలానికి చెందిన అనేక శాసనాలు కూడా ఇక్కడ బయల్పడ్డాయి. ఈ ప్రాంతం ఒకప్పుడు ప్రముఖ వాణిజ్య కేంద్రంగా, మతపరమైన కూడలిగా విలసిల్లింది. గతంలో లభ్యమైన శాసనాలు కాకతీయుల పాలనా విధానాలు.. పరిపాలనలో నేలకొండపల్లి ప్రాధాన్యత.. ఆనాటి సామాజిక జీవనంపై విలువైన సమాచారాన్ని అందించాయి. కొత్తగా దొరికిన ఈ శాసనం.. ఆనాటి రాజులు ప్రజల శ్రేయస్సు కోసం చేసిన దానధర్మాలను, ముఖ్యంగా దేవాలయాలకు, భూములకు సంబంధించిన వివరాలను వెల్లడించే అవకాశం ఉంది.

ఈ ఆవిష్కరణ పట్ల స్థానిక గ్రామ పెద్దలు, గ్రామస్తులు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. వందలాది ఏళ్ల నుంచి తమ గ్రామం ఉనికిలో ఉన్నదని, ఈ శాసనం తమ గ్రామం ప్రాచీనతకు నిదర్శనమని వారు తెలిపారు. ఈ శాసనాన్ని చూడటానికి స్థానికులతో పాటు, చరిత్ర పరిశోధకులు, పురావస్తు శాస్త్రవేత్తలు కూడా ఆసక్తి కనబరుస్తున్నారు. ఇలాంటి శాసనాలు చరిత్రకు నిశ్శబ్ద సాక్ష్యాలుగా నిలుస్తాయి, గత వైభవాన్ని నేటి తరానికి పరిచయం చేస్తాయి. పురావస్తు శాఖ ఈ శాసనాన్ని పరిరక్షించి, మరింత పరిశోధన జరపడంద్వారా తెలంగాణ చరిత్రకు మరిన్ని విలువైన విషయాలు వెలుగులోకి వస్తాయి.

# పాడి రైతులకు ఇక పండగే

## లబ్ధిదారుడైన ప్రతి పాడి రైతుకు రెండు గేదెలు అందజేయాలని అధికారులకు సూచించారు



తెలంగాణ: పాడి రైతుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం 'ఇందిరా డెయిరీ' పథకాన్ని ప్రారంభించనుంది. ఈ పథకం ద్వారా ప్రతి లబ్ధిదారుడికి రెండు గేదెలను ఉచితంగా అందజేయనున్నారు. భూమి లేని నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఐదు నెలల్లో నియోజకవర్గంలో పథకం అమలు పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఈ పథకం పాడి రైతుల ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుందని ఆయన అన్నారు.

తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుంది. వారి కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు రుణమాఫీ, రైతు భరోసా, సన్నాలకు 500 రూపాయల బోనస్, పంటలకు మద్దతు ధర వంటి పథకాలను అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా తెలంగాణ సర్కార్ మరో కొత్త పథకాన్ని తీసుకువచ్చింది. ఈ పథకం ద్వారా పాడి రైతులకు చాలా మేలు జరుగుతుంది అంటున్నారు.

తెలంగాణ రాష్ట్రంలోని పాడి రైతులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శుభవార్త చెప్పారు. ఇందిరా డెయిరీ పథకం కింద ప్రతి లబ్ధిదారుడికి రెండు గేదెలు ఇవ్వనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈక్రమంలో మంగళవారం మధిర క్యాంప్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఈ పథకం అమలు తీరుపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి కీలక ప్రకటన చేశారు. ఇందిరా డెయిరీ పథకంలో భాగంగా లబ్ధిదారుడైన ప్రతి పాడి రైతుకు రెండు గేదెలు అందజేయాలని అధికారులకు సూచించారు. ఇందుకోసం లబ్ధిదారులు.. ఎలాంటి నగదు చెల్లించాల్సిన అవసరం లేదని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

అలానే ఇందిరా డెయిరీ పథకం వర్తించాలంటే.. భూమి ఉండాలన్న నిబంధన ఏదీ లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అంతేకాక, గేదెలు లేని వారికి ఇందిరా డెయిరీ పథకంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు. ఈ పథకం ప్రధాన ఉద్దేశం.. పాడి రైతుల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడమే కాక.. వారి జీవనోపాధిని మెరుగుపరచడం అన్నారు. ఇందుకు తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అని భట్టి తెలిపారు.

ఈ సమీక్ష సమావేశంలో భాగంగా భట్టి విక్రమార్క.. అధికారులతో పథకం అమలు, లబ్ధిదారుల ఎంపికకు పాటించాల్సిన నియమాలు.. అలానే వారికి పంపిణీ చేసే గేదెలు వంటి అంశాలపై క్షుణ్ణంగా చర్చించారు. మరో ఐదు నెలల లోపు నియోజకవర్గం మొత్తం ఇందిరా డెయిరీ పథకం అమలు కావాలని భట్టి సూచించారు. ఇందుకు సంబంధించిన పనులు వేగవంతం చేయాలని తెలిపారు. దీనిలో భాగంగా లబ్ధిదారులకు పంపిణీ చేసే గేదెల కొనుగోలు కోసం.. అధిక సంఖ్యలో అధికారుల బృందాలు ఏర్పాటు చేయాలని భట్టి విక్రమార్క కలెక్టర్‌ను ఆదేశించారు.

అలానే లబ్ధిదారులకు పంపిణీ చేసే గేదెలకు అవసరమైన పచ్చి గడ్డి, ఎండు గడ్డి వివరాలపై కూడా ఆయన ఆరా తీశారు. ఈ పథకాన్ని పారదర్శకంగా.. సమర్ధవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరా డెయిరీ పథకం.. పాడి రైతులకు ఆదాయ కల్పనతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఉపయోగపడుతుందని భట్టి చెప్పుకొచ్చారు.

# హైదరాబాద్ శివారులో సూట్‌కేసులో పెట్టి..

హైదరాబాద్: బాచుపల్లిలో, రెడ్డీస్ ల్యాబ్ సమీపంలో ఒక ట్రావెల్ బ్యాగ్‌లో గుర్తుతెలియని మహిళ మృతదేహం దొరికింది. దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతురాలి వయస్సు 25-30 ఏళ్లు ఉంటుందని పోలీసులు అంచనా. బాలానగర్ డీసీపీ ఘటనాస్థలాన్ని పరిశీలించి, మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి పంపించారు. హత్య కోణంలో దర్యాప్తు జరుగుతోంది. సీసీటీవీ ఫుటేజ్, మిస్సింగ్ కేసుల పరిశీలన, వేలిముద్రల విశ్లేషణ ద్వారా పోలీసులు కేసును ఛేదించే ప్రయత్నంలో ఉన్నారు.

హైదరాబాద్ నగరం మరోసారి ఒక దారుణ ఘటనతో ఉలిక్కిపడింది. బాచుపల్లి ప్రాంతంలో ఒక ట్రావెల్ బ్యాగ్‌లో గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం కావడంతో స్థానికంగా, పోలీసు వర్గాల్లో కలకలం రేగింది. ఈ సంఘటన నగరంలో పెరుగుతున్న నేరాల పట్ల తీవ్ర ఆందోళనను రేకెత్తిస్తోంది. వివరాల్లోకి వెళ్తే.. బాచుపల్లిలోని రెడ్డీస్ ల్యాబ్ ప్రహరీ గోడను ఆనుకుని ఉన్న ఒక ఖాళీ స్థలంలో అనుమానాస్పదంగా ఒక సూట్‌కేసు పడి ఉంది. ఆ సూట్‌కేసు నుంచి తీవ్రమైన దుర్వాసన రావడంతో స్థానికులు వెంటనే అప్రమత్తమై పోలీసులకు సమాచారం అందించారు. బుధవారం ఉదయం ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు, సూట్‌కేసును తెరచి చూడగా అందులో ఒక మహిళ మృతదేహం కనిపించింది.

మృతురాలు మెరూన్ రంగులో ఉన్న చుడీదార్ ధరించి ఉంది. ఆమె వయసు సుమారు 25 నుండి 30 ఏళ్ల మధ్య ఉంటుందని పోలీసులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న బాలానగర్ డీసీపీ సురేశ్‌కుమార్, ఇతర ఉన్నతాధికారులు వెంటనే ఘటనాస్థలాన్ని సందర్శించి క్షుణ్ణంగా పరిశీలించారు. ఆధారాల సేకరణ కోసం క్లూస్ టీంని, డాగ్ స్క్వాడ్‌ను కూడా రంగంలోకి దించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా మృతికి గల కారణాలు, సమయం వంటి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తును ముమ్మరం చేశారు. ఇది కచ్చితంగా హత్యే అనే కోణంలో విచారణ జరుపుతున్నారు. మృతదేహం లభించిన తీరు, సూట్‌కేసులో పడేసిన విధానం బట్టి చూస్తే.. హంతకులు నేరాన్ని దాచడానికి ప్రయత్నించినట్లు స్పష్టమవుతోంది. సంఘటనా స్థలం పరిసరాల్లోని సీసీటీవీ ఫుటేజ్‌లను పోలీసులు పరిశీలిస్తున్నారు. సమీప ప్రాంతాల్లో గత కొన్ని రోజులుగా మిస్సింగ్ కేసులు ఏమైనా నమోదయ్యాయా అని ఆరా తీస్తున్నారు.

అంతేకాకుండా.. మృతురాలిని గుర్తించేందుకు వివిధ మార్గాలను అన్వేషిస్తున్నారు. ఆమె వేలిముద్రలను సేకరించి, రాష్ట్రంలోని వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన మిస్సింగ్ కేసులతో సరిపోల్చే ప్రయత్నం చేస్తున్నారు. కాల్ డేటా రికార్డులను కూడా పరిశీలించే అవకాశం ఉంది. ఈ ఘటనలో ఏదైనా వ్యక్తిగత కక్షలు, ఆర్థిక లావాదేవీలు లేదా ఇతర కారణాలు ఉన్నాయా అనే కోణంలోనూ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

త్వరలోనే ఈ కేసు మిస్టరీని ఛేదిస్తామని పోలీసులు చెబుతున్నారు. ఇలాంటి సంఘటనలు నగర భద్రతకు సవాలు విసురుతున్నాయని, ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. అంతే కాకుండా.. మీ ఏరియాల్లో చాలా కాలంగా వదిలేసిన వస్తువులు, రద్దీ ప్రాంతంలో సూట్ కేసులు లాంటివి కనిపిస్తే.. పోలీసులకు ఫిర్యాదు చేయాలని ప్రజలకు పోలీసులు సూచించారు.



# అంగన్వాడీల్లో ఎగ్ బిర్యానీ..

తెలంగాణ: అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇకపై పిల్లలకు వారానికి ఒకటి లేదా రెండుసార్లు ఎగ్ బిర్యానీ వడ్డించనున్నారు. అంతేకాకుండా, గర్భిణులు, బాలింతల సౌకర్యార్థం బెంచీలు ఏర్పాటు చేయనున్నారు. అంగన్‌వాడీ టీచర్లకు కొత్త మొబైల్ ఫోన్లు ఇవ్వనుండగా, బడి గంట తరహాలో బెల్స్ విధానం ప్రవేశపెట్టనున్నారు. త్వరలోనే 14 వేల ఖాళీలను భర్తీ చేస్తామని మంత్రి సీతక్క తెలిపారు. నాసిరకం సరుకులు సరఫరా చేసే వారిని బ్లాక్ లిస్టులో పెడతామని ఆమె హెచ్చరించారు.

తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కీలక ప్రకటన చేశారు. ఇకపై అంగన్వాడీల్లో వారానికి ఒకటి, రెండు సార్లు ఎగ్ బిర్యానీ వడ్డించేలా మెనూలో మార్పులు చేయబోతున్నట్లు ప్రకటించారు. అలానే అంగన్వాడీల ద్వారా చిన్నారులకు అందిస్తున్న ఆహారపదార్థాలను మరింత రుచికరంగా మారుస్తామని తెలిపారు. హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని తెలంగాణ గ్రామీణాభివద్ధి సంస్థలో బుధవారం నాడు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మేథోమధన సదస్సులో సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె పలు అంశాలపై చర్చించడమే కాక కీలక ప్రకటనలు చేశారు. ఆ వివరాలు..

చిన్నారుల్లో పోషకాహార లోపం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని.. వారికి అంగన్వాడీల ద్వారా అందిస్తున్న విద్య, ఆరోగ్య భద్రత అంశాలను మెరుగుపరుచుకునే లక్ష్యంతో పని చేయాలని సూచించారు. అలానే అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే గర్భిణీలు, బాలింతలు కింద కూర్చోవాలంటే.. ఇబ్బందిపడుతున్నారని తాము గుర్తించినట్లు చెప్పుకొచ్చారు. ఈసమస్యలను తొలగించేందుకు.. త్వరలోనే అంగన్వాడీకేంద్రాలకు బెంచీలను సరఫరా చేస్తామని ప్రకటించారు. అలానే ప్రస్తుతం అంగన్వాడీ టీచర్లు వాడుతున్న మొబైల్ ఫోన్ల స్థానంలో అధునాతనమైన వాటిని అందజేస్తామని మంత్రి సీతక్క తెలిపారు. అలానే బడిగంట తరహాలోనే.. అంగన్వాడీ కేంద్రాల్లో కూడా బెల్స్ విధానం తీసుకురావాలనే ఆలోచనలో ఉన్నట్లు మంత్రి సీతక్క చెప్పారు. గంట మోగించడం ద్వారా చిన్నారుల్లో బాల్యం నుంచే క్రమశిక్షణ, ఉత్సాహం, పెరుగుతాయని అన్నారు. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల మీద పని ఒత్తిడి తగ్గించేందుకు త్వరలోనే 14 వేల ఖాళీలను భర్తీ చేస్తామని తెలిపారు. ప్రైవేటే ప్లే స్కూల్స్‌కి దీటుగా అంగన్వాడీ కేంద్రాలను తీర్చిదిద్దుతున్నామని చెప్పుకొచ్చారు. అలానే అంగన్వాడీల్లో చిన్నారుల చదువు, ఆటవిడుపు, సౌకర్యం కోసం మొత్తం 57 రకాల వస్తువులను ప్రభుత్వం సరఫరా చేస్తుందని తెలిపారు. అంగన్వాడీల్లో అడ్మిషన్లు పెంచేందుకు అమ్మమాట.. అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పుకొచ్చారు. అలానే అంగన్వాడీ కేంద్రాలకు నాసిరకం సరుకులు సరఫరా చేసే వారిని బ్లాక్ లిస్టులో పెడుతున్నామని హెచ్చరించారు. అలానే అంగన్వాడీ కేంద్రాల ద్వారా సరఫరా అయ్యే కోడిగుడ్ల విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

ఇక తెలంగాణ ప్రభుత్వం చిన్నారులు, మహిళలు, బాలికలు, యువతుల ఆరోగ్యం, వికాసం కోసం అనేక రకాల కార్యక్రమాలను అమలు చేస్తుంది. కొన్నిరోజుల క్రితమే రక్తహీనత సమస్య పరిష్కారం కోసం ఇందిరమ్మ అమృతం పథకంలో భాగంగా 14-18 ఏళ్ల యువతులకు అంగన్వాడీల ద్వారా నెలకు 30 చిక్కీలను ఇవ్వాలని నిర్ణయించింది. ముందుగా పైలెట్ ప్రాజెక్ట్ కింద కొన్ని ప్రాంతాల్లో మాత్రమే దీన్ని అమలు చేస్తున్నారు. త్వరలోనే రాష్ట్రం అంతా విస్తరిస్తామని మంత్రి సీతక్క ప్రకటించారు.

# అల్లంవెల్లుల్లి పేస్ట తింటే డైరెక్ట్‌గా కోమాలోకే..

హైదరాబాద్: కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ కలకలం రేపింది. పాతబస్తీలో బండ్లగూడలో ఓ ముఠా కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారు చేస్తూ పట్టుబడింది. ఎఫ్‌కే ఫుడ్ ప్రొడక్ట్స్ పేరుతో మహమ్మద్ ఫైసల్ అనే వ్యక్తి టైటానియమ్ డైఆక్సైడ్, పసుపుపొడి కలిపి కల్తీ పేస్ట్ తయారు చేస్తున్నాడు. దీనిని వాడితే కిడ్నీలు పాడై కోమాలోకి వెళ్లే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. పోలీసులు 870 కిలోల కల్తీ పేస్ట్‌ను సీజ్ చేశారు.



నేటి కాలంలో ఏం తినాలన్నా భయపడే పరిస్థితుల్లో ఉన్నాం. కాదేదీ కల్తీకి అనర్హం అన్నట్లుగా రెచ్చిపోతున్నారు కొందరు కేటుగాళ్లు. తాగే నీటి నుంచి ఖరీదైన సుగంధ ద్రవ్యాల వరకు ప్రతి దాన్ని కల్తీ చేసి.. జనాల ఆరోగ్యంతో ఆటలాడుతున్నారు. ఒకప్పుడంటే.. తినే ప్రతి దాన్ని స్వయంగా ఇంట్లోనే తయారు చేసుకునే వారు. పంటలకు కూడా పెద్దగా రసాయనాలు వాడే వారు కాదు. దీంతో అప్పుడు కల్తీలు, రసాయనాల బెడద పెద్దగా లేదు. కానీ నేటి కాలంలో.. మనం తినే తిండిలో ఏది కల్తీనో.. ఏది మంచిదో తెలుసుకోవడం చాలా కష్టం అవుతుంది.ఇక కల్తీరాయుళ్ల పని పట్టడానికి ఫుడ్ సెఫ్టీ అధికారులు నిత్యం తనిఖీలు చేస్తున్నప్పటికీ వీరు మాత్రం మారడం లేదు. తాజాగా హైదరాబాద్‌లో పెద్ద ఎత్తున కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ బయట పడింది. దీన్ని తింటే కిడ్నీ సమస్యలే కాక.. డైరెక్ట్‌గా కోమాలోకి వెళ్లే అవకాశం ఉందంటున్నారు అధికారులు. ఆ వివరాలు..

తాజాగా పాతబస్తీ బండ్లగూడలో పోలీసులు తనిఖీ నిర్వహించారు. దీనిలో భాగంగా ఈ ప్రాంతంలోని కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారీ కేంద్రంపై దాడి చేసి.. భారీ పరిమాణంలో నిల్వ ఉంచిన కల్తీ అల్లంవెల్లుల్లి మిశ్రమాన్ని సీజ్ చేశారు. సౌత్ ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు తాజాగా.. పటేల్‌నగర్‌లో నివాసం ఉంటున్న మహమ్మద్ ఫైసల్ అనే వ్యక్తి ఇంట్లో స్థానిక పోలీసులతో కలిసి సోదాలు నిర్వహించారు. ఇతడుఎఫ్‌కే ఫుడ్ ప్రొడక్ట్స్ పేరుతో హానికరమైన రసాయనాలను ఉపయోగించి తయారు చేసిన కల్తీ అల్లంవెల్లుల్లి పేస్టును ప్రజలకు విక్రయిస్తున్న ట్లు అధికారులు గుర్తించారు.

ఈ కల్తీ అల్లంవెల్లుల్లి పేస్ట్ తయారీ కోసం మహమ్మద్ ఫైల్.. టైటానియమ్ డైఆక్సైడ్, పసుపుపొడిని వినియోగిస్తున్నాడని అధికారులు తెలిపారు. ఈ రెండింటిని కలిపి కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారు చేస్తున్నాడు. మహమ్మద్ తయారు చేసిన అల్లం వెల్లుల్లి పేస్ట్.. భారత ప్రభుత్వం సూచించిన ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్‌ని పాటించడం లేదని అధికారులు గుర్తించారు.

టైటానియమ్ డైఆక్సైడ్‌తో తయారు చేసిన ఈ అల్లంవెల్లుల్లి పేస్ట్ వినియోగిస్తే.. కిడ్నీలు పాడవుతాయని.. చివరకు కోమాలోకి వెళ్లే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఇక ఈ దాడుల్లో 870 కిలోల అల్లం వెల్లుల్లి పేస్ట్, 4 కిలోల టైటానియమ్ డైఆక్సైడ్, 4 కిలోల పసుపుపొడి, 16 కిలోగ్రాముల మోనో సైట్రేటేన్‌ను స్వాధీనం చేసుకున్నామని టాస్క్‌ఫోర్స్ పోలీసులు తెలిపారు. ఇలాంటి కల్తీ ఆహారం పట్ల జనాలు కూడా అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# ఇందిరమ్మ ఇళ్లు మొదటి విడతలో వీరికి మాత్రమే..!

తెలంగాణ: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.. ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరంతర ప్రక్రియ అని ప్రకటించారు. గుడిసెవాసులకు మొదటి విడతలో ఇళ్లు ఇచ్చామని.. అర్హులైన మిగిలిన వారికి రెండో విడతలో ఇస్తామని.. ఇది ప్రతి సంవత్సరం ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఖమ్మంలో మంజూరు పత్రాలు పంపిణీ చేస్తూ.. గత పాలకులను విమర్శించారు. రూ.22,500 కోట్లు ఈ పథకానికి కేటాయించినట్లు, 20 లక్షల ఇళ్ల నిర్మాణమే లక్ష్యమని చెప్పారు. రైతు రుణమాఫీ, బోనస్, పెట్టుబడి సాయం వంటి రైతు సంక్షేమ కార్యక్రమాలను కూడా ఆయన ప్రస్తావించారు.

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్రంలోని అర్హులైన ప్రతి కుటుంబానికీ దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని, ఇది కేవలం ఒక తాత్కాలిక కార్యక్రమం కాదని.. నిరంతర ప్రక్రియ అని ఆయన స్పష్టం చేశారు. ఈ సంవత్సరం ముఖ్యంగా గుడిసెల్లో నివసిస్తున్న పేదలందరికీ మొదటి విడతలో ఇళ్లు మంజూరు చేశామని.. వీరిలో కూడా ఇంకా అందరికీ ఇవ్వలేదని.. త్వరలోనే వారికి కూడా మంజూరు పత్రాలు అందజేస్తామన్నారు. ఇక దరఖాస్తు చేసుకొని అర్హులైన మిగిలిన లబ్ధిదారులెవరూ నిరాశ చెందవద్దని, ప్రతి సంవత్సరం ఈ ప్రక్రియ కొనసాగుతుందని.. వచ్చే ఏడాది రెండవ విడతలో భాగంగా వారికి కూడా అవకాశాలు లభిస్తాయని మంత్రి భరోసా ఇచ్చారు.

ఖమ్మం జిల్లాలోని టి.సి.వి. రెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో.. ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంత లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్‌లతో కలిసి మంత్రి పొంగులేటి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా.. లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం చూసి తాను భావోద్వేగానికి లోనయ్యానని మంత్రి పేర్కొన్నారు. ప్రజలకు నిజంగా ఉపయోగపడే పనులు చేస్తే వారి నుంచి అద్భుతమైన స్పందన లభిస్తుందని ఆయన అన్నారు. గత పాలకుల విధానాలపై విమర్శలు గుప్పించిన మంత్రి.. వారు ఎమ్మెల్యే నివాసాలు, ప్రభుత్వ భవనాలపై చూపిన శ్రద్ధను పేద ప్రజల ఇళ్లపై పెట్టలేదని.. వారి సొంతింటి కలను విస్మరించారని ఆరోపించారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని తమ అజెండాగా చేసుకుందని.. ఈ సంవత్సరం పేద ప్రజల సొంతింటి కల కోసం రూ.22 వేల 500 కోట్ల రూపాయలను కేటాయించిందని తెలిపారు. ఆర్థికంగా కొన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ.. పేదల సంక్షేమానికే ప్రాధాన్యత ఇస్తున్నామని ఆయన పునరుద్ఘాటించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం పారదర్శకంగా అమలు కావాలని, ఎక్కడ కూడా లంచాలకు ఆస్కారం ఉండకూడదని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇళ్లు మంజూరు చేస్తున్నామని, రాజకీయాలకు అతీతంగా నిరుపేదలకే ఈ పథకాన్ని అమలు చేస్తు న్నామని ఆయన అన్నారు. ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయి పేదలకు ఉపయోగపడాలని తాము ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. మొత్తం 20 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి ప్రకటించారు.

ప్రభుత్వం పేదల ఇళ్లతో పాటు రైతు సంక్షేమానికి కూడా అధిక ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి గుర్తు చేశారు. రైతుల కోసం దాదాపు రూ.21 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి రూ.2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశామని, సన్న వడ్లకు క్వింటాకు రూ.500 రూపాయల బోనస్ అందించామని వివరించారు. రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సహాయాన్ని ఎకరానికి రూ.12 వేల రూపాయలకు పెంచామని, రైతులు ఆర్థికంగా బలోపేతం అవుతారని అన్నారు. ప్రస్తుతం ఏదులాపురం మున్సిపాలిటీలో 520 మందికి ఇళ్లు మంజూరు చేసినట్లు.. దశలవారీగా అందజేస్తామని మంత్రి తెలిపారు.



# బెంగళూరు తొక్కిసలాటపై పవన్ కళ్యాణ్

ఏపీ: ఆర్సీబీ సంబరాల్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోయారు. మరికొంతమంది ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో బెంగళూరు తొక్కిసలాట ఘటనపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించారు. ఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన పవన్ కళ్యాణ్.. బాధితులు త్వరగా కోలుకోవాలని పవన్ కళ్యాణ్ ఆకాంక్షించారు.

18 ఏళ్ల కల నెరవేరిన వేళ.. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు సంబరాలు కాస్తా విషాదానికి దారితీశాయి. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో పది మంది వరకూ ప్రాణాలు కోల్పోయారు. మరికొంతమంది తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. 18 ఏళ్ల తర్వాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐపీఎల్ కప్ గెలవటంతో.. చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ ఆటగాళ్లకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఆటగాళ్లు భారీగా తరలిరావటం.. పోలీసులు వారిని నియంత్రించలేకపోవటంతో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో పది మంది వరకూ చనిపోగా.. వారిలో చిన్నారులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది.

మరోవైపు బెంగళూరులో ఆర్సీబీ విజయోత్సవ కార్యక్రమంలో తొక్కిసలాట ఘటనపై.. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించారు. ఈ ఘటన తననెంతో కలిచివేసిందంటూ పవన్ కళ్యాణ్ ట్వీట్ చేశారు. బాధితుల్లో చిన్నారులు కూడా ఉన్నారన్న వార్తలు మరింత బాధను కలిగిస్తున్నాయన్న పవన్ కళ్యాణ్.. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు పవన్ కళ్యాణ్ ట్వీట్ చేశారు.

" బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయోత్సవంలో తొక్కిసలాట జరగడం బాధాకరం. ఈ తొక్కిసలాటలో దురదృష్టవశాత్తు ప్రాణనష్టం సంభవించడం దిగ్భ్రాంతిని కలిగిస్తోంది. ఈ ఘటన చాలా హృదయ విదారకమైనది. మరణించిన వారిలో పిల్లలు కూడా ఉండటం మరింత బాధిస్తోంది. వేడుకలు చేసుకోవాల్సిన సమయం.. ఇంత విషాదంగా మారడం చాలా దురదృష్టకరం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నా. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా." అంటూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ట్వీట్ చేశారు.

ఉస్తాద్ భగత్ సింగ్ షూటింగ్ ఎప్పుడంటే.. అప్‌డేట్ ఇచ్చిన హరీష్ శంకర్

మరోవైపు 2025 ఐపీఎల్ ఫైనల్‌లో పంజాబ్ కింగ్స్ మీద ఆరు పరుగుల తేడాతో విజయం సాధించి.. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐపీఎల్ ట్రోఫీని కైవసం చేసుకుంది, 2009, 2011, 2016లో ఐపీఎల్ ఫైనల్‌కు చేరినా.. విజేతగా నిలవడంలో తడబడిన ఆర్సీబీ.. ఈసారి తుదిపోరులో కడదాకా పోరాడి ఐపీఎల్ విజేతగా నిలిచింది. దీంతో దేశవ్యాప్తంగా విరాట్ కోహ్లి అభిమానులు పండుగ చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఐపీఎల్ విజేతగా నిలిచిన ఆర్సీబీకి బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అయితే సంబరాల వేళ ఇలా విషాదం జరగటం అందరినీ కలిచివేస్తోంది.

## ఒకే గదిలో అమ్మ అలా, కొడుకు ఇలా..

కాకినాడ: అసలు ఏమైంది.. ఎందుకంత కఠిన నిర్ణయం.. కాకినాడ జిల్లా రేచర్లపేటలో జరిగిన ఘటనపై ఇప్పుడు ఇవే అనుమానాలు, సందేహాలు వ్యక్తమవుతున్నాయి. రేచర్లపేట లోని ఓ ఇంట్లో.. ఓ గదిలో తల్లీ, కుమారుడి మృతదేహాలు కనిపించడం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నాయి. అయితే ఇది హత్యా, ఆత్మహత్యా అనేది తెలియాల్సి ఉంది. చనిపోయిన మహిళ రెండు నెలల కిందట అబుదాబి నుంచి వచ్చినట్లు తెలిసింది

కాకినాడలో జరిగిన ఓ ఘటన స్థానికంగా కలకలం రేపుతోంది. అసలేమైంది.. ఎందుకంత కఠి నిర్ణయం తీసుకున్నారంటూ స్థానికులు చర్చించుకుంటున్నారు. కాకినాడలోని రేచర్లపేటలో ఈ ఘటన చోటుచేసుకుంది. రేచర్లపేటలో.. ఒకే గదిలో తల్లీ, కొడుకు మృతదేహాలు కనిపించాయి. చనిపోయింది రమ్యదీప్తి అనే వివాహిత, ఆమె కొడుకు నాలుగేళ్ల ప్రశాంత్‌గా పోలీసులు తెలిపారు. రమ్యదీప్తి రెండు నెలల కిందటే అబుదాబి నుంచి వచ్చినట్లు తెలుస్తోంది. ఆమె భర్త శరత్‌బాబు గల్ఫ్‌లో ఉన్నారు.

అయితే రమ్యదీప్తి మృతదేహం ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించింది. రమ్యదీప్తి ఉరి వేసుకున్నట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే అదే గతిలో నాలుగేళ్ల ప్రశాంత్



మృతదేహం కూడా ఉంది. ప్రశాంత్ చేతులు, కాళ్లూ, అలాగే నోరు, ముక్కుకు ప్లాస్టర్లు అంటించి ఉన్నాయి. స్థానికుల సమాచారంతో అక్కడకు చేరుకున్న పోలీసులు.. మృతదేహాల ను పోస్టుమార్టం కోసం కాకినాడ జీజీహెచ్ ఆస్పత్రికి తరలించారు. అయితే ఒకే గదిలో తల్లీ, కొడుకు మృతదేహాలు లభించడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇది హత్యా, ఆత్మహత్యా అనే దానిపై పోలీసులు విచారణ జరుపుతున్నారు. అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసిన పోలీసులు.. దర్యాప్తు జరుపుతున్నారు. ఇంటి చుట్టుపక్కల ఉన్న సీసీటీవీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. అలాగే రమ్య దీప్తి ఫోన్ కాల్ డేటా విశ్లేషించే పనిలో ఉన్నారు. నాలుగేళ్ల చిన్నారి ప్రశాంత్ కాళ్లూ, చేతులు కట్టేసి ఉండటం.. రమ్య దీప్తి మృతదేహం ఫ్యాన్‌కు వేలాడుతూ ఉండటంతో స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.

మరోవైపు ఓ ప్రమాదంలో నుంచి బయటపడ్డామని సంతోషించేలోపు మరో ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ఘటన తూర్పుగోదావరి జిల్లాలో చోటుచేసుకుంది. కొవ్వూరు మండలం కాపవరం వద్ద ఆగి ఉన్న లారీని వ్యాన్ ఢీకొనటంతో.. రెండు వాహనాల్లోని డ్రైవర్లు ప్రాణాలు కోల్పోయారు. మంగళవారం ఉదయం ఈ ప్రమాదం జరిగింది. నల్గొండ జిల్లాకు చెందిన బత్తుల శీనయ్య అనే వ్యక్తి లారీలో ధాన్యం లోడుతో హైదరాబాద్ నుంచి మండపేట వెళ్తున్నారు. అయితే కాపవరం వద్దకు రాగానే గుర్తు తెలియని వాహనం లారీని ఢీకొట్టింది. ఈ ఘటనలో లారీ దెబ్బతినడంతో.. శీనయ్య లారీని రోడ్డు పక్కనే ఆపేశారు. రోడ్డుపై పడిన అద్దం ముక్కలను తొలగించే ప్రయత్నంలో ఉన్నారు. అయితే ఇదే సమయంలో కాకినాడ జిల్లా కత్తిపూడికి చెందిన బాబూరావు అనే వ్యక్తి వ్యాన్‌లో ధాన్యం లోడుతో కొవ్వూరుకు వస్తున్నారు. కాపవరం వద్దకు రాగానే రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని, శీనయ్యను.. బాబూరావు గుర్తించలేదు. దీంతో బాబూరావు వ్యాన్.. శీనయ్యను, రోడ్డుపక్కన ఉన్న లారీని ఢీకొట్టింది. ఈ ఘటనలో బాబూరావు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. శీనయ్య ఆస్పత్రికి తరలించే క్రమంలో చనిపోయారు. దీంతో ఒక ప్రమాదం తప్పిందనుకుంటే.. మరో ప్రమాదం రూపంలో శీనయ్యను మృత్యువు బలితీసుకుందని స్థానికులు చర్చించుకుంటున్నారు.

# ఎన్డీఏ కూటమి విజయానికి ఏడాది..

అనంతపురం: జిల్లా వాసుల ఎదురుచూపులు ఫలించాయి. ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ అనంతపురం బెంగళూరు ప్యాసింజర్ రైలు పరుగులు తీయడం ప్రారంభించింది. పుట్టపర్తి – బెంగళూరు మధ్యన నడిచే ప్యాసింజర్ రైలును అనంతపురం నుంచి నడపాలని ఏళ్ల నుంచి అనంతపురం వాసులు కోరుతున్నారు. ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ, పార్థసారథి ఈ విషయంపై కేంద్రాన్ని అభ్యర్థించారు. ఎట్టకేలకు ఈ రైలును అనంతపురం నుంచి నడిపేందుకు రైల్వేశాఖ ఆమోదం తెలిపింది. దీంతో జూన్ నాలుగో తేదీ నుంచి అనంతపురం బెంగళూరు ప్యాసింజర్ రైలు ప్రారంభమైంది. ఈ రైలులో రూ. 50ల టికెట్‌తోనే అనంతపురం నుంచి బెంగళూరుకు వెళ్లొచ్చు.

అనంతపురం ప్రజల నిరీక్షణ ఫలించింది. ఎన్నో ఏళ్ల నెరవేరింది. అనంతపురం – బెంగళూరు ప్యాసింజర్ రైలు బుధవారం (జూన్ 4) ప్రారంభమైంది. అనంతపురం నుంచి మొదలయ్యే మొదటి రైలు ఇదే కావటం విశేషం. అనంతపురం – బెంగళూరు ప్యాసింజర్ రైలును బుధవారం రోజున అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కలిసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడిన ఎమ్మెల్యే పరిటాల సునీత.. ఏపీలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చి నేటితో ఏడాది పూర్తైందని.. ఇలాంటి మంచిరోజు, ఇంత మంచి కార్యక్రమం చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. అనంతపురం వాసులు ఇక నుంచి 50 రూపాయలతోనే బెంగళూరుకు వెళ్లవచ్చని అన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలకు ఈ రైలు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని పరిటాల సునీత అభిప్రాయపడ్డారు,

మరోవైపు అనంతపురం రైల్వేస్టేషన్‌లో.. అనంతపురం బెంగళూరు రైలును ప్రారంభించిన తర్వాత.. టీడీపీ శ్రేణులతో కలిసి పరిటాల సునీత.. ప్రసన్నాయపల్లి వరకు రైల్లోనే ప్రయాణించారు. ప్రయాణికుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రసన్నాయపల్లి రైల్వే స్టేషన్‌లో దిగిన అనంతరం.. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన పరిటాల సునీత.. అనంతపురం నుంచి బెంగళూరుకు వెళ్లాలంటే ఎక్కువగా బస్సులపైనా ఆధారపడేవారని, ఛార్జీల భారం ఎక్కువగా ఉండేదన్నారు. ఎక్స్‌ప్రెస్ రైళ్లు అందుబాటులో ఉన్నప్పటికీ.. అందులో సీట్లు దొరకని పరిస్థితి ఉంటుందన్నారు.

ఈ నేపథ్యంలో అనంతపురం, హిందూపురం ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ, పార్థసారథి .. పుట్టపర్తి బెంగళూరు మధ్యన నడిచే ఈ రైలును అనంతపురం నుంచి నడపాలని కేంద్రాన్ని కోరినట్లు పరిటాల సునీత వివరించారు. ఎంపీల అభ్యర్థనపై సానుకూలంగా స్పందించిన కేంద్రం.. అనంతపురం నుంచి నడిపేందుకు నిర్ణయం తీసుకుందని, దీనికి కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

మరోవైపు అనంతపురం బెంగళూరు రైలును మధ్యాహ్నం నుంచి కాకుండా ఉదయం ప్రారంభిస్తే బాగుంటుందని స్థానికులు కోరుతున్నారు. అలాగే సాయంత్రం బెంగళూరు నుంచి అనంతపురం బయల్దేరేలా మార్పులు చేయాలని రైల్వే శాఖను



కోరుతున్నారు. వీటితో పాటు విజయవాడ వైపు వెళ్లే రైళ్లు తక్కువగా ఉన్నాయని.. వీలైతే ప్రత్యేక రైలు ఏర్పాటు చేయించాలని కోరుతున్నారు. కుదరని పక్షంలో ప్రస్తుతం నడుస్తున్న రైళ్లకే అదనపు బోగీలు ఏర్పాటు చేయించాలని అనంతపురం వాసులు కోరుతున్నారు.

మరోవైపు బెంగళూరులోని కేఎస్ఆర్ రైల్వేస్టేషన్ నుంచి ప్రతిరోజూ ఉదయం 8 గంటల 35 నిమిషాలకు 66559 నంబరుతో ఈ రైలు బయల్దేరుతుంది. పుట్టపర్తి (సత్యసాయి ప్రశాంతి నిలయం) మధ్యాహ్నం 12.23 గంటలకు, ధర్మవరం రైల్వేస్టేషన్‌కు 1.05 గంటలకు, అనంతపురం మధ్యాహ్నం 1.55 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో 66560 నంబరుతో అనంతపురం నుంచి ప్రతి రోజూ మధ్యాహ్నం 2.10 గంటలకు బయల్దేరుతుంది. ధర్మవరం 3.00 గంటలకు, సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి) 3.50 గంటలకు చేరుకుంటుంది. రాత్రి 7.50 గంటలకు బెంగళూరుకు చేరుకుంటుంది.

# ఇచ్చేది బాబే అన్నారు.. ఏమొచ్చింది చిప్ప..

ఏపీ:ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా టీడీపీ ప్రభుత్వం ప్రజలకు వెన్నుపోటు పొడిచిందంటూ వైసీపీ జూన్ 4న రాష్ట్రవ్యాప్తంగా వెన్నుపోటు దినం పేరుతో నిరసన కార్యక్రమాలు చేపట్టింది. ఈ క్రమంలోనే నగరిలో జరిగిన వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమాల్లో మాజీ మంత్రి ఆర్కే రోజా పాల్గొన్నారు. చెవిలో పూలు పెట్టుకుని నిరసన తెలిపారు. అనంతరం మాట్లాడిన రోజా.. హామీలు అమలు చేయకపోతే ప్రభుత్వాన్ని రోడ్డుకు లాగుతామని హెచ్చరించారు.

ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ కూటమి ఎన్నికల్లో గెలిచి ఏడాది పూర్తైన సందర్భంగా.. ఏపీలో అధికార, విపక్షాలు పోటాపోటీగా కార్యక్రమాలు చేపడుతున్నాయి. పీడ విరగడైన రోజంటూ టీడీపీ నేతలు సంబరాలు చేస్తుండగా.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమయ్యారంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వెన్నుపోటు దినం పేరుతో నిరసన కార్యక్రమాలు చేపడుతోంది. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు వైసీపీ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నాయి. ఈ క్రమంలోనే నగరిలో నిర్వహించిన వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమంలో మాజీ మంత్రి, వైసీపీ అధికార ప్రతినిధి రోజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ కూటమి పాలనపై రోజా తనదైన శైలిలో




విమర్శలు గుప్పించారు. సూపర్ సిక్స్ పేరుతో ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే కూటమి ప్రభుత్వాన్ని రోడ్డుకు ఈడుస్తామని రోజా హెచ్చరించారు.

ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి కావొస్తున్నా.. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఇంతవరకూ అమలు చేయలేదని రోజా విమర్శించారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచారంటూ ఆరోపించారు. సీఎం చంద్రబాబు ప్రజలకు చేసిన మోసంపై ఆర్డీవోకు వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా.. రెడ్ బుక్ రాజ్యాంగం అంటూ కక్షసాధిస్తున్నారని రోజా మండిపడ్డారు.

“ఎన్నికలకు ముందు టీడీపీ నేతలు వచ్చేది బాబే.. ఇచ్చేది బాబే అంటూ ప్రచారం చేశారు. ఏమొచ్చిందయ్యా అంటే.. వారికైతే పదవులు వచ్చాయి. బాబేమో సీఎం అయ్యారు. రాష్ట్ర ప్రజలకు మాత్రం చిప్ప చేతికి వచ్చింది. ఎన్నికల సమయంలో 143 హామీలు ఇచ్చిన చంద్రబాబు.. అనుభవం ఉంది, విస్తరాకుల కట్టుంది అని చెప్పుకున్నారు. ఆ 143 హామీలలో 6 హామీలైనా అమలు చేశారా.. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రజలు గుర్తించారు.” అంటూ రోజా విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏడాదిలో ఆంధ్రప్రదేశ్‌ను అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చిందని రోజా ఆరోపించారు. ఏడాది కాలంలో మద్యం, ఇసుక అక్రమ రవాణా పెరిగిందని.. మహిళలపై దాడులు పెరిగాయని ఆరోపించారు.

ఎన్నికల సమయంలో మహిళలపై దాడుల గురించి ఊగిపోయిన పవన్ కళ్యాణ్.. ఇప్పుడు మాట కూడా మాట్లాడటం లేదని రోజా విమర్శించారు. సినిమా ప్రమోషన్ కోసం చూపిస్తున్న శ్రద్ధ.. పవన్ కళ్యాణ్ ప్రజలపై చూపించడం లేదని రోజా విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే కూటమి ప్రభుత్వాన్ని రోడ్డుకు లాగుతామని రోజా హెచ్చరించారు.

# పర్యాటక రంగ అభివృద్ధి కోసం కొత్త స్కెచ్.!

ఏపీ: రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే మరో కొత్త ఆలోచన చేసినట్లు తెలుస్తోంది. ఏజెన్సీ ప్రాంతాల్లో పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడం కోసం హెలిపోర్టులు ఏర్పాటు చేసే ఆలోచన చేస్తోంది. అధికారులతో జరిగిన సమీక్షలో చంద్రబాబు ఈ సూచన చేసినట్లు తెలిసింది. ఏజెన్సీ ప్రాంతాల్లో హెలిపోర్టుల ఏర్పాటుపై ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించినట్లు సమాచారం.

ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక రంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. పర్యాటక రంగాన్ని ఇండస్ట్రీ కింద గుర్తించిన ప్రభుత్వం.. పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టేవారికి ప్రోత్సాహకాలు కూడా అందిస్తోంది. అలా హోమ్‌స్టే వంటి విధానాల ద్వారా పర్యాటకులకు మెరుగైన సౌకర్యాలు అందించి.. మరింత మంది సందర్శకులను ఆకర్షించాలని ప్రయత్నిస్తోంది. మనదేశంలో గుజరాత్, తమిళనాడు తర్వాత అత్యంత పొడవైన తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. ఈ నేపథ్యంలో తీర ప్రాంతాన్ని, అలాగే రాష్ట్రంలోని చారిత్రక ప్రదేశాలు, సాంస్కృతిక కట్టడాలను మరింత అభివృద్ధి చేసి మరింతమంది పర్యాటకులను ఆకర్షించే ఆలోచనలో ప్రభుత్వం ఇంది.



మరోవైపు ఏపీలో టూరిజం అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. మరో కొత్త ఆలోచన చేసినట్లు సమాచారం. మంగళవారం అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో దీనిపై చర్చించినట్లు తెలిసింది. ఏజెన్సీ ప్రాంతాలలో హెలిపోర్టులు ఏర్పాటు చేసి.. గిరిజన ప్రాంతాల్లోనూ పర్యాటక రంగాన్ని ప్రోత్సహించాలనే ఆలోచనను చంద్రబాబు అధికారుల వద్ద ప్రస్తావించినట్లు తెలిసింది. విశాఖపట్నం, పాడేరు, అరకు, లంబసింగి వంటి ఏజెన్సీ ప్రాంతాలను పర్యాటకులు అధిక సంఖ్యలో సందర్శిస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలో అలాంటి ప్రాంతాల్లో హెలిపోర్టులు ఏర్పాటు చేయడం ద్వారా సందర్శకులను మరింతగా ఆకర్షించవచ్చనేది ప్రభుత్వం ఆలోచన.

హెలిపోర్టు.. అంటే హెలికాప్టర్లు దిగడానికి అనువుగా ఓ ప్రదేశాన్ని తయారు చేయటం.. ఒకటి కంటే ఎక్కువ హెలిప్యాడ్లను ఒకేచోట ఏర్పాటు చేస్తే దాన్నే హెలిపోర్ట్ అని పిలుస్తుంటారు. హెలికాప్టర్ల టేకాఫ్, ల్యాండింగ్, పార్కింగ్ కోసం హెలిపోర్టులు ఏర్పాటు చేస్తారు. అయితే హెలిపోర్టుల ఏర్పాటులో ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్, ఇంటర్నేషనల్ సివిల్ ఏవియేషన్ ఆర్గనైజేషన్ ప్రమాణాలు పాటించడం తప్పనిసరి. హెలిపోర్టుల వద్ద ఇంధనం, హ్యాంగర్స్ వంటి కనీస సదుపాయాలు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. హెలిపోర్టులను ప్యాసింజర్ల ప్రయాణానికి అలాగే అత్యవసర సేవల కోసం సాధారణంగా ఏర్పాటు చేస్తూ ఉంటారు.

ఈ నేపథ్యంలో ఇలాంటి హెలిపోర్టుల ద్వారా సందర్శకులు ఏజెన్సీ ప్రాంతాలను సులువుగా చేరుకునేలా ఏర్పాట్లు చేయాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. దీని ద్వారా ఏపీలో పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందని అధికారులు ఆలోచిస్తున్నారు. ఈ క్రమంలోనే సీఎం చంద్రబాబు నాయుడు ఏజెన్సీ ప్రాంతాలలో హెలిపోర్టుల ఏర్పాటుపై ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిసింది.

## విశాఖలోనే.. ఈ నెలాఖరు నుంచే పనులు మొదలు!



ఏపీ: రాష్ట్రంలో మత్తు పదార్థాల వినియోగం కట్టడి చేయాలని భావిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. ఆ దిశగా అనేక చర్యలు తీసుకుంటోంది. యువత డ్రగ్స్, గంజాయి వంటి మత్తుపదార్థాల బారిన పడకుండా అనేక చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలోనే విశాఖపట్నంలో యాంటీ డ్రగ్ పార్కు ఏర్పాటు ఆలోచన తెరపైకి వచ్చింది. అన్నీ అనుకున్నట్లు జరిగితే త్వరలోనే విశాఖపట్నంలో యాంటీ డ్రగ్ పార్కు ఏర్పాటు కానుంది. విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (వీఎంఆర్డీఏ) యాంటీ డ్రగ్ పార్కు ఏర్పాటు కోసం కసరత్తు చేస్తోంది. ఈ ప్రణాళికలు కుదిరి విశాఖలో యాంటీ డ్రగ్ పార్క్ ఏర్పాటైతే.. ఆంధ్రప్రదేశ్‌లోనే తొలి యాంటీ డ్రగ్ పార్క్‌గా విశాఖపట్నం యాంటీ డ్రగ్ పార్కు పేరు తెచ్చుకోనుంది.

విశాఖపట్నం సెంట్రల్ పార్కులో యాంటీ డ్రగ్ పార్కు ఏర్పాటు చేయనున్నారు. యాంటీ డ్రగ్ పార్కు కోసం రెండెకరాల స్థలం కేటాయించారు. యాంటీ డ్రగ్ పార్కు ఏర్పాటు చేసేందుకు వీఎంఆర్డీఏ టెండర్లు ఆహ్వానిస్తోంది. మరో పది, పదిహేను రోజుల్లో టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి.. జూన్ నెలాఖరుకు పనులు ప్రారంభించాలని అధికారులు భావిస్తున్నారు. డ్రగ్స్‌కు బానిసైన యువతను ఉద్దేశించి ఈ యాంటీ డ్రగ్ పార్క్ ఏర్పాటు చేస్తున్నట్లు వీఎంఆర్డీఏ అధికారులు చెప్తున్నారు. స్వచ్ఛంద సంస్థల సహకారంతో మత్తుపదార్థాల వినియోగం, వాటి ప్రభావంపై యువతలో అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వివరించారు. యాంటీ డ్రగ్ పార్కులో స్వచ్ఛంద సంస్థలు స్టాళ్లు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశమిస్తామన్నారు.

ఏంటీ యాంటీ డ్రగ్ పార్క్..

విశాఖపట్నం సెంట్రల్ పార్కులో 2 ఎకరాల విస్తీర్ణంలో యాంటీ డ్రగ్ పార్కు ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం రూ. 3.5 కోట్లు ఖర్చవుతుందని అంచనాలు రూపొందించారు. యువత డ్రగ్స్‌కు ఎలా ప్రభావితులు అవుతున్నారు.. డ్రగ్స్ వలన కలిగే దుష్ప్రభావాలు, మత్తుపదార్థాలకు బానిసగా మారితే కలిగి నష్టాలు వంటి వాటిపై ఈ పార్కులో వివరించనున్నారు. డ్రగ్స్‌కు బానిసైన యువత కోసం కౌన్సిలింగ్ కేంద్రాలు కూడా ఏర్పాటు చేయనున్నారు.

## సనాతన ధర్మంలో విడాకులు ఉంటాయా?

ఏపీ: సీపీఐ నారాయణ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. సనాతన ధర్మం అరాచకం అంటూ సీపీఐ నారాయణ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సనాతన ధర్మాన్ని సమర్థించే పవన్ కళ్యాణ్‌ను అరెస్ట్ చేయాలని సీపీఐ నారాయణ డిమాండ్ చేశారు. సనాతన ధర్మం క్రూరమైనది, అరాచకమైనదని.. దానిని సమర్థించేవాళ్లను అరెస్ట్ చేయాలని నారాయణ డిమాండ్ చేశారు. సనాతన ధర్మంలో విడాకులు ఉండవన్న నారాయణ.. సనాతన ధర్మాన్ని పాటించే పవన్ కళ్యాణ్.. అలాంటప్పుడు ఎలా విడాకులు తీసుకున్నాడని ప్రశ్నించారు. సనాతన ధర్మంలో భర్త చనిపోతే భార్యను కూడా అతనితో పాటుగా తగలబెట్టే ఆచారాలు ఉన్నాయని.. అలాంటి ధర్మాన్ని పాటించడమంటే మళ్లీ వెనక్కి వెళ్లడమేనంటూ సీపీఐ నారాయణ తీవ్ర వ్యాఖ్యలు చేశారు

## పిఠాపురంలో ఆమె వీడియో వెనుక నిజమేంటి?..

ఏపీ: పిఠాపురం నియోజకవర్గంలో ఓ 85 ఏళ్ల వృద్ధురాలికి పింఛన్ ఇవ్వలేదంటూ ప్రచారం జరుగుతో ంది. అలాగే ఆమె పింఛన్ అంశంపై వీడియోలు కూడా వైరల్ అయ్యాయి. కాకినాడ జిల్లా పిఠాపురం డ్రైవర్స్ కాలనీలో తన కూతురి దగ్గర నివాసం ఉంటున్న చోడి శెట్టి శుభారావు పింఛన్ విషయంలో విమర్శలు వచ్చా యి. గతంలో తన తల్లికి ఎలాంటి ఇబ్బంది లేకుండా పింఛన్ డబ్బులు ఇచ్చారని.. వృద్ధాప్యం కారణంగా వేలిముద్రలు పడడంలేదని.. కళ్లు మసకబారడంతో ఐరిస్ కూడా పడలేదన్నారు. ఈ కారణంగా పింఛన్ డబ్బులు ఇవ్వలేదని ఆరోపించారు.

ఆమె పింఛన్ కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని.. తమకు న్యాయం చేయాలని ఆమె కుమార్తె పార్వతి కోరారు.

‘అసత్య ప్రచారం చేస్తున్న వారికి అర్థమయ్యే భాషలో, పిఠాపురం, డ్రైవర్స్ కాలనీలో నివాసం ఉండే 80 ఏళ్ళ వృద్ధురాలు చోడిశెట్టి శుభారావు గారికి పెన్షన్ అందించేందుకు సచివాలయ సిబ్బంది వారి ఇంటికి వెళ్ళగా, ఆ రోజున ఆదార్ వెరిఫికేషన్ సాధ్యం కాలేదు. మరుసటి రోజు ఆదివారం కావడంతో అంటే ఒకటవ తేది జూన్ నెల, రెండవ తేదీన వారికి పెన్షన్ అందిస్తామని స్థానిక సిబ్బంది వారి కుమార్తెకు సమాచారం ఇవ్వడం జరిగింది.

కానీ ఒకటవ తేదీ, ఉదయం 10 గంటలకే సచివాలయ సిబ్బంది వారికి పెన్షన్ అందించడం జరిగింది’ అని క్లారిటీ ఇస్తూ ట్వీట్ చేశారు. ఆమెకు డబ్బులు చెల్లించిన పేమెంట్‌కు సంబంధించిన వివరాలను కూడా ట్వీట్‌లో పొందుపరి చారు. ఏపీ ఫ్యాక్ట్ చెక్ టీమ్ కూడా స్పందించింది. శుభారావు గారికి పెన్షన్ అందించేందుకు సచివాలయ సిబ్బంది వారి ఇంటికి వెళ్ళగా, ఆ రోజున ఆధార్ వెరిఫికేషన్ సాధ్యం కాలేదు. మరుసటి రోజు ఆదివారం అయినప్పటికీ ఉదయం 10 గంటలకే సచివాలయ సిబ్బంది వారికి పెన్షన్ అందించడం జరిగింది. అందుకు సంబంధించిన వివరాలు కూడా స్పష్టంగా ఉన్నాయి. ఇది స్వయంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు కూడా నిర్ధారణ చేసుకుని ఎక్స్ వేదికగా వాస్తవం ఏంటో పేర్కొన్నారు’ అంటూ ట్వీట్ చేశారు. ఈ తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని కోరారు.

# ఒక్క పథకంతో.. 900 కోట్ల ఆదాయం..




హైదరాబాద్: హైదరాబాద్‌లో జీహెచ్ఎంసీ ఆస్తి పన్ను ముందస్తు చెల్లింపు పథకం ఏప్రిల్ 1 నుండి ప్రారంభమవుతుంది. దీని ద్వారా పన్ను చెల్లించిన వారికి 5 శాతం రిబేటు లభిస్తుంది. ఈ పథకం జీహెచ్ఎంసీకి ఆదాయాన్ని పెంచడానికి.. పన్ను చెల్లింపుదారులకు ప్రయోజనం చేకూర్చడానికి ఉద్దేశించబడింది. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ చెల్లింపు సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. ఈ పన్ను చెల్లింపు విధానం ఏప్రిల్ 30 వరకు ఉంటుంది. ఈ ఆర్థిక సంవత్సరంలో జీహెచ్ఎంసీకి భారీ మొత్తంలో ఆదాయం సమకూరినట్లు అధికారులు పేర్కొన్నారు.

హైదరాబాద్‌లో ఆస్తి పన్ను చెల్లింపుదారులకు ప్రోత్సాహం అందించేందుకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఎప్పటినుంచో 'ఎర్లీ బర్డ్' పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం సాధారణంగా ప్రతి ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో.. అంటే ఏప్రిల్ 1వ తేదీ నుండి మొదలవుతుంది. ఈ పథకం కింద.. ఆస్తి పన్నును ఏప్రిల్ 30వ తేదీలోగా ముందస్తుగా చెల్లించే వారికి 5 శాతం రిబేటు లభిస్తుంది.

ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యం పన్ను చెల్లింపుదారులను ముందుగానే పన్నులు చెల్లించేలా ప్రోత్సహించడం. దీనివల్ల జీహెచ్ఎంసీకి ఆర్థిక సంవత్సరం ప్రారంభంలోనే ఆదాయం సమకూరుతుంది. ఈ నిధులను నగర అభివృద్ధి, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన కోసం వినియోగించవచ్చు.

మరోవైపు.. పన్ను చెల్లింపుదారులకు 5 శాతం రిబేటు లభించడం వల్ల వారిపై ఆర్థిక భారం కొంతమేరకు తగ్గుతుంది. గత కొన్నేళ్లుగా ఈ పథకానికి నగర ప్రజల నుండి మంచి స్పందన లభిస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరం (2025-26)లో కూడా ఏప్రిల్ 1 నుండి 30 వరకు ఈ పథకం అమల్లో ఉండగా.. రికార్డు స్థాయిలో 79 లక్షల మందికి పైగా పన్ను చెల్లింపుదారులు దీనిని సద్వినియోగం చేసుకున్నారు. దీని ద్వారా జీహెచ్ఎంసీకి రూ. 900 కోట్లకు పైగా ఆదాయం వచ్చింది. ఇది గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే దాదాపు 70 కోట్ల రూపాయలు అధికం. జీహెచ్ఎంసీ ఆస్తి పన్ను చెల్లింపు ప్రక్రియను కూడా చాలా సులభతరం చేసింది.

## ప్రజల వద్దకే రెవెన్యూ, భూ సమస్యలకు చెక్



తెలంగాణ: తెలంగాణ రైతులకు శుభవార్త. నూతన రెవెన్యూ చట్టం 'భూభారతి' అమలులో భాగంగా నేటి నుంచి ఈనెల 20 వరకు రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు జరగనున్నాయి. 'ప్రజల వద్దకే రెవెన్యూ' నినాదంతో ఈ సదస్సు నిర్వహించనున్నారు. ఇప్పటికే పైలట్ ప్రాజెక్ట్‌లో 55 వేల దరఖాస్తులు రాగా.. 60 శాతం పరిష్కరించబడ్డాయి. త్వరలో 6,000 మంది సర్వేయర్ల నియామకం, డాక్యుమెంట్లతో సర్వే మ్యాపుల అనుసంధానం వంటి చర్యలతో రెవెన్యూ వ్యవస్థలో పారదర్శకత తీసుకురానున్నారు.

తెలంగాణ రైతులకు బిగ్ రిలీఫ్. ఇక భూ సమస్యలు ఉండవ్. తెలంగాణ రాష్ట్రంలో నూతన రెవెన్యూ చట్టం 'భూభారతి' అమల్లో భాగంగా నేటి నుంచి (జూన్ 3) జూన్ 20 వరకు రాష్ట్రమంతటా రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. 'ప్రజల వద్దకే రెవెన్యూ' నినాదంతో రైతుల భూ సమస్యలను పరిష్కరించడం ఈ సదస్సుల ప్రధాన లక్ష్యమన్నారు. గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను సరిదిద్దడమే ఈ చట్టం ముఖ్య ఉద్దేశం అని మంత్రి వెల్లడించారు.

ఏప్రిల్ 14న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా భూభారతిని ప్రారంభించారు. మొదట జిల్లాకు ఒక మండలంలో పైలట్ ప్రాజెక్ట్‌గా ఈ చట్టాన్ని అమలు చేశారు. అయితే ఈ పైలట్ ప్రాజెక్టులో 55 వేల దరఖాస్తులు వచ్చాయని.. ఇది క్షేత్రస్థాయిలో సమస్యల తీవ్రతను తెలియజేస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తుల్లో 60 శాతం సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. ఈ సదస్సుల్లో భాగంగా ప్రతి రెవెన్యూ గ్రామానికి తహసీల్దార్‌తో కూడిన బృందం వెళ్లి, భూ సమస్యలపై దరఖాస్తులను స్వీకరించి, పరిష్కరిస్తుందన్నారు. ముఖ్యంగా సాదాబైనామాలకు సంబంధించిన దరఖాస్తులు అధికంగా ఉన్నాయని అధికారులు గుర్తించినట్లు చెప్పారు. కలెక్టర్లు ఈ సమస్యలను మానవీయ కోణంలో పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు.

భూముల రిజిస్ట్రేషన్ సమయంలో డాక్యుమెంట్లతో పాటు సర్వే మ్యాపును జతపరిచే విధానాన్ని కొత్త చట్టంలో భాగంగా తీసుకొచ్చినట్లు మంత్రి పొంగులేటి వెల్లడించారు. దీనిలో భాగంగా కొలతలు, భూదస్త్రాల నిర్వహణ శాఖను బలోపేతం చేయడానికి వచ్చే రెండు నెలల్లో మొదటి దశలో 6 వేల మంది సర్వేయర్లను నియమిస్తామన్నారు. ఇటీవల ఎంపిక చేసిన జీపీఓలకు (గ్రామ పంచాయతీ అధికారులు) త్వరలో నియామక పత్రాలను అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ చర్యలన్నీ రెవెన్యూ వ్యవస్థలో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పెంచడానికి దోహదపడతాయన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలోని ధరణి పోర్టల్ ద్వారా అనేక అక్రమాలు జరిగాయని.. భూభారతి చట్టంతో రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని పొంగులేటి వెల్లడించారు.

## అందరి బాగోతాలు బయటపెడతా



తెలంగాణ: బీజేపీలో కలకలం రేగింది. సొంత పార్టీ నేతలపై రాజాసింగ్ సంచలన ఆరోపణలు చేశారు. దమ్ముంటే తనను సస్పెండ్ చేయాలని సవాల్ విసిరారు. తనపై చర్యలు తీసుకుంటే.. బీజేపీలో ఇంటి దొంగల బాగోతం బయటపెడతానని హెచ్చరించారు. కొందరు నేతలు బీఆర్ఎస్ నాయకులకు బీజేపీని తాకట్టు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని రాజాసింగ్ ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఆ వివరాలు మీకోసం..

తెలంగాణ బీజేపీ నాయకుడు, ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయనపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడమే కాక.. నోటీసులు ఇచ్చేందుకు బీజేపీ అధిష్టానం సిద్ధమవుతోందంటూ జోరుగా ప్రచారం జరుగుతున్న సమయంలో.. రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలు రాజకీయవర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ఇంటి దొంగలంతా ఒక్కటయ్యారని.. తనకు నోటీసులు ఇవ్వడం కాదు.. దమ్ముంటే సస్పెండ్ చేయాలని రాజా సింగ్ సవాల్ చేయడం సంచలనంగా మారింది.

రాజాసింగ్.. ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలకు మద్దతిస్తూ కామెంట్స్ చేయడంతో ఆయనను సస్పెండ్ చేస్తారనే ప్రచారం ఊపందుకుంది. ఈ క్రమంలో రాజాసింగ్ మాట్లాడుతూ.. బీజేపీలో దొంగలంతా ఒకటయ్యారని ఆరోపించారు. తనను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తే అందరి బాగోతాలు బయటపెడతాంటూ హెచ్చరించారు. ప్రస్తుతం రాజాసింగ్ వ్యాఖ్యలు హాట్ టాపిక్‌గా మారింది.

ఈ ప్రచారంపై రాజాసింగ్ స్పందిస్తూ.. తనకు నోటీసులు ఇవ్వడం కాదు.. దమ్ముంటే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని సవాల్ చేశారు. ఒకవేళ తనను గనక పార్టీ నుంచి సస్పెండ్ చేస్తే.. అప్పుడు పార్టీకి ఎవరు నష్టం చేకూరుస్తున్నారో బయటపెడతానంటూ రాజా సింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతేకాక..ఇంటి దొంగలంతా ఒకటయ్యారని.. వారంతా కలిసి.. బీజేపీని బీఆర్ఎస్ నాయకులకు తాకట్టు పెడుతున్నారంటూ రాజా సింగ్ తీవ్ర విమర్శలు చేశారు. కొంచెం ఎక్కువ ప్యాకేజ్ ఇస్తే బీజేపీ పార్టీని.. బీఆర్ఎస్‌కు తాకట్టు పెడతారని రాజాసింగ్ చెప్పుకొచ్చారు. తనను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తే.. ఇలాంటి వారి బాగోతం బయటపెడతానని హెచ్చరించారు. ఆయన వ్యాఖ్యలు ఇప్పుడు పొలిటికల్ సర్కిళ్లలో సంచలనంగా మారాయి. ఇంతకు రాజా సింగ్‌ని సస్పెండ్ చేస్తారనే ప్రచారం ఎందుకు జరుగుతుందంటే.. కొంతకాలంగా ఆయన చేస్తోన్న వ్యాఖ్యలే దీనికి కారణం అంటున్నారు విశ్లేషకులు. కొన్ని రోజుల క్రితం రాజా సింగ్.. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలకు మద్దతిచ్చేలా వ్యాఖ్యానించారు. కవిత లిక్కర్ స్కామ్‌లో తీహార్ జైల్లో ఉన్న సమయంలో.. బీఆర్ఎస్ పార్టీని పూర్తిగా బీజేపీలో విలీనం చేసి.. రాబోయే ఎన్నికల్లో.. బీఆర్ఎస్ మాత్రమే పార్టీ టికెట్లు కేటాయించే స్థాయికి చేరుకుంటుందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే రాజా సింగ్ చేసిన వ్యాఖ్యల వల్ల పార్టీకి నష్టం చేకూరుతుందని.. బీజేపీ అగ్ర నాయకులు భావిస్తున్నారట. రాజా సింగ్ చేసిన పని క్రమశిక్షణ ఉల్లంఘన కిందకు వస్తుందని.. అందుకే ఆయనకునోటీసులు ఇచ్చేందుకు రంగం సిద్ధమైనట్లు ప్రచారం జరుగుతుంది. గతంలో కూడా ఆయన అనేక సందర్భాల్లో పార్టీ అభిప్రాయానికి వ్యతిరేకంగా మాట్లాడారని అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలుస్తోంది. వీటన్నింటిని పరిగణించిన తర్వాత.. బీజేపీ అధిష్టానం రాజా సింగ్‌కు క్రమశిక్షణ ఉల్లంఘన కింద నోటీసులు ఇచ్చేందుకు రెడీగా ఉందంటూ జోరుగా ప్రచారం సాగుతోంది.

## మాంసం వినియోగంలో తెలంగాణ టాప్..

తెలంగాణలో పండగ ఏదైనా.. చాలా మందికి నాన్ వెజ్ లేకుండా సంబరం పూర్తి కాదు. అందుకే తెలంగాణలో మాంసం వినియోగం చాలా ఎక్కువగా ఉంటుంది. ఈ విషయం మరోసారి రుజువైంది. సర్వే వివరాల ప్రకారం.. మాంసాహార వినియోగం పరిమాణంలో తెలంగాణ దేశంలోనే టాప్ ప్లేస్‌లో నిలిచింది. ప్రతి వ్యక్తి నెలకు సగటున 2 కేజీల మాంసాన్ని లాగించేస్తున్నట్లు నివేదిక వెల్లడించింది. తెలంగాణలో మాంసం కేవలం ఆహారం కాదు.. అది ఒక సంప్రదాయం. పండగల రోజున ఇల్లంతా పసందైన మాంసం కూరల వాసన గుబాళించా ల్సిందే. వేడి వేడి మాంసం వంటకాలతో 'పండగ చేసుకో వడం' తెలంగాణ సంప్రదాయంలో అంతర్భాగం. పండగల సమయంలోనే కాకుండా వీకెండ్ డేస్‌లోనూ మాంసాన్ని ఇష్టంగా తింటుంటారు. అందుకే ఇక్కడ మాంసం వినియో గం రికార్డు స్థాయిలో ఉంటుంది. నేషనల్ మీట్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా సర్వే ప్రకారం.. దేశంలో మాంసాహార వినియోగం పరిమాణం పరంగా తెలంగాణ మొదటి స్థానంలో నిలిచింది. తెలంగాణలో సగటున ఒక్కొక్కరు నెలకు 2 కిలోల మాంసం (సంవత్సరానికి దాదాపు 24 కిలోలు) తింటున్నట్టు ఈ సర్వే వెల్లడించింది. ఇది జాతీయ సగటు (నెలకు 0.6 కిలోలు లేదా సంవత్సరా నికి 7 కిలోలు) కంటే మూడు రెట్లు అధికం అని నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.

## మిస్ వరల్డ్ పోటీదారులకు 30 తులాల బంగారం..



హైదరాబాద్: హైదరాబాద్‌లో జరిగిన మిస్ వరల్డ్ 2025 పోటీలపై రాజకీయ దుమారం రేగింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు పోటీల నిర్వహణపై సంచలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కంటెస్టెంట్లకు 30 తులాల బంగారం పంచిందని ఆరోపించగా, మంత్రి జూపల్లి కృష్ణారావు వాటిని ఖండించారు. హరీష్ రావు ఆరోపణలకు ఆధారాలు చూపాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా, ప్రభుత్వం కేవలం 31 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేసిందని మంత్రి జూపల్లి స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మిస్ వరల్డ్ 2025 పోటీలు సజావుగా ముగిశాయి. మే 31, హైదరాబాద్‌లోని హైటెక్స్ వేదికగా నిర్వహించిన ఫైనల్ పోటీల్లో.. థాయిలాండ్‌కు చెందిన ఓపల్ సుచాత చువాంగ్ శ్రీ విజయం సాధించింది. మిస్ వరల్డ్ 2025 కిరీటం దక్కించుకుంది. మిస్ ఇథియోపియా రన్నరప్‌గా నిలిచింది. అయితే పోటీలు ముగిసిన తర్వాత.. దీనిపై రాజకీయ విమర్శలు మొదలయ్యాయి. దీనిలో భాగంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు మిస్ వరల్డ్ పోటీల నిర్వహణపై సంచనలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ సర్కార్ మిస్ వరల్డ్ పోటీలకు భారీగా ఖర్చు చేసిందని.. పైగా కంటెస్టెంట్లకు ఒక్కొక్కరికి 30 తులాల బంగారం ఇచ్చిందని ఆరోపించారు. ఈ క్రమంలో తెలంగాణ పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ ఆరోపణలపై స్పందించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. మిస్ వరల్డ్ పోటీలను హైదరాబాద్ లో నిర్వహించడం వల్ల.. తెలంగాణ గొప్పతనం ప్రపంచానికి తెలిసిందన్నారు. తమ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ పోటీలను నిర్వహించిం దని తెలిపారు. అయితే కొందరు కావాలనే మిస్ వరల్డ్ పోటీలపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.

మరీ ముఖ్యంగా బీఆర్ఎస్ నేత హరీశ్ రావు చేసే ఆరోపణలకు సాక్ష్యాలు ఉన్నాయా.. ఉంటే నిరూపించండి అని డిమాండ్ చేశారు. మిస్ వరల్డ్ కంటెస్టెంట్లకు 30 తులాల బంగారం ఇచ్చామం టూ హరీశ్ రావు చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అవాస్తవమని..30 తులాలు కాదు కదా కనీసం 3 గ్రాములు కూడా ఇవ్వలేదని మంత్రి జూపల్లి స్పష్టం చేశారు. మిస్ వరల్డ్ పోటీలకు హాజరైన అతిథులు.. తెలంగాణ సర్కార్ చేసిన ఏర్పాట్లపై ఎంతో ఆనందం వ్యక్తం చేశారని మంత్రి జూపల్లి చెప్పుకొచ్చారు. కానీ కొందరు మాత్రం కంటెస్టెంట్ల కాళ్లు కడిగించారని.. సొంత పత్రికల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఐఏఎస్ అధికారులతో కాళ్లు మొక్కించుకున్న ఘనత కేసీఆర్‌దేనంటూ జూపల్లి ఎద్దేశా చేశారు.

మిస్ వరల్డ్ పోటీలు నిర్వహించేందుకు ఎన్నో దేశాలు,రాష్ట్రాలు పోటీపడ్డాయని మంత్రి జూపల్లి చెప్పుకొచ్చారు. కానీ తెలంగాణ రాష్ట్రం ఆ అవకాశాన్ని దక్కించుకుందని తెలిపారు. మిస్ వరల్డ్ పోటీల నిర్వహణ ద్వారా.. తెలంగాణ టూరిజాన్ని ప్రమోట్ చేసేందుకు మంచి అవకాశం లభించిందన్నారు. మిస్ వరల్డ్ పోటీలనిర్వహణ ద్వారా చేనేత కళాకారుల ఉత్పత్తులకు మంచి ప్రచారంలభించిందని మంత్రిజూపల్లిచెప్పుకొచ్చారు.

అంతేకాక మిస్ వరల్డ్ పోటీల నిర్వహణ కోసం తమ ప్రభుత్వం కేవలం 31 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేసిందని.. అయితే స్పాన్సర్ల ద్వారానే దీనిలో 21 కోట్ల రూపాయలు వచ్చాయని తెలిపారు. మిస్ వరల్డ్ కంటెస్టెంట్లకు 30 తులాల బంగారం కాదు కదా.. కనీసం 3 గ్రాములు కూడా ఇవ్వలేదని మంత్రి జూపల్లి స్పష్టం చేశారు.

## ఔటర్ రింగు రోడ్డు వెలుపల ఉన్న గ్రామాలకూ సేవలు..

హైదరాబాద్: హైదరాబాద్ మహానగరానికి తాగునీటి సేవలు అందిస్తున్న జలమండలి తన పరిధిని విస్తరించడానికి సన్నాహాలు చేస్తోంది. ప్రస్తుతం ఔటర్ రింగ్‌రోడ్డు లోపలి ప్రాంతాలకు నీటిని సరఫరా చేస్తున్న జలమండలి.. ఇకపై వెలుపల ఉన్న ప్రాంతాలకూ నీటిని అందించేలా కార్యాచరణ రూపొందిస్తోంది. దీనిపై అధికారులు ఇప్పటికే ప్రాథమిక ప్రణాళికను సిద్ధం చేశారు. హైదరాబాద్ రీజినల్ రింగ్‌రోడ్డు లోపల అభివృద్ధికి మార్గం సుగమం అవుతున్న నేపథ్యంలో జలమండలి పరిధిని విస్తరించడం ద్వారా భవిష్యత్ తాగునీటి అవసరాలను తీర్చవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. గ్రేటర్ హైదరాబాద్ చుట్టూ ఉన్న శంషాబాద్, దమ్మాయిగూడ, నాగారం, పోచారం, ఘట్‌కేసర్, నార్సింగి, తుక్కుగూడ, పెద్దఅంబర్‌పేట, మేడ్చల్, గుండ్లపోచంపల్లి, తెల్లాపూర్, తూంకుంట, అమీన్‌పూర్ మున్సిపాలిటీలు ఓఆర్ఆర్‌కు అటూఇటూ విస్తరించి ఉన్నాయి. వీటి పరిధిలోని కొన్ని గ్రామాలు ఔటర్ రింగు రోడ్డు వెలుపలా ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో భారీగా రియల్ ఎస్టేట్ కార్యకలాపాలు జరుగుతుండటంతో.. తాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ మేరకు జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి ఇటీవల విస్తరణ ప్రణాళికపై అధికారులతో సమీక్షించారు.

గోదావరి 2,3 దశల ప్రాజెక్టుకు త్వరలో శంకుస్థాపన చేయనున్నారు. రూ. 7360 కోట్లతో 20 టీఎంసీల గోదావరి జలాలు హైదరాబాద్ నగరానికి సరఫరా కానున్నాయి. ఇందులో 15 టీఎంసీలను నేరుగా తాగునీటి అవసరాలకు వినియోగిస్తారు. రెండేళ్లలో ఈ జలాలు అందుబాటులోకి రానుండటంతో.. దీనికి అనుగుణంగా కొత్త ప్రాంతాలకు నీటిని అందించేందుకు జలమండలి కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం జల మండలి 13.72 లక్షల కనెక్షన్లు కలిగి ఉంది. 1.30 కోట్ల జనాభాకు 550 ఎంజీడీల ( మిలియన్ గ్యాలన్స్ పర్ డే) నీటిని ప్రతి రోజూ సరఫరా చేస్తుంది. జలమండలి విస్తరణతో హైదరాబాద్ దాని పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన తాగునీటి సేవలు అందుబాటులోకి



వస్తాయని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం ఆయా గ్రామాల ప్రజలు బోర్లు, ప్రైవేటు వాహనాల ద్వారా నీటికి కొనుక్కొని తాగుతున్నారు. జల మండలి విస్తరణతో ఎలాంటి తాగునీటి ఇబ్బందులు ఉండవని అధికారులు అంటున్నారు.

## గౌరవప్రదమైన పోలీస్ ఉద్యోగం చేస్తూ ఇదేం పని..!

తెలంగాణ: ప్రభుత్వం గంజాయి, డ్రగ్స్ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నా.. అక్రమ దందా ఆగడం లేదు. తాజాగా హైదరాబాద్ కూకట్‌పల్లిలో రూ.2 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం చేసుకోగా.. ఆరుగురు ముఠా సభ్యులను సైబరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. పట్టుబడిన వారిలో తిరుపతికి చెంది న కానిస్టేబుల్ గుణశేఖర్ ఉండటం సంచలనంగా మారింది. వీరు బాపట్ల జిల్లా అద్దంకి నుంచి డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్నారు.

గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణాపై తెలంగాణ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోంది. దీనికోసం ప్రత్యేకంగా పోలీస్ విభాగాన్ని ఏర్పాటు చేసి నిఘా పెంచింది. పోలీసులు నిరంతరం దాడులు చేస్తూ.. అక్రమంగా గంజాయి, డ్రగ్స్ సరఫరా చేసేవారిని పట్టుకుంటున్నారు. అయినా రాష్ట్రంలోకి డ్రగ్స్, గంజాయి చాప కింద నీరులా ప్రవహిస్తూనే ఉంది. గత కొన్ని నెలలుగా పోలీసులు పెద్ద ఎత్తున గంజాయి, డ్రగ్స్ స్వాధీనం చేసుకుంటున్నారు. పట్టుబడిన వారిలో స్థానిక డీలర్లతో పాటు, ఇతర రాష్ట్రాల నుంచి సరఫరా చేసేవారు కూడా ఉన్నారు. రవాణాదారులు తమ పద్ధతులను మార్చుకుంటూ, కొత్త మార్గాలను అన్వేషిస్తున్నారు. ముఖ్యంగా ఏపీ, ఒడిశా సరిహద్దుల నుంచి గంజాయి అక్రమ రవాణా ఎక్కువగా జరుగుతోంది. విద్యాసంస్థలు, యువతను లక్ష్యంగా చేసుకుని ఈ దందా సాగుతోంది.

హైదరాబాద్ కూకట్‌పల్లిలో భారీగా డ్రగ్స్ పట్టుబడింది. సుమారు రూ.2 కోట్ల విలువైన డ్రగ్స్‌ను తరలిస్తుండగా సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులు ఆరుగురు ముఠా సభ్యులను అరెస్టు చేశారు. పట్టుబడిన వారిలో ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతికి చెందిన ఒక కానిస్టేబుల్ ఉండటం సంచలనంగా మారింది. వీరు బాపట్ల జిల్లా అద్దంకి నుంచి కూకట్‌పల్లికి ఈ డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. పోలీసులకు పట్టుబడిన వారిలో తిరుపతికి చెందిన కానిస్టేబుల్ గుణశేఖర్, తిరుపతి రూరల్‌కు చెందిన ఉన్నం సురేంద్ర, బాపట్ల జిల్లాకు చెందిన దొంతి రెడ్డి హరిబాబు రెడ్డి , అద్దంకి మండలానికి చెందిన చెగుడు మెర్సీ మార్గరెట్, షేక్ మస్తాన్ వలీ , దేవరాజు యేసుబాబు ఉన్నారు. కానిస్టేబుల్ గుణశేఖర్ వద్ద నుంచి 840 గ్రాముల కొకైన్, ఇతర డ్రగ్స్, నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఓటీ అధికారులు తెలిపారు. వీరంతా గత కొద్ది రోజులుగా డ్రగ్స్ దందా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు డ్రగ్స్ ముఠాకు సంబంధించిన పూర్తి వివరాలు, వారి నెట్‌వర్క్‌ను తెలుసుకునే ప్రయత్నంలో ఉన్నారు. అయితే సమాజంలో గౌరవ ప్రదమైన పోలీస్ ఉద్యోగంలో ఉన్న గుణశేఖర్ ఇలాంటి పని చేయటంపై పోలీసు వర్గాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. డ్రగ్స్ కేసులో పోలీసు ఉద్యోగంలో ఉన్న వ్యక్తి పట్టుబడటం ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశమైంది. ఇది రాష్ట్రంలో డ్రగ్స్ అక్రమ రవాణా ఏ స్థాయిలో జరుగుతుందో మరోసారి రుజువు చేస్తోంది.

## హెచ్ఎండీఏ లేఅవుట్లలో ప్లాట్ల వేలం..

తెలంగాణ: హెచ్ఎండీఏ గతంలో చాలా ప్రాంతాల్లో లేఅవుట్‌లు అభివృద్ధి చేసి ప్లాట్లు విక్రయించిన సంగతి తెలిసిందే. ఈ ప్లాట్లు స్పష్టమైన టైటిల్స్, మంచి లేఅవుట్, మౌలిక సదుపాయాలతో లభిస్తుండటంతో కొనుగోలుదారులు ఆసక్తి కనబరుస్తున్నారు. తాజాగా.. మరోసారి హెచ్ఎండీఏ ప్లాట్ల వేలానికి అధికారులు సిద్ధమయ్యారు. హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో ఇప్పటికే లేఅవుట్లలో విక్రయానికి సిద్ధంగా ఉన్న ప్లాట్లను వేలం వేయనున్నారు. హైదరాబాద్ మహానగరం చుట్టూ హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ అభివృద్ధి చేసిన లేఅవుట్లలో ప్లాట్ల విక్రయానికి రంగం సిద్ధమైంది. ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే ఈ ప్లాట్ల విక్రయ ప్రక్రియను ప్రారంభించడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. హైదరాబాద్ ఔటర్ రింగ్‌రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇమ్ముల్‌నర్వ, ప్రతాప్‌సింగారం, తొర్రూరు, లేమూరు ప్రాంతాల్లో ల్యాండ్ పూలింగ్ విధానం ద్వారా రైతుల నుంచి భూములను సేకరించి హెచ్ఎండీఏ లేఅవుట్‌లను అభివృద్ధి చేసింది. ఈ ప్రాంతాల్లో రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలను కూడా కల్పించింది.



అమ్మకానికి సిద్ధంగా ఉన్న ప్లాట్లు..

హెచ్ఎండీఏ 60-40 నిష్పత్తిలో భూములను అభివృద్ధి చేసి 60 శాతం ప్లాట్లను భూములు ఇచ్చిన రైతులకు కేటాయించింది. మిగిలిన 40 శాతం ప్లాట్లు హెచ్ఎండీఏ ఆధీనంలో ఉన్నాయి. వీటిని ప్రస్తుతం అమ్మకానికి పెట్టేందుకు సిద్ధమయ్యారు. లేమూరులో 83 ఎకరాల్లో అభివృద్ధి చేసిన లేఅవుట్‌లో మొత్తం 497 ప్లాట్లు ఉండగా.. 333 ప్లాట్లు రైతులకు కేటాయించారు. మిగిలిన 164 ప్లాట్లను హెచ్ఎండీఏ విక్రయించనుంది.

ప్రతాప్‌సింగారంలో 165 ఎకరాల్లో విస్తరించి ఉన్న లేఅవుట్‌లో మొత్తం 1093 ప్లాట్లు అభివృద్ధి చేశారు. రైతులకు కేటాయించినవి పోగా.. 793 ప్లాట్లు హెచ్ఎండీఏ ఆధీనంలో విక్రయానికి సిద్ధంగా ఉన్నాయి. తొర్రూరులో 117 ఎకరాల్లో అతిపెద్ద లేఅవుట్‌గా అభివృద్ధి చేయగా.. ఇందులో 985 ప్లాట్లు అందుబాటులో ఉన్నాయి. కొన్ని అమ్ముడుపోగా.. ప్రస్తుతం 493 ప్లాట్లు విక్రయానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ ప్లాట్లకు గజానికి కనీస ధర రూ.20-30 వేలపైనే ఉండవచ్చని అంచనా. అత్యధిక ధర కోట్ చేసిన వారికి ప్లాట్లను వేలం ద్వారా విక్రయించనున్నారు.

ప్రస్తుతం స్థిరాస్తి రంగంలో కొంత స్తబ్దత నెలకొన్నప్పటికీ.. హైదరాబాద్ మార్కెట్‌కు పెద్దగా ఇబ్బంది ఉండదని రియల్ ఎస్టేట్ నిపుణులు, అధికారులు అంచనా వేస్తున్నారు. గతంలో మాదిరిగానే ఈ ప్లాట్లకు మంచి స్పందన లభిస్తుందని ఆశిస్తున్నారు. ప్లాట్ల విక్రయం ద్వారా వచ్చే నిధులను నగర అభివృద్ధి పనులకు మళ్లించాలని హెచ్ఎండీఏ యోచిస్తోంది. ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే వేలం ప్రక్రియ ప్రారంభమవుతుంది.

# అడ్వాన్స్ కూడా తిరిగిచ్చేసిన పవన్!



ఇటీవల కాలంలో ఏ సినిమాకి రాని కష్టాలు 'హరిహర వీరమల్లు' చిత్రానికి చుట్టుముట్టాయి. ఐదేళ్లుగా సెట్స్ మీదున్న ఈ చిత్రం 2022లోనే విడుదల కావాల్సి ఉన్నా.. వాయిదాల మీద వాయిదాలు పడుతూ చివరికి జూన్ 12న రిలీజ్‌కి సిద్ధమైంది. పవన్ కళ్యాణ్, నిధి అగర్వాల్ జంటగా తెరకెక్కిన ఈ చిత్రానికి క్రిష్ జాగర్లమూడి, జ్యతికృష్ణ దర్శకత్వం వహించగా ఏఎం రత్నం సమర్పణలో ఎ.దయాకర్ రావు నిర్మించారు. రెండు భాగాలుగా రానున్న మూవీలో తొలి భాగమైన 'హర వీర మల్లు : పార్ట్ 1 స్వోర్డ్ వర్సెస్ స్పిరిట్' జూన్ 12న రిలీజ్ కానుంది. హరిహర వీరమల్లు ప్రాజెక్ట్ మొదలయ్యే టైమ్‌కి బడ్జెట్ అంచనా రూ.150 కోట్లు అనుకోగా.. పూర్తయ్యేసరికి రూ.200 కోట్లు దాటిందని ఇండస్ట్రీ టాక్. దీంతో తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఏఎం రత్నం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయినట్లు తెలుస్తోంది.

2022, ఏప్రిల్ 29, 2022 అక్టోబర్ 5, 2023, మార్చి 30.. తర్వాత అదే ఏడాది దసరాకి రిలీజ్ చేస్తామని ప్రకటించినా అదీ సాధ్యం కాలేదు. తర్వాత 2024లో సమ్మర్‌కి రిలీజ్ అని ఒకసారి, 2025 సంక్రాంతికి వస్తున్నాం అని మరోసారి చెప్పి వాయిదా వేసుకున్నారు. ఆ తర్వాత మార్చి 28 అని ప్రచారం చేసినా మళ్లీ వాయిదా పడి చివరికి మే 9న రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ అఫిషియల్‌గా ప్రకటించారు. చివరికి ఆ డేట్ కూడా వాయిదా పడుతూ జూన్ 12న రిలీజ్‌కు సిద్ధమయ్యాడు వీరమల్లు. ఇన్ని ట్విస్టులతో 'హరిహర వీరమల్లు' సినిమా పరిస్థితి ఏంటో తెలియక పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ జుట్టు పీక్కుంటున్నారు. రిలీజ్‌కి ఇంకా వారం రోజులే టైమ్ ఉన్నా యూనిట్ ప్రమోషన్లు చేయకపోవడం అనుమానాలకు తావిస్తోంది. హీరో, హీరోయిన్లు లేకుండా నిర్మాత ఏఎం రత్నం మాత్రమే ఇంటర్వ్యూలు ఇస్తూ ఏదో మొక్కుబడిగా ప్రమోషన్లు చేస్తున్నారు. దీంతో ఈ సినిమా మళ్లీ వాయిదా పడనుందని ప్రచారం జరుగుతోంది.

'హరిహర వీరమల్లు' దెబ్బకి ఏఎం రత్నం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారన్న వార్త ఇండస్ట్రీని షేక్ చేస్తోంది. సినిమా పరిస్థితి చూసి పవన్ కళ్యాణ్ ఇప్పటికే అడ్వాన్స్ తప్ప మిగిలిన రెమ్యునరేషన్ వదులుకున్నట్లు తెలుస్తోంది. తాజాగా నిర్మాత పరిస్థితి తెలుసుకున్న పవన్ కళ్యాణ్ అడ్వాన్స్ కింద తీసుకున్న రూ.11 కోట్లు కూడా వెనక్కి ఇచ్చేశారట. అలాగే రిలీజ్ మళ్లీ వాయిదా పడకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారట.

'హరిహర వీరమల్లు' పరిస్థితి చూస్తుంటే జూన్ 12వ తేదీన రిలీజ్ కావడం కష్టమేనని ఇండస్ట్రీలో గుసగుసలు వినిపిస్తున్నాయి. రిలీజ్‌కి వారం రోజులే టైమ్ ఉన్నా ఇప్పటికీ ట్రైలర్ రిలీజ్ చేయకపోవడం ఈ అనుమానాలకు బలం చేకూరుస్తోంది. ఈ చిత్రం క్రియేట్ చేస్తోన్న కన్ఫ్యూజన్‌తో ఇతర చిత్రాల నిర్మాతలు ఇబ్బందులు పడుతున్నాయి, మే 9న రిలీజ్ చేస్తే గతంలో మేకర్స్ అఫిషీయల్‌గా ప్రకటించినా.. చేతులెత్తేసి జూన్ 12కి వాయిదా వేసుకున్నారు. ఇప్పుడు ఈ డేట్‌పైనా అనుమానాలు రావడంతో అసలు సినిమా రిలీజ్ అవుతుందా.. లేదా అన్నది సస్పెన్స్‌గా మారింది.

# జీవితంలో ఇంకెప్పుడూ అలాంటి పని చేయను..



నా జీవితంలో ఎప్పుడూ ఎవరినీ అమర్యాదగా మాట్లాడలేదు. ఫుల్ వీడియో చూస్తే అందరికీ స్పష్టత వస్తుంది. కొన్ని ముక్కలు కట్ చేసి వైరల్ చేయడం బాధాకరం. నా కూతురు మరణం తర్వాత మానసికంగా బాధపడుతున్న సమయంలోనే ఆ వ్యాఖ్యలు వచ్చాయి. అసలెక్కువ బాధపడాల్సింది అలీ .. కానీ మిగతావాళ్లు ఆవేదన చెందడం బాధాకరం. అలీ ప్రేమగా స్పందిస్తే మిగతా వాళ్లు మధ్యలో అనవసరంగా ట్రోలింగ్ చేశారు అని వివరణ ఇచ్చారు రాజేంద్రప్రసాద్

హీరోగా, సహ నటుడిగా కొన్ని వందల చిత్రాల్లో నటించి నట కిరీటిగా ప్రేక్షకుల మనసుల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు రాజేంద్రప్రసాద్. అహ నా పెళ్లంట, లేడీస్ టైలర్, అప్పుల అప్పారావు, ఆ ఒక్కటీ అడక్కు, ఎదురింటి మొగుడు పక్కింటి పెళ్లాం, జయమ్ము నిశ్చయమ్మురా, రాజేంద్రుడు గజేంద్రుడు, మాయలోడు వంటి చిత్రాలతో కామెడీ హీరోగా ఎదిగారాయన. 'ఆ నలుగురు' మూవీ ఆయనలోని మరో కోణాన్ని వెలుగులోకి తెచ్చింది. డైలాగ్ డెలివరీ, ఎక్స్‌ప్రెషన్స్, టైమింగ్ ప్రేక్షకులని గిలిగింతలు పెట్టేవి. వయసు పెరగడంతో ఆయన తండ్రి, బాబాయ్, మాయయ్య, తాత క్యారెక్టర్లు చేస్తున్నారు. అయితే కొంతకాలంగా నోటిపై అదుపు కోల్పోతున్న ఆయన బహిరంగ వేదికలపై నోటికొచ్చినట్లు మాట్లాడుతూ విమర్శల పాలవుతున్నారు. కొన్నిసార్లు ఏకంగా మద్యం తాగి ఈవెంట్లకు వస్తున్నారన్న విమర్శలూ ఉన్నాయి.

ఇటీవల జరిగిన సీనియర్ డైరెక్టర్ ఎస్వీ కృష్ణారెడ్డి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న రాజేంద్రప్రసాద్ సహ నటుడు అలీపై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేశారు. ఆ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. దీనిపై అలీ స్పందిస్తూ... రాజేంద్రప్రసాద్ వ్యాఖ్యలను తాను వ్యక్తిగతంగా తీసుకోవడం లేదని... కొద్ది నెలల క్రితం ఆయన కూతురు చనిపోయిందని.. ఆ బాధలో ఉండటంతోనే అలా మాట్లాడి ఉండొచ్చని అలీ అన్నారు. 'షష్టిపూర్తి' ఈవెంట్లో మాట్లాడుతూ తనపై వస్తున్న విమర్శలపై వివరణ ఇచ్చుకున్న రాజేంద్రప్రసాద్.. తన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారన్నారు. నేను ఇలాగే ఉంటా.. ఇలాగే మాట్లాడతా.. ఎందుకంటే నేను అందరికంటే పెద్దవాణ్ణి కాబట్టి' అన్నారు.

తాజాగా సుమన్ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆ వివాదంపై రాజేంద్రప్రసాద్ మరోసారి స్పందించారు. జీవితంలో ఎవరినీ ఎప్పుడూ అమర్యాదగా మాట్లాడను. నేను అందరినీ ఎంత బాగా పొగిడాను. ఫుల్ వీడియో చూస్తే మీకే తెలుస్తుంది. ముక్కలు చూస్తే తెలియదు. ఎవడికి కావాల్సిన ముక్కలు వాడు వేసుకుంటే మనమేం చేయలేం. నా కూతురు చనిపోయాక అప్‌సెట్ అయిన మాట వాస్తవమే. ఇందులో బాధ పడాల్సిన విషయం ఏంటంటే.. తిట్టించుకున్న అలీకి లేని బాధ మిగతావాళ్లకు ఎందుకు. అన్నయ్య నన్ను ప్రేమగా ఏదో అన్నాడని అలీ వెంటనే వీడియో రిలీజ్ చేస్తే.. మధ్యలో వాళ్లు తెగ ఫీలైపోయి నన్ను ట్రోల్ చేయడం బాధాకరం' అని వివరణ ఇచ్చారు రాజేంద్రప్రసాద్. ప్రస్తుతం ఆయన వ్యాఖ్యలు మళ్లీ వైరల్ అవుతున్నాయి.

# నా తొడల గురించి రాస్తావా నెటిజన్ కామెంట్‌కి కౌంటర్

సినిమాల్లో కాస్త గ్యాప్ వచ్చినా, సోషల్ మీడియాలో పూనమ్ బజ్వా ఎప్పుడూ యాక్టివ్‌గానే ఉంటుంది. తాజాగా ఓ నెటిజన్ "నీ తొడలు చాలా పెద్దగా ఉన్నాయ్.. దాని మీద జావా కోడ్ రాయొచ్చు" అని కామెంట్ చేయగా.. దీనికి పూనమ్ ఘాటుగా స్పందిస్తూ "నా తొడల గురించి రాస్తావా.. లేక మీద రాస్తావా?" అంటూ కౌంటర్ ఇచ్చింది. మరో కామెంట్‌లో "నువ్వు చిన్న బట్టలు వేసుకుంటావ్" అంటే "ఇంత చిన్న నడుము కవర్ చేయాలంటే పొడుగు బట్టలే వేసుకోవాలి కదా అని బదులిచ్చింది.

తెలుగు ప్రేక్షకులకి పూనమ్ బజ్వా పరిచయం అక్కర్లేని పేరు. ముంబయిలో పంజాబీ కుటుంబంలో పుట్టిన ఈ చిన్నది 'మొదటి సినిమా'తో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత అక్కినేని నాగార్జున సరసన 'బాస్' చిత్రంలో నటించి మెప్పించింది. అందులో సెకండ్ హీరోయిన్ పాత్రే అయినా మెయిన్ ఫియేల్ లీడ్ నయనతారని డామినేట్ చేసేసింది. నాగార్జునతో ఆమె చేసే అల్లరి, రొమాన్స్ ప్రేక్షకులకి బ్బాగా నచ్చింది. అందచందాలు పుష్కలంగా ఉన్నా ఎందుకో గానీ ఈ బ్యూటీని తెలుగు నిర్మాతలు పట్టించుకోలేదు. దీంతో కోలీవుడ్‌కి వెళ్లిపోయి.. సేవల్, తెనావట్టు, కచేరి ఆరంభం, ద్రోహి, అరన్మనై 2, గురుమూర్తి.. చిత్రాల్లో నటించి మెప్పించింది. అలాగే మలయాళంలో వెనిసిల్ వ్యాపారి, చైనా టౌన్, శికారి, గ్రేట్ శంకర్ చిత్రాల్లోనూ నటించింది. సినిమాలు ఆఫర్లు తగ్గినా సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్స్ ద్వారా ఫ్యాన్స్‌కి ఎప్పుడూ దగ్గరగానే ఉంటుంది ఈ బ్యూటీ. తన వ్యక్తిగత జీవితం, ప్రయాణాలు, ఫిట్‌నెస్, సినిమాల గురించి అభిమానులతో



షేర్ చేసుకుంటుంది. ఈ నేపథ్యంలోనే తాజాగా నెటిజన్ల కొంటె ప్రశ్నలకు తనదైన శైలిలో సమాధానం ఇచ్చింది పూనమ్.

'నీ తొడలు చాలా పెద్దగా ఉన్నాయ్.. దాని మీద జావా కోడ్ రాయొచ్చు' అని ఓ నెటిజన్ కామెంట్ చేయగా.. తొడల గురించి రాస్తావా.. తొడల మీద రాస్తావా.. అని కౌంటర్ ఇచ్చింది పూనమ్. నువ్వు అమ్మాయివి.. కోతిచేష్టలు చేయకు.. అని మరొకరు కామెంట్ చేస్తే.. అమ్మాయిని అని గుర్తుచేసినందుకు థ్యాంక్యూ అని ఆన్సర్ ఇచ్చింది. 'నువ్వు ఎప్పుడూ చిన్న బట్టలు వేసుకుంటావ్. అని ఓ నెటిజన్ కామెంట్ చేయగా.. ఇంత చిన్న నడుము కవర్ చేసుకోవడం కోసం ఇంత పొడుగు బట్టలేసుకున్నా.. దీనికేమంటావ్ మరి ప్రశ్నించింది పూనమ్. ఆమె కామెంట్స్ ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.

సినిమాలు తగ్గడంతో పూనబ్ బజ్వా ఓ డైరెక్టర్‌ని పెళ్లి చేసుకుందని గతంలో వార్తలు గుప్పుమన్నాయి. 'తిక్క' సినిమా ఫంక్షన్లో పూనమ్ బజ్వా తళుక్కుమనడంతో ఆమెకు, ఆ సినిమా డైరెక్టర్ సునీల్‌కు మధ్య ప్రేమ వ్యవహారం నడుస్తోందని బయటకు వచ్చింది. వీరిద్దరు పెళ్లి చేసుకున్నట్లు వార్తలు వచ్చినా వాటిని పూనబ్ బజ్వా ఖండించింది. సినిమాలు లేకపోయినా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ.. నెటిజన్లతో చిట్‌చాట్‌లు చేస్తూ, విహారయాత్రలకు వెళ్తూ బాగానే ఎంజాయ్ చేస్తోంది ఈ బ్యూటీ.





# ఎన్టీఆర్ అలా.. ప్రభాస్ ఇలా

మాస్ పల్స్ తెలిసిన డైరెక్టర్ ప్రశాంత్ నీల్ బర్త్ డే (జూన్ 4) సందర్భంగా సోషల్ మీడియాలో అతని ఫ్యాన్స్, టాలీవుడ్ ఆడియెన్స్ సందడి చేస్తున్నారు. ఇక తాజాగా ఎన్టీఆర్, ప్రభాస్ వేసిన పోస్టులు, నీల్‌కు బర్త్ డే విషెస్ చెప్పిన తీరుకు ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ఇక ఇందులో ప్రభాస్ నుంచి సలార్ 2 గురించి మాట అయితే వచ్చింది. నా సలార్ అంటూ ప్రశాంత్ నీల్‌కు ప్రభాస్ బర్త్ డే విషెస్ చెప్పారు. ఇక సలార్ 2 కోసం ఎంతో వెయిట్ చేస్తున్నాను అని ప్రభాస్ చెప్పారు. సెట్‌లోనే స్క్రీనింగ్ ఏర్పాటు చేసి నైట్ అంతా మ్యాచ్ వీక్షించారు. ఇక బెంగళూరు టీం గెలవడంతో ప్రశాంత్ నీల్ తెగ సంబరపడిపోయారు. అనంతరం అక్కడే తన బర్త్ డేకు సంబంధించిన సెలెబ్రేషన్స్ నిర్వహించారు. అక్కడే ఎన్టీఆర్ సమక్షంలోనే కేక్ కట్ చేసినట్టుగా కనిపిస్తోంది.


సలార్ 2 కోసం వెయిటింగ్ అంటూ ప్రభాస్ బర్త్ డే విషెస్ చెబితే.. నీ మాటల కన్నా చేతలే ఎక్కువ మాట్లాడాతాయ్.. ఇంకా స్క్రీన్‌పై అగ్గి రాజేసేస్తూనే ఉంటావ్ అంటూ ఎన్టీఆర్ విషెస్ చెప్పారు. ప్రస్తుతం ఎన్టీఆర్ నీల్ ప్రాజెక్టుతో ఈ ఇద్దరూ బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఎన్టీఆర్ బర్త్ డే సందర్భంగా నీల్ మంచి అప్డేట్ ఇవ్వాలని అనుకున్నారు. కానీ వార్ 2 కోసం నీల్ తన అప్డేట్‌ను వాయిదా వేసుకున్న సంగతి తెలిసిందే. చివరకు ఎన్టీఆర్ బర్త్ డే సందర్భంగా వార్ 2 టీజర్ దేశ వ్యాప్తంగా ట్రెండ్ అయింది.

ప్రస్తుతం ఎన్టీఆర్ నీల్ ప్రాజెక్ట్ రెండో షెడ్యూల్ శరవేగంగా జరుగుతున్నట్టుగా సమాచారం. గత నెలలోనే మొదటి షెడ్యూల్‌ను ఫినిష్ చేసింది టీం. ఆ తరువాత కొన్ని రోజులు సమ్మర్ వెకేషన్ అన్నట్టుగా గ్యాప్ ఇచ్చారు. మళ్లీ రీసెంట్‌గానే రెండో షెడ్యూల్‌ను స్టార్ట్ చేశారని తెలుస్తోంది. ఇంత వరకు నీల్ తన హీరోయిన్ గురించి అప్డేట్ ఇవ్వలేదు. ఇందులో రుక్మిణి వసంత్ హీరోయిన్ అని అంతా రాసేసుకుంటున్నారు. సరైన టైం చూసి మాస్ మిస్పైల్‌ను వదులుతామని ఎన్టీఆర్ నీల్ టీం ప్రకటించిన సంగతి తెలిసిందే.

# మాస్ మహరాజ్ సరసన అషికా రంగనాథ్...

ఆషికా రంగనాథ్ తెలుగులో మరో క్రేజీ ఛాన్స్ వచ్చిందని టాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. 'నను శైలజ', 'ఉన్నది ఒకటే జిందగీ', 'చిత్రలహరి', 'రెడ్' చిత్రాల దర్శకుడు కిషోర్ తిరుమల మాస్ మహరాజ్ రవితేజతో ఓ మాస్ అండ్ ఎమోషనల్ ఎంటర్‌టైనర్ తెరకెక్కించేందుకు సిద్ధమవుతున్నాడు. 'అనార్కలి' అనే టైటిల్ పరిశీలనలో ఉండగా, ఈ చిత్రానికి ఇద్దరు కథానాయికలు అవసరం. కన్నడ సినీ పరిశ్రమ నుంచి వచ్చిన ఆషికా రంగనాథ్ తెలుగులో స్పీడ్ పెంచుతోంది. 2016లో 'క్రేజీ బాయ్' అనే కన్నడ చిత్రంతో ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ 'రాంబో 2', 'మధగజ', 'రేయ్మో' వంటి సినిమాలతో అక్కడ క్రేజీ హీరోయిన్‌గా ఎదిగింది.

తెలుగు ఇండస్ట్రీలోకి కల్యాణ్‌రామ్ సరసన 'అమిగోస్' సినిమాతో ఎంట్రీ ఇచ్చిన ఆషికా గతేడాది సంక్రాంతికి నాగార్జునతో 'నా సామి రంగ'తో హిట్ కొట్టింది. తమిళంలో 'పట్టత్తు అరసన్', 'మిస్ యూ' వంటి చిత్రాల్లో కనిపించిన ఈ బ్యూటీ గ్లామర్‌తో పాటు నటనలోనూ మెప్పిస్తోంది. ఇన్‌స్టాగ్రామ్‌లో 2 మిలియన్లకు పైగా ఫాలోవర్స్ ఉన్న ఆషికా తెలుగు, తమిళ ప్రేక్షకుల్లోనూ మంచి ఫాలోయింగ్ తెచ్చుకుంటోంది. తన డాన్సింగ్ స్కిల్స్, స్టైల్, స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఆమె క్రేజ్ మరింత పెరుగుతోంది. ప్రస్తుతం తెలుగులో చిరంజీవి సరసన 'విశ్వంభర'లో కీలక పాత్రలో నటిస్తోంది. తాజాగా ఈ బ్యూటీకి మరో క్రేజీ ఆఫర్ వచ్చినట్లు టాక్ నడుస్తోంది. నేను శైలజ, ఉన్నది ఒకటే జిందగీ, చిత్రలహరి, రెడ్... చిత్రాలతో పేరు తెచ్చుకున్న కిషోర్ తిరుమల.. మాస్ మహరాజ్‌తో ఓ ప్రాజెక్ట్ చేయనున్నాడు. దీనికి 'అనార్కలి' అనే పేరు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో ఇద్దరు హీరోయిన్లు నటించాల్సి ఉంది. దీనికోసం 'డ్రాగన్' బ్యూటీ కయాదు లోహర్, 'ప్రేమలు' హీరోయిన్ మమితా బైజు పేర్లు వినిపించినప్పటికీ ఫిక్స్ కాలేదు. అయితే ఇటీవల 'సింగిల్'తో హిట్టు కొట్టిన భారీ అందాల భామ కేతిక శర్మని ఓ హీరోయిన్‌గా తీసుకున్నట్లు సమాచారం. మరో హీరోయిన్ పాత్రకు ఆషికా రంగనాథ్ పేరు పరిశీలనలో ఉందట. దాదాపు ఆమె పేరు ఫిక్స్ అయిపోయినట్లేనని తెలుస్తోంది. కిషోర్ తిరుమల చిత్రాల్లో హీరోయిన్ల క్యారెక్టర్లకు ప్రాధాన్యత ఉంటుంది. ఆ తరహాలోనే ఈ మూవీలో ఇద్దరు హీరోయిన్లకు అధిక ప్రాధాన్యత ఉండబోతోందట. జులై తర్వాత ఈ ప్రాజెక్టు సెట్స్ మీదికి వెళ్లనుందట. ప్రస్తుతం తెలుగులో కన్నడ భామల హవా నడుస్తోంది. రష్మిక మందానా, రష్మిక మందానా, శ్రద్ధా శ్రీనాథ్, నభా నటేష్ లాంటి వారు మలయాళ బ్యూటీలకు పోటీనిస్తూ వరు అవకాశాలు చేజిక్కించుకుంటున్నారు. ఆషికా రంగనాథ్ కూడా చేరింది.



# నాలుగు కోట్లు వెనక్కి ఇచ్చిన సిద్దు జొన్నలగడ్డ?



సిద్దు జొన్నలగడ్డ తాజాగా నెట్టింట్లో ట్రెండ్ అవుతున్నారు. జాక్ మూవీతో అతి ఘోరమైన పరాజయాన్ని చవి చూశాడు. టిల్లుతో వంద కోట్లు కొల్లగొట్టిన సిద్దు జొన్నలగడ్డ.. జాక్‌తో కనీసం పది కోట్ల షేర్‌ను కూడా రాబట్టలేకపోయాడు. అలా చివరకు వంద కోట్ల హీరో అని సిద్దు జొన్నలగడ్డ మీదున్న మార్క్‌పైనే అందరికీ అనుమానం వచ్చేసింది. కనీస వసూళ్లను కూడా సాధించలేక జాక్ చతికిల పడిన సంగతి తెలిసిందే. అయితే నిర్మాతను కాస్త ఆదుకునేందుకు సిద్దు తన రెమ్యూనరేషన్‌లోంచి నాలుగు కోట్లు వెనక్కి ఇచ్చినట్టుగా తెలుస్తోంది.

సిద్దు జొన్నలగడ్డ టిల్లు, టిల్లు స్క్వేర్ చిత్రాలతో అందరినీ ఆకట్టుకున్నాడు. దీంతో సిద్దు మీద మంచి ఒపీనియన్ ఏర్పడింది. సిద్దు క్రౌడ్ పుల్లర్.. మినిమం గ్యారెంటీ అని అంతా అనుకున్నారు. కానీ జాక్ సినిమాతో సిద్దు మాత్రం కనీస స్థాయిలో కూడా మెప్పించలేకపోయారు. సినిమా రిజల్ట్ ఎలా ఉన్నా కూడా మినిమం వసూళ్లు తెప్పిస్తుంటారు మన హీరోలు. కానీ సిద్దు మాత్రం జాక్ మూవీతో పూర్తిగా బోల్తా కొట్టేశారు. ఇక ఆయన పాత సినిమా కృష్ణ అండ్ హిజ్ లీలను కూడా మళ్లీ థియేటర్లోకి తీసుకు వచ్చారు. కానీ అలా వచ్చినట్టుగా కూడా ఎవ్వరికీ తెలియకుండానే పోయింది ఆ చిత్రం.

జాక్ మూవీతో సిద్దు మార్కెట్ మీదే అందరికీ అనుమానం వచ్చేసింది. బాక్సాఫీస్ వద్ద జాక్ ఘోరంగా దెబ్బ కొట్టేసింది. బీవీఎస్ఎన్ ప్రసాద్‌కు ఎప్పుడో ఇచ్చిన కమిట్మెంట్‌ను జాక్ చిత్రంతో సిద్దు పూర్తి చేసుకున్నారు. కెరీర్ ప్రారంభంలో ఇచ్చిన మాట ప్రకారం ఈ మూవీని చేసినా.. ఇప్పుడు తన మార్కెట్ ప్రకారం భారీ రెమ్యూనరేషన్ తీసుకున్నట్టుగా సమాచారం. టిల్లు ఫ్రాంచైజీతో వంద కోట్ల హీరో అనే ఫేమ్‌తో సిద్దు ఉన్నారు. దానికి తగ్గట్టుగానే జాక్ కోసం మంచి అమౌంట్‌నే (8 కోట్లు అని సమాచారం) తీసుకున్నారని తెలుస్తోంది.

ఇదే విషయాన్ని మీడియా అడిగినప్పుడు.. అప్పటి లెక్కల్ని చూసి రెమ్యూనరేషన్ తీసుకోలేను కదా.. ఇప్పుడున్న మార్కెట్‌ను బట్టే తీసుకుంటాను అని సిద్దు సమాధానం చెప్పారు. అయితే జాక్ మూవీ కనీస వసూళ్లను కూడా సాధించలేకపోవడంతో నిర్మాతకు కోట్లలో నష్టం వచ్చినట్టుగా సమాచారం. దీంతో బాధ్యత కలిగిన సిద్దు తాను తీసుకున్న రెమ్యూనరేషన్‌లోంచి నాలుగు కోట్లు వెనక్కి ఇచ్చినట్టుగా తెలుస్తోంది. మన హీరోల్లో చాలా మంది ఇలా కష్టాల్లో, నష్టాల్లో నిర్మాతలకు తోడుగా నిలుస్తారన్న సంగతి తెలిసిందే. తాజాగా సిద్దు సైతం ఇలా తన మంచితనాన్ని, గొప్ప మనసును చాటుకున్నారని అంతా అంటున్నారు. ప్రస్తుతం సిద్దు ఓ ట్రయాంగిల్ లవ్ స్టోరీ 'తెలుసు కదా'తో బిజీగా ఉన్నారు. తాజాగా ఈ మూవీ రిలీజ్ డేట్‌ను అనౌన్స్మెంట్ వీడియోని వదిలారు. ఆ వీడియోని చూస్తే సినిమాలో సిద్దు, రాశీ, శ్రీనిధి కెమిస్ట్రీ ఎలా ఉంటుందో తెలిసిపోయింది. దీపావళి సందర్భంగా ఈ మూవీని అక్టోబర్ 17న థియేటర్లోకి తీసుకు రాబోతోన్నారు. చూస్తుంటే సిద్దు సైతం ఓ డిఫరెంట్ లుక్‌ను ట్రై చేస్తున్నారు. తన ప్రస్తుత ప్రాజెక్ట్ కోసం ఇలా డిఫరెంట్ లుక్‌ను మెయింటైన్ చేస్తున్నాడని అంతా అనుకుంటున్నారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,